# మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 30.08.2026 | సంపుటి : 01 | సంచిక : 241 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 30.08.2026 | Volume : 01 | Issue :241 | Pages : 12 | Cost : 2/- |







## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే

# ఆందోళన

### - తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ



**న్యూఢిల్లీ,ఆగస్టు29 :** నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో మిగతా2లో...



## 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

### - సర్క్యులర్ విడుదల చేసిన కార్యదర్శి

**హైదరాబాద్,ఆగస్టు29 :** తెలంగాణ శాసనసభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్క్యులర్ జారీ చేశారు. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయని పేర్కొంటూ అసెంబ్లీ అధికారులు శాసనసభ సభ్యులతో పాటు శాసన మండలి సభ్యులకు కూడా సమాచారాన్ని అందిస్తూ సర్క్యులర్‌ను పంపించారు. తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్‌లోనే నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మిగతా2లో...

## తెలంగాణ చెరువుల పునరుద్ధరణ

# అత్యావశ్యకం

- చిన్ననీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి రైతు కమిషన్ నివేదిక



**హైదరాబాద్,ఆగస్టు29 :** తెలంగాణలో చెరువుల పరిరక్షణ, చిన్న నీటిపారుదల వ్యవస్థ బలోపేతం దిశగా వ్యవసా య, రైతు సంక్షేమ కమిషన్ కీలక సూచనలు చేసింది. చిన్న నీటిపారుదల వ్యవస్థను ప్రత్యేకం గా పునరుద్ధరించడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను సమన్వయం చేస్తూ కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థను తీసుకురావాలని సిఫారసు చేసింది. చిన్న నీటిపారుదలపై రూపొందించిన నివేదికను కమిషన్ ప్రతినిధి బృందం శనివారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించింది. ఈ సంద ర్భంగా రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గంగాధర్, ఎం. భవానీరెడ్డి పాల్గొన్నారు. మిగతా2లో...

## ప్రధాని మరోమారు

# విదేశీ పర్యటన

### ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌లలో పర్యటించనున్న మోడీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 29 :** ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధం అయ్యారు. రెండు దేశాల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మిగతా2లో...

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

- పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం
- గ్రామాల్లో సమస్యలపై నేరుగా తెలుసుకున్న మంత్రి
- అక్కడికక్కడే పలువురు అధికారులకు ఆదేశాలు




2లో



## ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

### కేబినేట్ పునర్వ్యవస్థీకరణతో కొత్తదనం తేవాలి
### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఆగస్టు29 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. మిగతా2లో...

## భవిష్యత్ పోరాటాలపై

# బిజెపి కసరత్తు

- 22ఎ భూములపై త్వరలోనే కార్యాచరణ
- పార్టీ నేతలతో బిజెపి చీఫ్ రామ్ సమీక్ష



2లో

## గోల్ఫ్ టూరిజం హబ్‌గా

# తెలంగాణ

- బ్యాండ్ అంబాసిడర్‌గా కపిల్ దేవ్
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి




**హైదరాబాద్,ఆగస్టు29 :** పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించు కుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. శామీర్‌పేట సమీపంలోని జవ హర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జా తీయ పర్యాటక, క్రీడా రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్రీడలు, పర్యాటక రంగాలు రెండింటినీ మిళితం చేస్తూ తెలంగాణను 'గోల్ఫ్ టూరిజం హబ్'గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్ర పర్యాటక , మిగతా2లో...

## ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

### వడ్డీలకే సంపాదన అంతా ఖర్చు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి



**సూర్యాపేట,ఆగస్టు29 :** ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగడంలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రం అంటూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తాము ఎంతో యాతన పడుతు న్నామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతన కల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. మిగతా2లో...



## ౯౨.౮౬ లక్షల ఓట్ల తొలగింపుపై

# సమగ్ర పరిశీలన

- సర్ ప్రక్రియ గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి సిఎం రేవంత్ రెడ్డి లేఖ

**హైదరాబాద్,ఆగస్టు29 :** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన మిగతా2లో...

ఆదివారం ,
ఆగస్టు 30, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో ద్వైపాక్షిక పర్యటన చేయనున్నారు. తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి ఇది నాలుగో పర్యటన కానుంది. ఈ పర్యటనలో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారంపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి. భారత్ 'విక్షిత్ భారత్ 2047' అభివృద్ధి దార్శనికతతో పాటు ఉజ్బెకిస్తాన్ 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి ప్రణాళికలపై కూడా ఇరు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి జరగనుంది. భవిష్యత్‌లో ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించనున్నారు. తాష్కెంట్‌లో ప్రధాని మోదీ పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించడంతో పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్ లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించనున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్ కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా 26వ షాం ఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. 25వ వార్షికో త్సవం సందర్భంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగను ంది. 2017 నుంచి భారత్ అక్షలో పూర్తి సభ్యదేశ ంగా కొనసాగుతోంది. సమావేశంలో భద్రత, అనుసం ధానం, ప్రాంతీయ సహకారం, అభివృద్ధి అవకాశాలపై భారత ప్రాధాన్యతలను ప్రధాని మోదీ ప్రస్తావించ నున్నారు. సభ్యదేశాల నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అలాగే కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరిగే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. మధ్య ఆసియా సాంస్కృతిక వారస త్వానికి ప్రతీకగా నిలిచే ఈ క్రీడలు ప్రాంతీయ సాంస్కృ తిక సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

# భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు

**హైదరాబాద్,ఆగస్టు29:** తెలంగా ణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహి ంచిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22-ఏలో చేర్చిన భూమి సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయ నున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలా లపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసె ంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

# 22.86 లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అభ్యంతరాలు,క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని కోరారు. ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. పక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో దాదాపు 130 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ గోల్ఫ్ కోర్సును నిర్మించనున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులను, పర్యాటకులను ఆకట్టుకునేలా దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయనున్నారు. దీంతోపాటు, ప్రకృతి అందాలకు నిలయమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సును అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ రెండింటిని నిర్మించి, పర్యాటకులకు ఉన్నత స్థాయి వసతులను కల్పించనున్నారు. భారీ ప్రాజెక్టులతో పాటు తెలంగాణ పర్యాటక , క్రీడారంగాలను ప్రపంచస్థాయిలో ప్రచారం చేసేందుకు ప్రముఖ భారతీయ క్రికెట్ దిగ్గజం, గోల్ఫ్ క్రీడాభిమాని కపిల్ దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయనకున్న ప్రపంచవ్యాప్త గుర్తింపు ద్వారా విదేశీ పర్యాటకులను, పెట్టుబడిదారులను తెలంగాణ వైపు ఆకర్షించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి కేవలం పర్యాటక ఆదాయం మాత్రమే కాకుండా, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విదేశీ పర్యాటకుల రాకతో హోటల్, రవాణా రంగాలకు కూడా మహర్దశ పడుతుంది. ప్రకృతి సౌందర్యం, ఆధునిక క్రీడా వసతుల మేళవింపుతో తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

**సిద్దిపేట,ఆగస్టు29** పల్లె పల్లెకు పొన్నం అన్న,పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దండేపల్లికి నూతన గ్రామ పంచాయతీ భవనం, వీఓ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు, పలు ప్రధాన రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న కాలువ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, నీటి సంరక్షణకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. ÷-రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు యువత క్రీడల వైపు దృష్టి సారించేలా క్రీడా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దండేపల్లిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నాం.సమస్యలను స్వయంగా విని, అధికారులతో అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యం. దండేపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఇకపోతే సూరారం గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత.. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో 'ప్లలె ప్లలెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసు కోవడం జరిగింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికా రులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ప్రజా పాలనలో సూరారం గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు, 475 పెన్షన్లు, 665 కుటుం బాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 158 కొత్త రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కళ్యాణలక్ష్మి తదితర సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరడం జరిగింది. సూరారం ప్రజల విజ్ఞప్తి మేరకు హుజురాబాద్-హనుమకొండ మధ్య సూరారం మీదుగా ఆర్టీసీ బస్సు నడిపించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. సూరారం-పొలాడ్ పల్లి మధ్య బ్రిడ్జి, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఇప్పటికే సుమారు రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తాం. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాల పరి రక్షణకు సహకరించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు 1,200 స్టీల్ బ్యాంక్ కిట్లు అందించడం జరిగింది. యువత క్రీడల వైపు దృష్టి సారించేలా సూరారం గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా పక్రియ కొనసాగుతోంది. ఎలాంటి పైరవీలు అవ సరం లేదని స్పష్టం చేయడం జరిగింది. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబి తా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.

# నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షి తంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

# 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి ఈ చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలను లోతుగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారనున్నాయి.

# తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ రంగ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపా ధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొందించాలని సూచించింది. చెరువుల పూర్తి నీటి నిల్వ మట్టం సరిహద్దులను తక్షణమే గుర్తించి, ఆక్రమణలను తొలగించి శాశ్వతంగా పరిరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, చిన్న చెరువులు, ఇతర చిన్న నీటి వనరులను పెద్ద నీటిపారుదల వ్యవస్థలతో అనుసంధానించే విధానాన్ని రూపొందించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా గత రెండేళ్లలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. కమిషన్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిపై మరింత దృష్టి పెట్టాలని, ఉద్యానవన పంటల సాగును పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుపైనా కమిషన్ ప్రత్యేకంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. చెరువుల పునరుద్ధరణతో పాటు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే అంశాలపై కూడా కమిషన్ మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు.

# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్దిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

- గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా కార్యక్రమాలు..
- పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు29 :** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, క్రీడా శాఖ అధికారులు, హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి మంత్రి వాకిటి శ్రీహరి, ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, అధికారులు, క్రీడాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ హాకీ లీగల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. భారతీయ క్రీడాస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. ధ్యాన్‌చంద్ తన అద్భుతమైన ఆటతీరు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితం ప్రతి క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆటలపై మక్కువ, ఏకాగ్రత, క్రమశిక్షణ ఉంటే విజయాన్ని సాధించవచ్చని మంత్రి అన్నారు. ప్రస్తుత తరం యువత సోషల్ మీడియా రీల్స్‌పై కాకుండా తమ భవిష్యత్తు కోసం క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రీల్స్ కోసం కాకుండా.. రియల్ లైఫ్ కోసం ఆటలు ఆడండని మంత్రి యువ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో? తెలంగాణను క్రీడారంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతులు, శిక్షణ, ప్రోత్సాహం అందిస్తూ తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

## పెనుమూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పి. శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ



**పెనుమూరు (ప్రజావాణి ప్రతినిధి )ఆగస్ట్ 29** పెనుమూరు పోలీస్ స్టేషన్ నూతన (ఎస్సై)గా శ్రీ పి. శ్రీకాంత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై పి. శ్రీకాంత్ మాట్లాడుతూ పెనుమూరు పరిధిలో శాంతిభద్రత ల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, నేరాల నివారణ, మహిళలు, బాలల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. పోలీస్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ పెనుమూరు పరిధిలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తానని ఎస్సై పి. శ్రీకాంత్ వెల్లడించారు.నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీకాంత్‌కు స్థానిక ప్రజలు, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలే ఆరోగ్యానికి సోపానం.. ఘనంగా క్రీడా దినోత్సవం



**చిత్తూరు, ఆగస్టు 29 ప్రజావాణి :** చిత్తూరు జిల్లా కేంద్రంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పీసీఆర్ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించి ఎమ్మెస్సార్ కూడలి మీదుగా పొన్నియమ్మ వీధి వరకు అవగాహన కల్పించారు.అనంతరం కేఎస్ఆర్ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, డిప్యూటీ మేయర్ రాజేశ్వరి, తుడా చైర్మన్ కటారి హేమలత, జిల్లా డీసీఓ, అసిస్టెంట్ కమిషనర్ డా. వి. జయప్రకాశ్ నాయుడు, ఒలింపిక్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. డా. వి.జయప్రకాశ్ నాయుడు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక వికాసంతో పాటు మానసిక దృఢత్వం పెంపొందుతుందని, సమయపాలన ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వాలీబాల్ జిల్లా కార్యదర్శి సురేష్ బాబు, బాస్కెట్‌బాల్ జిల్లా కమిటీ సభ్యుడు జైప్రకాశ్, మాజీ డీఎస్‌సీఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ం

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**వత్సవాయి ఆగస్టు 30 మన ప్రజావాణి** మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మక్కపేట గ్రామముల తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి, గిడుగు వెంకట రామమూర్తి తెనాలి రామకృష్ణ, మేహజబీన్,తరిగొండ వెంగమాంబ, గుర్రం జాషువా, మొదలైన కవుల యొక్క వేషాలతో అలరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిత్రాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ గా పిలవబడే తెలుగు యొక్క గొప్పతనం గురించి వివరించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జరిగిన సామెతల పోటీ, జాతీయ పదాల పోటీ, పద్యాల పోటీ, పొడుపు కథల పోటీ, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఆంగ్ల మాధ్యమం మోజులో ఉన్న అందరూ తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు ధరావతు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అజ్మీర్ శ్రీనివాసరావు, గజ్జల దుర్గారావు పిచ్చేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు, వ్యాపారస్తులతో మాట్లాడిన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి





**అనంతపురం ఆగస్టు 29 ప్రజా వాణి** అనంతపురం నగర సమీపంలో ఉన్న పశువుల సంత ను మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.వారు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే రైతులకు భోజనాలు వడ్డించి, వారితో మాట్లాడటం జరిగింది. వారి ఆనందాన్ని దగ్గరగా చూడడం నా అదృష్టం అని బల్లా పల్లవి తెలిపారు.

## పెద్దవంగర మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం




**పెద్దవంగర ఆగస్టు 29 ప్రజావాణి** భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న కాంగ్రెస్ 1000 రోజులు పాలనపై బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాల కార్యాచరణపై పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి ఫంక్షన్ హాలులో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై ముఖ్య నాయకులతో సమావేశమై, రానున్న కార్యక్రమాలను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.మండలంలోని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి గ్రామంలో కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. పార్టీ కార్యక్రమాల విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ విస్తృతస్థాయి సమావేశంలో మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని రద్దు చేయాలి..

- వజ్రపు కొత్తూరు మండలంలోని రేషన్ డీలర్లు ఆందోళన చేశారు
- స్థానిక తహసల్దార్ సీతారాం
- వినతి పత్రము ఇచ్చిన డీలర్లు సంఘం



**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వము కొత్తగా ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ అమలు వల్ల రేషన్ డీలర్లు ఆందోళనలు వ్యక్తము చేస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో నీ వజ్రపు కొత్తూరు మండలం రేషన్ డీలర్లు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు . శనివారం రేషన్ డీలర్లు క్యూ ఆర్ కోడ్ అమలును నిలిపి వేయాలని కోరుతూ ఇక్కడ వినతి పత్రము ఇచ్చారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సెప్టెంబరు నెల నుండి రేషన్ కార్డుదారులకు పంపిణీ చేసే 10 శాతం బ్రోకెన్ రైస్ బియ్యం బస్తాలపై నూతనంగా క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ చేయనున్నట్లు రేషన్ డీలర్లకు ఆదేశాలు జారీ చేయడంతో రేషన్ డీలర్లు నిరసన బాట పట్టారు .ఇక్కడ తహసల్దార్ కు వెళ్లి వినతి పత్రం సమర్పించారు.ఆ క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ ప్రతి రేషన్ డీలర్, మండల లెవెల్ స్టాక్ పాయింట్ నుండి దిగుమతి అయ్యే ప్రతి బస్తాను రేషన్ షాపులో దిగుమతి చేస్తున్న సమయంలో స్కాన్ చేస్తూ తన రేషన్ షాపు స్టాకు నిల్వలలో నమోదు చేయవలసి రావటం అదే విధంగా ప్రతి రెండు బస్తాలను రేషన్ పంపిణీ చేసే సమయంలో క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి ఈపోస్ నందు నమోదు చేస్తూ పంపిణీ చేయవలసి రావటం వలన రేషన్ డీలర్లకు పని భారం మరియు సాంకేతిక సమస్యలు ఎదురయ్యే పరిస్థితి వస్తుందని డీలర్లు చెబుతున్నారు.రేషన్ డీలర్లలో చాలా మందికి ఇప్పటికీ ఆండ్రాయిడ్ మొబైల్స్ అందుబాటులో లేకపోవడం, ఈ స్కానింగ్ చేసే సమయంలో యాప్ ను డౌన్లోడ్ చేసుకునే పరిస్థితి లేదని ,తమరికి విన్నవించుకొనుచున్నామని , అలాగే ఇదే సమయంలో మండల లెవెల్ స్టాక్ పాయింట్లనందు క్యూఆర్ కోడ్ నమోదు చేయు అంశాన్ని ప్రవేశపెట్టడం.జరగలేదని, పూర్తి అనుభవం ఉన్న ఉద్యోగస్తులు, అధిక సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉన్న మండల లెవెల్ స్టాక్ పాయింట్లలో కూడా క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ అనేది ప్రవేశపెట్టకపోవడం వలన, రేషన్ డీలర్లకు ఇప్పటికే ఎన్నో దశాబ్దాల నుండి వచ్చుచున్న తరగతుల సమస్యను ఇప్పటికీ పరిష్కారం చేయకపోగా ఆ తరగతులను కూడా అధికారికంగా రేషన్ డీలర్లను మండల లెవెల్ స్టాక్ పాయింట్లలో జరుగుతున్న తప్పులకు బాధ్యులంతను చేయటం డీలర్లను తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందనీ తెలిపారు. తమకు న్యాయము చేయాలని తహసీల్దార్ ను కోరిన ఇక్కడ డీలర్లు సంఘము నేతలు కోనేరు కామేశ్వర రావు, తవిత టయ్య, గోవింద తదితరులు పాల్గొన్నారు.


ANDHRA PRADESH FAIR PRICE SHOP DEALERS WELFARE ASSOCIATION
Regd. No.483/2018

# నీటి విషయంలో చంద్రబాబు సర్కారు 'అనంత'కు తీరని అన్యాయం

- ఆయన నిర్వాకంతో అనంతపురం ఎడారిగా మారబోతోంది
- 52 టీఎంసీలను సద్వినియోగం చేసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.
- ఆర్నెళ్లలో జిల్లాలో 50 శాత ం మంది వలసలు వెళ్లే పరిస్థితి..!
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం



**అనంత పురం బ్యూరో ఆగస్టు 29 ప్రజా వాణి** సాగు, తాగునీటి విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రానున్న రోజుల్లో అనంతపురం జిల్లా ఎడారిగా మారబోతోందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన సాగు, తాగునీటి పథకాలను నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా చంద్రబాబు కనువిప్పు కలిగి మార్పు రాకపోతే అనంతపురం జిల్లా ఎడారిగా మారబోతోందని హెచ్చరించారు. శనివారం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ఏడాది 52 టీఎంసీల నీటిని ఇచ్చామని చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలు, అధికారులు.. ఈసారి పరిస్థితిని ముందే అంచనా వేయలేకపోయారా? లేదంటే చెరువు నిండిపోతే మాకేం అనుకున్నారా? అని ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని, భవిష్యత్తులో వర్షాలు రాకపోవచ్చనే అంచనా ఉన్నప్పుడు గతేడాది వచ్చిన 52 టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకుని ఉండాల్సిందన్నారు. ఈ రోజు పరిస్థితి చూస్తే కాలువ గట్లపై పోలీసుల పహారా, రైతులు వేసుకున్న మోటార్లు, పైపులైన్ల తొలగింపు, రైతులపై దౌర్జన్యాలు, బెదిరింపులు కనిపిస్తున్నాయని ఆరోపించారు. కుప్పంలో చెరువులన్నీ నిండేదాకా అనంతపురం జిల్లాలో ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉండదన్నారు."లైనింగ్ పేరుతో రూ.4 వేల కోట్ల దోపిడీ" కేవలం లైనింగ్ పేరుతో రూ.4 వేల కోట్లు లూటీ చేశారని ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. లైనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రతి చెరువుకూ నీళ్లు ఇస్తామని చిత్తూరు జిల్లా రైతులకు చెప్పినా.. 50 శాతం నీరు లాస్‌ల కింద పోయిందన్నారు. కాలువ చివరన ఉండటం వల్ల అక్కడికి నీరు చేరడం కష్టమని, గండికోట నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పుంగనూరు బ్రాంచ్ కాలువకు పూర్తిస్థాయిలో నీటిని తీసుకెళ్లి అన్ని చెరువులకూ నీళ్లివ్వాలనే ఆలోచనతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డికి మంచిపేరు వస్తుందనే బాధతో ఆ పథకాన్ని పక్కన పెట్టేశారన్నారు.లైనింగ్ మానవ తప్పిదం" హంద్రీనీవా కాలువకు కాంక్రీట్ వేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయాయని ప్రకాష్ రెడ్డి అన్నారు. రూ.4 వేల కోట్లలో సగం డబ్బులు ప్రభుత్వ పెద్దలకు వచ్చి ఉండొచ్చని, కానీ వారి నిర్వాకంతో రైతులు వలసలు వెళ్తున్నారని ఆరోపించారు. లైనింగ్ వేయడం అనేది మానవ తప్పిదమన్నారు. మరోవైపు అమరావతి పేరుతో పిట్టకథలు చెబుతూ వేల కోట్ల దోపిడీకి సీఎం చంద్రబాబు తెర తీశారని ఆరోపించారు. 'కరువు మీద దోపిడీ చేస్తాడు. ప్రజల ఆశయాల మీద కూడా దోపిడీ చేస్తాడు. విభజించిన తర్వాత వెనుకబడిన ప్రాంతాలపైనా దోపిడీ చేస్తావు' అని విమర్శించారు. హంద్రీ--నీవా కాలువకు ఎక్కువ అంటే రెండు నెలలు మాత్రమే నీళ్లు వస్తాయని, ఈ కాలానికి ఎన్ని నీళు ఇస్తారని ప్రశ్నించారు.అనంతపురం జిల్లాకు ఏమి చేయబోతున్నారని నిలదీశారు."ఆర్నెళ్లలో 50 శాతం మంది వలసలు""ఛాలెంజ్ చేసి చెబుతున్నా.. చంద్రబాబు నిర్వాకం వల్ల రానున్న ఆర్నెళ్లలో జిల్లాలో 50 శాతం మంది ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లబోతున్నారు. ఇది చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. అలాంటి పరిస్థితి చూడబోతున్నాం' అని ప్రకాష్ రెడ్డి అన్నారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ పేరుతో టెండర్లు దోపిడీ కోసమే అని ఆరోపించారు. ఉరవకొండలో 36వ ప్యాకేజీ పెండింగ్ పనులను రూ.606 కోట్లతో చేపట్టనున్నారని ప్రకాష్‌రెడ్డి తెలిపారు. అయితే ఇప్పటివరకు భూసేకరణ జరగలేదన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సంబంధించి మరో రూ.200 కోట్లు కలిపి మొత్తం రూ.806 కోట్లు ఖర్చు చేయనున్నారని తెలిపారు. 'కేవలం రూ.50 కోట్ల పనులకు ఈరోజు ఆ స్థాయిలో అంచనాలు పెంచేసి దోచుకోవాలని చూస్తున్నారు. పేరూరు డ్యాంకు నీళ్లపై నిలదీత"2020లో పేరూరు బ్రాంచ్ కెనాల్‌కు ఒక టీఎంసీ నీళ్లు ఇవ్వాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జీఓ ఇచ్చారని ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాప్తాడు, పెనుకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లోని ఆరు మండలాల్లో తాగునీటి కోసం ఆ జీఓ ఇచ్చారని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేరూరు డ్యాంకు మూడేళ్లు నీళ్లిచ్చామని, ఈరోజు చుక్క నీరు లేక వేలాది బోర్లు ఎండిపోతున్నాయని అన్నారు. 'స్వయంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో మాట్లాడుతూ వెయ్యి అడుగులు వేసినా నీళ్లు పడడం లేదని చెప్పింది. నువ్వే కదా పరిటాల సునీతమ్మా.. మా బతుకులను ఎండబెట్టింది. రెండేళ్లు చుక్క నీరు ఇవ్వకుండా డ్యాంను ఎండబెట్టావు కదా? ఆ పాపం నీది కాదా?' అని ప్రశ్నించారు. ఇదే విషయంపై తమ జెడ్పీటీసీ సభ్యులు మారుతీప్రసాద్, చంద్రకుమార్, నాగార్జున జెడ్పీ సర్వసభ్య సమావేశంలో నిలదీశారని తెలిపారు. జీడిపల్లి--అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లిస్తామని పార్థసారథి చెప్పారని ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టును 2028లో పూర్తిచేస్తామని చంద్రబాబు ప్రకటించారని, అప్పటివరకు ప్రజలు ఏమి తాగాలని ప్రశ్నించారు. 2018 నుంచి ఇప్పటివరకు రూ.200 కోట్లు ఖర్చు చేసి 30 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. ఇందులో రూ.120 కోట్ల బిల్లులు తామే చేశామని, పరిటాల సునీత మంత్రి, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.40 కోట్లు మాత్రమే బిల్లులు చేశారని ఆరోపించారు. 'మరి తక్కిన పనులకు రూ.600 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. ఎప్పుడు పూర్తవుతాయి? 60 కిలోమీటర్ల దాకా భూములు కోల్పోయారు. వారి పరిహారం ఎలా? సునీతమ్మా?' అని ప్రశ్నించారు. 'దున్నపోతు మీద వాన కురిసినట్లు ఉంది మీ ప్రభుత్వం పరిస్థితి. రైతాంగం కోసం సక్రమంగా ఎంత ఖర్చు చేసినా తక్కువే' అని అన్నారు. 6,300 క్యూసెక్కులకు హంద్రీ--నీవా కాలువను వెడల్పు చేసి రెండు రోజులకు ఒక టీఎంసీ చొప్పున నీటిని తీసుకొచ్చి, రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేసి, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు పూర్తి చేసి.. వరద సీజన్‌లో రిజర్వాయర్లు, చెరువులు నింపాలనే ఆలోచనతో 6,300 క్యూసెక్కులకు కాలువను వెడల్పు చేసే కార్యక్రమానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రకాష్‌రెడ్డి తెలిపారు. 'అలాంటి బృహత్తర కార్యక్రమాన్ని మీరు అనధికారికంగా రద్దు చేశారు. అవునా.. కాదా? మీరే చెప్పండి' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు."పీఏబీఆర్--పాపంపేట తాగునీటి పథకం ఏమైంది?పీఏబీఆర్ నుంచి పాపంపేట వరకు తాగునీరు అందించేందుకు రూ.90 కోట్లతో పథకానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రకాష్ రెడ్డి తెలిపారు.

# గుడిపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

- పేదల ఆహార భద్రతకు స్మార్ట్ కార్డులు ఎంతో ఉపయోగకరం
- తొలి కార్డును అందజేసిన సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి




**దేవరకొండ--గుడిపల్లి, ఆగస్టు 29 (ప్రజావాణి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ (ఆహార భద్రత) కార్డుల పంపిణీ కార్యక్రమం గుడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఘనంగా ప్రారంభమైంది. గుడిపల్లి రేషన్ డీలర్ పడాల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తొలి స్మార్ట్ రేషన్ కార్డును గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా గోలి చిన్న రాములుకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చేందుకు ప్రభుత్వం డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.గుడిపల్లి రేషన్ షాప్ పరిధిలోని లబ్ధిదారులకు సంబంధించి 976 స్మార్ట్ రేషన్ కార్డులను రేషన్ డీలర్ పడాల సాయికుమార్‌కు అందజేసినట్లు సర్పంచ్ వెల్లడించారు. ప్రభుత్వం ఈ కార్డులను లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా అందిస్తోందని, ఇందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల్లో హోలోగ్రామ్, ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, వాటర్‌మార్క్, యూవీ లోగో తదితర 9 రకాల ఆధునిక భద్రతా ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. కార్డుపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే కుటుంబానికి సంబంధించిన రేషన్ వివరాలు సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.అర్హులైన పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఉచితంగా అందించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీను, వార్డు సభ్యులు కత్తుల రమేష్, బోడ నాగరాజు, ఎర్ర వంశీకృష్ణ, గణపురం రాధిక, యాదగిరి, వొటెపు శ్రీను, మాజీ ఉమ్మడి మండల వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, మాజీ సర్పంచ్ మోపురి ఆంజనేయులు, గణపురం సైదులు, పోలే వెంకట్, మర్రి కృష్ణయ్య, గణపురం యాదయ్య, రేషన్ డీలర్ పడాల సాయికుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సేవే సంకల్పం.. సమాజమే కుటుంబం!

- పేదల కన్నీరు తుడుస్తూ.. యువతలో స్ఫూర్తి నింపుతున్న గుర్లే శ్రీనివాస్

**ఆగస్టు 29, (ప్రజావాణి)**
చింతలమానేపల్లి: ప్రజలకు ఏదో ఒక విధంగా ఉపయోగపడాలనే తపన.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే సంకల్పం.. యువతను సేవా మార్గంలో నడిపించాలనే ఆశయం.. ఇదే గుర్లే శ్రీనివాస్ సేవా ప్రస్థానం. డబ్బా గ్రామపంచాయతీ పరిధిలోని బారెగుడకు చెందిన ఆయన 14 మంది యువకులను ఏకం చేసి 2012 నవంబర్ 28న శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీని స్థాపించారు. అప్పటి నుంచి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

**ఆపదలో రక్తదానం..**
రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర సమయంలో రక్తదానం చేయడంతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. వేసవిలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలపై అవగాహన కల్పిస్తున్నారు.

**విద్యార్థులకు చేయూత..**
ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమయ్యే విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, బ్యాగులు అందిస్తున్నారు. ఉచిత ట్యూషన్ తరగతులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు లేని పేద పిల్లలను హాస్టళ్లలో చేర్పించి విద్యా సామగ్రిని అందిస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో రవాణా ఇబ్బందులు లేకుండా సొంత ఖర్చులతో రెండు ఆటోలు ఏర్పాటు చేశారు.

**పచ్చదనం కోసం..**
హరితహారం వంటి కార్యక్రమాల్లో పాల్గొంటూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కంచెలు ఏర్పాటు చేస్తున్నారు. బారెగుడ గ్రామంలో సొంత ఖర్చులతో ట్రాక్టర్ల ద్వారా మొరం పోయించి రోడ్లను చదును చేయించారు. గ్రామాల్లోని సమస్యలను గుర్తించి అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

**క్రీడలకు ప్రోత్సాహం..**
ప్రతిభ కనబరిచే క్రీడాకారులను గుర్తించి వాలీబాల్, క్రికెట్,





క్యారం కిట్లు అందిస్తున్నారు. బతుకమ్మ వేడుకలను నిర్వహించి మహిళలకు చీరలు, బహుమతులు అందజేస్తున్నారు.

**సొంత కూలీ డబ్బులతో సేవ..**
రోజువారీ కూలీ పనుల ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత మొత్తాన్ని పొదుపు చేసి సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని గుర్లే శ్రీనివాస్ తెలిపారు. ఎవరి నుంచి ఏమీ ఆశించకుండా ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరిస్తే మరిన్ని సేవా







కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని చెప్పారు. శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ సేవలను స్థానికులు అభినందిస్తున్నారు.

## అన్నాచెల్లెళ్లు మధ్య ప్రేమానురాగాలకు, రక్షణ బంధానికి ప్రతీకగా శ్రావణ పౌర్ణమి రోజున రాఖీ పండుగను రక్షాబంధన్ అత్యంత పవిత్రంగా జరుపుకుంటారు





**కూకట్పల్లి గ్రామం (ప్రజావాణి) ఆగస్టు 29 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**రక్షణ బంధం: 'రక్ష' అనగా రక్షణ, 'బంధన్' అనగా బంధం. సోదరి తన సోదరుడి క్షేమాన్ని, శ్రేయస్సును కోరుతూ చేతికి రాఖీ కడుతుంది.జీవితకాల భరోసా: తోబుట్టువుకు ఎలాంటి కష్టాలు రాకుండా ఉండాలని కోరుకుంటూ, ఎల్లప్పుడూ నీకు అండగా ఉంటానని సోదరుడు హామీ ఇస్తాడు.ప్రేమ కానుకలు: సోదరిపై ప్రేమను చాటుకుంటూ అన్నదమ్ములు ఆమెకు బహుమతులు, కానుకలు అందించి సంతోషపెడతారు.సంబంధాల బలపడటం: ఏడాదికోసారి అందరూ కలిసికట్టుగా ఆప్యాయతలు పంచుకోవడానికి ఈ పండుగ వేదికగా నిలుస్తుంది.పురాణాల ప్రకారం ప్రాముఖ్యతఇంద్రుడి విజయం: దేవతల గురువైన ఇంద్రుడు రాక్షసులతో పోరాడి ఓడిపోగా, ఇంద్రాణి శ్రావణ పౌర్ణమి నాడు రక్షా సూత్రం కట్టింది.ఆ తర్వాత ఇంద్రుడు విజయం సాధించాడని పురాణాలు చెబుతున్నాయి.ద్రౌపది శ్రీకృష్ణుడు: మహాభారతంలో శిశుపాలుడిని వధించే సమయంలో శ్రీకృష్ణుడి వేలికి గాయం కాగా, ద్రౌపది తన చీర కొంగును చింపి కట్టింది. ఆ బంధానికి ప్రతిగా కృష్ణుడు ఆమెను కాపాడుతూ వచ్చాడు.బలి చక్రవర్తి – లక్ష్మీదేవి: విష్ణుమూర్తి పాతాళంలో బలి చక్రవర్తి వద్ద ఉండగా, లక్ష్మీదేవి బలి చక్రవర్తికి రక్ష కట్టి విష్ణువును వైకుంఠానికి తీసుకెళ్లిందని ప్రతీతి.

# సాగర్ ఎడమ కాలువ నుంచి 6,000 క్యూసెక్కుల నీటి విడుదల

- చెరువులు, కుంటలు నింపి తాగు, సాగునీటి అవసరాలు తీర్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - BLR





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 29**
మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించడంతో పాటు చెరువులు, కుంటలను నింపి భూగర్భ జలాలను పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – BLR తెలిపారు...సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్ట్ గేట్లను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు స్వయంగా ఎత్తి నీటిని విడుదల చేశారు. పెద్దదేవులపల్లి వద్ద అవుట్‌ఫాల్ రెగ్యులేటర్‌ను ఆన్ చేసి 6,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు... తద్వారా నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు నిండేలా నీటిని మళ్లించే చర్యలు చేపట్టారు...అదేవిధంగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వజీరాబాద్ మేజర్, కిష్టాపురం మేజర్, మల్కల్ కాలువ మేజర్‌తో పాటు తక్కెలపాడు లిఫ్ట్ గేట్లను ఎమ్మెల్యే ఎత్తి నీటి విడుదలను ప్రారంభించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి – BLR మాట్లాడుతూ, రైతాంగానికి మేలు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.. చెరువులు, కుంటలు, కాలువలను నీటితో నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి, నియోజకవర్గ ప్రజలకు తాగునీటి లభ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు..ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు రైతుల పంటలకు అవసరమైన సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి నీటి వనరులను అందుబాటులోకి తీసుకువచ్చి రైతులు, ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు...నీటి విడుదల సక్రమంగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి 'కవర్'.. కబ్జాల 'పవర్'!

- నర్సంపేట రెవెన్యూ కార్యాలయంలో ఓ జిపిఓ హల్చల్
- తండ్రి డెత్ సర్టిఫికెట్ దరఖాస్తు సక్సెషన్ నాటకం.. పసిగట్టి రిజెక్ట్ చేసిన ఎమ్మార్వో
- నాలుగు లక్షల భ యానా నొక్కి అక్రమ విక్రయం.. బాధితులపై రౌడీయిజం, బెదిరింపులు
- నేర చరిత్ర ఉన్న అధికారిపై చర్యలకు బాధితులు స్థానికుల డిమాండ్




**చెన్నారావుపేట ఆగస్టు 29 ప్రజావాణి** "నాకు సిస్టమ్ సపోర్ట్ ఉంది.. నన్ను ఏ అధికారి ఏం చేయలేరు!"ఇది నర్సంపేట రెవెన్యూ కార్యాలయంలో మాదన్నపేట జిపిఓ గా పనిచేస్తున్న ఒక అధికారి విసురుతున్న బహిరంగ సవాల్! రక్షించాల్సిన వాడే భక్షకుడైతే ఏమవుతుందో చెప్పడానికి చెన్నారావుపేటలో వెలుగు చూసిన ఈ భూభాగోతమే ప్రత్యక్ష నిదర్శనం. ధరణి,భూభారతి పోర్టల్స్ లోని కాస్తు కాలం తొలగింపు లొసుగులను ఆసరాగా చేసుకుని సదరు అధికారి అక్రమ సామ్రాజ్యాన్ని ఏలుతున్నాడు.

**లక్షల్లో భయానా నొక్కి.. రౌడీతరహా బెదిరింపులు!**
ఆ భూబకాసురుడు..2020లో వేరే వారి భూమిని తనదేనంటూ మభ్యపెట్టి ఒక మహిళ వద్ద నుంచి రూ. లక్షల్లో భయానా (అడ్వాన్స్) తీసుకున్నాడు. విషయం తెలిసి అసలు భూయజమానులు తమ పొలాల్లోకి వెళ్లగా,ఈ జిపిఓ సదరు బయానా ఇచ్చిన మహిళతో కుమ్మక్కై వారిని అడ్డుకున్నాడు. "మా మాట వినకపోతే అదే మహిళతో అక్రమ మహిళ కేసులు పెట్టిస్తాం"అంటూ బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఒక బాధ్యత గల ప్రభుత్వ అధికారి స్థానంలో ఉండి రౌడీలా వ్యవహరిస్తున్నాడు.

**చనిపోయిన తండ్రి పేరిట దరఖాస్తు..**
తన పేరిట మార్చుకునేందుకు ఈ జిపిఓ దారుణమైన అక్రమానికి పాల్పడ్డాడు.ఇతరుల భూమిని ఎలాగైనా కాజేయాలన్న దురాశతో సదరు జిపిఓ పక్కా వ్యూహం పన్నాడు. అక్రమంగా పట్టా దక్కించుకునేందుకు తన తండ్రి సర్టిఫికెట్ ఇష్యూ చేసి సక్సేషన్ (వారసత్వ హక్కు) కింద దరఖాస్తు చేసుకున్నాడు. అయితే పాత రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన చెన్నారావుపేట ఎమ్మార్వో ఈ అధికారి వ్యవహారాన్ని గుర్తించి, తన దరఖాస్తులను తక్షణమే తిరస్కరించారు.

**ఏసీబీకి చిక్కిన నేరచరిత్ర.. అధికారులపైనా బూతు పురాణం**
ఈ జిపిఓ గతంలో నెక్కొండ, చంద్రుగొండ గ్రామాల్లో వీఆర్వో గా పనిచేస్తున్న సమయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయి జైలు జీవితం గడిపాడు. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లోనూ ఇతనిపై పలు కేసులు నమోదై ఉన్నాయి. ఈ భూవివాదంపై విచారణకు వచ్చిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ తనకు అనుకూలంగా నివేదిక ఇవ్వలేదని "నాకు వ్యతిరేకంగా రిపోర్టు రాస్తావా?" అంటూ ఆర్ఐ నీ సైతం బెదిరించిన ఘనత ఇతనిది. అంతటితో ఆగకుండా ఇతని అక్రమాలను అడిగినందుకు బాధితుల్లోని ఒక మహిళ పుట్టుకను ఉద్దేశించి "ఎవరికి పుట్టిందో తెలియదు" అంటూ అత్యంత నీచమైన పదజాలంతో దూషించి తన వికృత రూపాన్ని బయటపెట్టుకున్నాడు.

**ప్రజాకోర్టుకు "జ్వరం" నాటకం! పోలీసు వ్యవస్థ పై అసత్య ఆరోపణలు!**
ఈ అధికారి ఆగడాలకు అక్రమాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు, స్థానికులు కలిసి గ్రామంలో ప్రజాకోర్టు నిర్వహించారు. హాజరుకావాలని సమాచారం అందించగా, విచారణకు భయపడి ఒంట్లో బాగోలేదని నాటకమాడి తప్పించుకున్నాడు. పోలీసు వారు ఇతనికి అనుకూలంగా సహకరించడంలేదని పోలీస్ వ్యవస్థ పరువు తీసే విధంగా అసత్య ఆరోపణలు చేస్తూ పలు పేపర్లో పత్రికా ప్రకటనలు చేస్తాడు.వ్యవస్థలోని లోపాలను ఆసరాగా చేసుకొని, అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఈ కబ్జా అధికారిపై ఉన్నాతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. అయితే ఇటువంటి నేరచరిత్ర ఉన్న వ్యక్తిని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించి, కఠినంగా శిక్షించి జైలు కి పంపాలని భాదితులు మండల ప్రజలు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# సొసైటీని అప్రతిష్టపాలు చేస్తే ఊరుకునేది లేదు

- చట్టపరమైన చర్యలకు వెనుకాడేది లేదు
- మదర్ థెరిస్సా సొసైటీ మాకు అమ్మలాంటిది: చైర్మన్ మాదేశి పద్మ





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 29, ప్రజావాణి:** మంథనిలో కొనసాగుతున్న మదర్ థెరిస్సా సహకార సమైక్య పొదుపు సంఘంపై నామని హరీష్ చేసిన ఆరోపణలను సొసైటీ చైర్మన్ మాదేశి పద్మ తీవ్రంగా ఖండించారు. శనివారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ (డబ్ల్యుజే)లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా మాదేశి పద్మ మాట్లాడుతూ.. మదర్ థెరిస్సా సొసైటీ మహిళలకు అమ్మలాంటిదని, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తోందని తెలిపారు. నామని హరీష్ తల్లి గౌరమ్మ సొసైటీ నుంచి తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించాలని పలుమార్లు కోరినప్పటికీ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రుణం చెల్లించకుండా ఉండేందుకు సొసైటీపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.హరీష్ ఆరోపించినట్లుగా అధిక వడ్డీలు, వడ్డీపై వడ్డీలు వసూలు చేస్తున్నామన్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. సొసైటీకి సంబంధించిన ప్రతి లావాదేవీని రిజిస్టర్లలో నమోదు చేస్తున్నామని, 2022 నుంచి తమ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. సొసైటీ కార్యకలాపాలపై ఏవైనా సందేహాలు ఉంటే కార్యాలయానికి వచ్చి సంబంధిత రికార్డులను పరిశీలించి నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే హరీష్ కోరిన సమాచారాన్ని సొసైటీ లెటర్‌హెడ్‌పై అధికారికంగా అందజేశామని గుర్తుచేశారు.నిజాయితీగా వ్యవహరించాలనుకుంటే తన తల్లి తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించి సొసైటీ కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు సహకరించాలని పద్మ కోరారు. సొసైటీని రచ్చకీడ్చేలా, అప్రతిష్టపాలు చేసేలా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. బ్లాక్‌మెయిల్ లేదా బెదిరింపులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు.సొసైటీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన లావాదేవీలకు సంబంధించిన పూర్తి సమాచారం రిజిస్టర్లలో నమోదు చేసి ఉందని మేనేజర్ మేకల మల్లేశం తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో డైరెక్టర్లు నామని సుగుణ, తాత మధునమ్మ, ముప్పిడి మల్లేశ్వరి, ఎలగందుల సరిత, పుల్లె లక్ష్మి, పుల్లె రాజేశ్వరి, కొండి అనసూర్య, కటుకూరి శోభ, మాడం రమాదేవి, మాచీడి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో సాగుతోంది ప్రజాస్వామ్యమా? ఆటవిక రాజ్యమా?: మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆగ్రహం..

- పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ కేసులు.
- 30 ఏళ్లుగా జీవనాధారమైన ఒంటరి మహిళ డబ్బా తొలగింపుపై తీవ్ర నిరసన..
- పోలీసుల పక్షపాత వై ఖరి, దాష్టీకాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 2వ తేదీన పోలీస్ స్టేషన్ ఎదుట మహాధర్నాకు పిలుపు.

**కోదాడ, ఆగస్టు 29/ ప్రజావాణి** కోదాడ నియోజకవర్గంలో చట్టబద్ధమైన పాలన లేకుండా పోయిందని, అమాయకులపై దౌర్జన్యాలు చేస్తూ ఆటవిక రాజ్యం, పోలీసు రాజ్యం నడుపుతున్నారని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి బాధితురాలు గంధం కనకమ్మ కుటుంబాన్ని పరామర్శించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసు అధికారుల తీరును, అధికార పక్ష కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఎండగట్టారు. వాట్సాప్ గ్రూపులలో ఫార్వర్డ్ మెసేజ్‌లు పెట్టారనే చిన్న కారణంతో హైదరాబాద్‌లో ఉన్న ఉపేందర్ అనే వ్యక్తిని ఏదో దేశద్రోహి తరహాలో కోదాడ పోలీసులు బలగాలతో వెళ్లి పట్టుకొచ్చి, అర్ధరాత్రి వరకు విచారణ పేరిట మానసిక క్షోభకు గురిచేశారని ఆరోపించారు. న్యాయవాదులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ కల్పించుకునేంత వరకు అక్రమంగా



నిర్బంధించారని మండిపడ్డారు. ఉపేందర్‌కు సోదరి అయినందుకే కక్షగట్టి, కోదాడ బొడ్రాయి సెంటర్‌లో గత 30 ఏళ్లుగా పాన్ డబ్బా నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న కనకమ్మ అనే ఒంటరి మహిళ డబ్బాను తెల్లవారుజామున అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాఖీ పండుగ వేళ న్యాయం కోసం నిరసన తెలిపిన మహిళలు, కుటుంబ సభ్యులపై సీఐ శివశంకర్ నేతృత్వంలో పోలీసులు గూండాల మాదిరిగా వ్యవహరించి దాష్టీకం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ బాధ్యతలు చేపట్టిన తర్వాతే పట్టణంలో గంజాయి దందాలు, అక్రమాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించారు. పట్టుబడ్డ క్వింటాన్నర గంజాయిని మాయం చేసి అమ్ముకున్నా, బర్రెల దొంగల నుంచి లంచాలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నా పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గతంలో తన ప్రెస్ మీట్‌పై ఒక సీఐ హోదాలో ఉండి అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినప్పుడు, ఆధారాలతో డీజీపీ, ఎస్పీ, డీఐజీ, కలెక్టర్లకు ఫిర్యాదు చేసినా ఏడాదిన్నరగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. జాతీయ రహదారిపై గంటల తరబడి ట్రాఫిక్ జామ్ జరిగి ఆరుగురు ప్రాణాలు కోల్పోతే స్పందించని పోలీసులు, సామాన్యుల పొట్ట కొట్టడానికి మాత్రం ఉత్సాహం చూపుతున్నారని విమర్శించారు. గతంలో రాజకీయ ఇబ్బందులు పెట్టేందుకు దళిత బిడ్డ కర్ల రాజేష్ ను ఎలా పొట్టనబెట్టుకున్నారో గుర్తుచేస్తూ, ఇప్పుడు అదే రీతిలో ఉపేందర్ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసి రోడ్డున పడేసే కుట్రలు చేస్తున్నారని హెచ్చరించారు. సామాన్య ప్రజల పొట్టకొట్టే దౌర్జన్యాలు ఆపాలని, బాధిత మహిళ కుటుంబానికి తక్షణమే పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల ఏకపక్ష వైఖరికి, అక్రమ కేసులకు నిరసనగా సెప్టెంబర్ 2వ తేదీన సహచర, ప్రజాస్వామిక పక్షాలను కలుపుకుని కోదాడ పోలీస్ స్టేషన్ ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. చట్టం ప్రకారం న్యాయపోరాటం చేయడంతో పాటు ప్రజాక్షేత్రంలోనూ బాధితుల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు.

# కుల వివక్షకు తావులేదు.. సమానత్వమే లక్ష్యం తహసిల్దార్ ముప్పు కృష్ణ

● ప్రజాప్రతినిధులు, మండల అధికారులతో కలిసి ఊరంతా సహపంటి భోజనాలు







**నల్లబెల్లి, ఆగస్టు 29 ప్రజావాణి :**మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు వైభవంగా నిర్వహించారు. సమాజంలో కుల వివక్షను నిర్మూలించి, ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎస్సై సాయి ప్రసన్న కుమార్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ. చట్టం ముందు అందరూ సమానులేనని, పౌర హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి అస్పృశ్యత, తారతమ్యాలకు తావులేకుండా కలిసిమెలిసి జీవించాలని కోరారు. అనంతరం కులమతాలకు అతీతంగా సమతా భావాన్ని చాటుతూ స్థానిక ప్రజలు, అధికారులు కలిసి సమరసతా సహపంటి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి,రవి, మండల విద్యాధికారి అనురాధ, మండల వ్యవసాయ అధికారి రజిత బన్నా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఏపీఎం సుధాకర్ వైద్యాధికారి డాక్టర్ ఆచార్య విలేజ్ రెవెన్యూ సొసైటీ ప్రతినిధులు, ఏపీఓ, రెవెన్యూ గిర్దావర్, జీపీఓ, పంచాయతీ కార్యదర్శి తదితర శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవం

● పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కుషాయిగూడ ZPHS పాఠశాలలో సేవలందించిన GHM బి. అరుణాదేవి , ఐ. రాధ కుమారి SA తెలుగు పదవీ విరమణ సందర్భంగా శనివారం నాగారంలోని శివ సాయి గార్డెన్స్‌లో ఘనంగా పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందిన బి. అరుణాదేవి ఐ. రాధ కుమారి ని ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తమ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో సేవలందించిన ఇరువురు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఇరువురు సంపూర్ణ ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు.

# కోదాడ పట్టణ బంద్‌కు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు..




**కోదాడ, ఆగస్టు 29/ ప్రజావాణి** కోదాడ పట్టణంలో ఓ నిరుపేద మహిళపై పోలీస్ అధికారి ప్రదర్శించిన అమానుష వైఖరికి నిరసనగా ఈనెల 31వ తేదీ (సోమవారం) నాడు కోదాడ పట్టణ బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. గత మూడు దశాబ్దాలుగా ఎవరికీ ఎలాంటి ఆటంకం కలిగించకుండా, చిన్న పాన్ డబ్బా నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళ గంధం కనకమ్మపై కోదాడ టౌన్ సీఐ (ఇన్‌స్పెక్టర్) పాశవిక దాష్టీకాన్ని ప్రదర్శించారని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు. అధికార బలంతో ఒక సామాన్య, నిరుపేద మహిళపై అమానుషంగా వ్యవహరించిన సదరు సీఐని తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేయాలని, బాధిత మహిళకు తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కనకమ్మకు అండగా నిలబడి, మానవత్వాన్ని చాటుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 31న నిర్వహించ తలపెట్టిన "కోదాడ పట్టణ బంద్"కు అందరూ సహకరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి కోదాడ పట్టణ, నియోజకవర్గ ప్రజలు, మేధావులు, పుర ప్రముఖులు, వర్తక-వాణిజ్య వ్యాపార సంస్థల యజమానులు, వాణిజ్యవేత్తలు స్వచ్ఛందంగా సహకరించి బంద్‌ను సంపూర్ణంగా విజయవంతం చేయవలసిందిగా బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

# నిజాంపేట్‌లో "స్కిన్ అటెలియర్" డెర్మటాలజీ క్లినిక్ ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**నిజాంపేట్ :(ప్రజావాణి) ఆగస్టు 29 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**నిజాంపేట్: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు నిజాంపేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "స్కిన్ అటెలియర్" డెర్మటాలజీ క్లినిక్‌ను ఘనంగా ప్రారంభించారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కుమార్తె డా. సరిత రాజ్ కుమార్ యాదవ్, డెర్మటాలజిస్ట్ ఆధ్వర్యంలో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డా. సరిత రాజ్ కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన చర్మ వైద్య సేవలను అందించడంలో "స్కిన్ అటెలియర్" క్లినిక్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. డెర్మటాలజీ రంగంలో ఆధునిక వైద్య విధానాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో "స్కిన్ అటెలియర్" క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు డా. సరిత రాజ్ కుమార్ యాదవ్ తెలిపారు. చర్మ సంబంధిత సమస్యలకు నిపుణులైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా క్లినిక్‌ను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూర వజ్రేష్ యాదవ్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని డా. సరిత రాజ్ కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రాచలంలో గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణాలు..

■ గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రారంభమైన పుష్కర పనులు.

■ భూమిపూజా కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్

■ నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో రు. 46.65 కోట్లు నిధులతో ముడుదశల్లో ఘాట్ నిర్మాణాలు











**భద్రాచలం మన ప్రజావాణి (29 ఆగస్టు 26):** భద్రాచలంలో వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలు-2027 కోసం ఏర్పాట్లలో భాగంగా ఘాట్ల నిర్మాణాలు శనివారం ప్రారంభమైనాయి. గోదావరి నది ఆయకట్టు పరివాహక ప్రాంతంలో ప్రారంభించిన ఈ పుష్కర పనుల కోసం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ క్రమంలో వేద పండితులు జిల్లా కలెక్టర్, భద్రాచలం ఎమ్మెల్యేతో పూజలు నిర్వహించారు. అనంతరం జేసీబీ సహాయంతో మట్టిని తీసి పుష్కర పనులను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు 2027కు మూడు విడతలుగా పనులను శ్రీకారం చుట్టామని తెలిపారు. అందులో భాగంగా తొలి విడుత పనులు రు. 46.65 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందని పేర్కొన్నారు. రెండో విడత పనులు రు. 1.75 కోట్లు, మూడో విడత పనులు రు. 60 లక్షలు మొత్తం రు.49 కోట్లతో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని తెలిపారు. వచ్చే ఈడాది మార్చి నెలలోపు ఈ పనులన్నీ పూర్తి కానున్నాయని వెల్లడించారు. మొదట భద్రాచలంలో పుష్కర ఘాట్ పనులు, అనంతరం దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల, బూర్గంపాడు మండలంలో మోతే పట్టి నగర్ ప్రాంతాలలో ఘాట్ పనులు కొనసాగుతాయన్నారు. చివరగా ములుగు జిల్లాలోని చిన్నరావి గూడెం,రామానుజావరం, రామచంద్రాపురం ప్రాంతాలలో పుష్కర ఘాట్ పనులు జరగనున్నాయని తెలిపారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో వచ్చే ఏడాది 2027 జూన్, జూలై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాల భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పనులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సరిహద్దు ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం ప్రాంతాలలో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి మరమ్మత్తు పనులు రు. 351 కోట్లతో కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు జరుగుతున్న దేవాలయ మరమ్మత్తు పనులపై జిల్లా కలెక్టర్ అంకిత్, అధికారులు సమీక్షిస్తూ పనులు వేగవంతంగా చేపడుతునట్లు తెలిపారు. అదేవిధంగా గోదావరి పుష్కర పనులు సకాలంలో పూర్తిచేసేలా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ముఖ్యంగా ఆర్ అండ్ బి అధికారులు భద్రాచలం కరకట్ట ప్రాంతంలో సర్వీస్ రోడ్డు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేలా ప్రణాళిక చేపట్టి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం స్నానాల ఘాట్, మరుగుదొడ్లు తదితర వసతులన్నీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతాన్ని కంటికి రెప్పలా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టెంపుల్ ఈవో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ మహేశ్వర రావు, డీఈ సబ్ డివిజన్ -1 భాగ్యరాజ్ రాథోడ్, ఈఈ జానీ, భద్రాచలం సర్పంచ్ పునేం కృష్ణ, పంచాయతీ ఈవో శ్రీనివాస్, తహసీల్దార్ రవి, వార్డు సభ్యులు సుబ్బారావు, స్థానికులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్, ఏఈఈ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్ ఆఫీస్ కు నిధుల పట్ల కాంగ్రెస్ హర్షం..

● సీఎం ఎంపీలు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

● కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే ఇనుగుర్తి అభివృద్ధి..

● పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలానికి ఆధునిక హంగులతో నూతన తహసీల్దార్ కార్యాయ సముదాయ నిర్మాణానికి రూ.2 కోట్ల10లక్షల నిధుల మంజూరీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మండల కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ మండల శాఖ అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి రాజ్యసభ సభ్యులు నరేందర్ రెడ్డి ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటానికి మండల కేంద్రం ఇనుగుర్తిలో శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. మండలానికి ప్రభుత్వ సొంత కార్యాలయాలు లేకపోవడం పట్ల నాయకుల అభ్యర్థన మేరకు ప్రజావాసరాలను గుర్తించిన ప్రభుత్వం కార్యాలయ నిర్మాణానికి నిధులు కేటాయించిందన్నారు. త్వరలోనే ఇతర కార్యాలయాల నిర్మాణం తో పాటు మండలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. నిధుల విడుదలకు కృషిచేసిన వేం నరేందర్ రెడ్డి,బలరాం నాయక్, మురళీ నాయక్ కు మండల పార్టీ తరఫున, మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అశోక్ గౌడ్ చెప్పారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, సర్పంచి తమ్మడపల్లి కుమార్, ఉపసర్పంచి సత్తూరి యాదగిరి, దిశా కమిటీ సభ్యుడు గుజ్జునూరి బాబురావు, మాజీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, వివిధ గ్రామాల సర్పంచులు ముదిరెడ్డి కళావతి శ్రీనివాస్ రెడ్డి, ఇస్లావత్ నరేష్, చెడుపాక సుజాత యాకయ్య, భూక్య చిన్ని వెంకన్న,లక్ష్మీ వెంకన్న కాంగ్రెస్ జిల్లా మండల గ్రామ నాయకులు కాలేరు శివాజీ,దేవులపల్లి వెంకన్న, మలిశెట్టి శ్యామ్, రామ్ సలీం,కొణతం రాము,వీరన్న, సూర్య నాయక్, చెడుపాక వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# టేకు చెట్లకు రోగాల ముప్పు.. అటవీ శాఖ ఏం చేస్తోంది?

● కుబీర్ నుంచి జిల్లా వ్యాప్తంగా ఎండిపోతున్న టేకు ఆకులు.. ప్రత్యేక సర్వే నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేయాలి: మాజీ వీఎస్ఎస్ చైర్మన్ షేక్ బషీర్





**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, కుబీర్, ఆగస్టు 29:**నిర్మల్ జిల్లా వ్యాప్తంగా టేకు చెట్లకు వ్యాధుల ముప్పు పొంచి ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కుబీర్ మండలంలోని పలు ప్రాంతాల్లో టేకు చెట్ల ఆకులు గోధుమ రంగులోకి మారి పూర్తిగా ఎండిపోయి రాలిపోతున్నాయి. ఇదే పరిస్థితి జిల్లాలోని మరికొన్ని ప్రాంతాల్లోనూ కనిపిస్తోందని అడవి ప్రేమికులు, పర్యావరణ పరిరక్షణను కోరుకునేవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టేకు చెట్లను పరిశీలిస్తే ఆకులు ఎండిపోవడంతో పాటు మచ్చలు ఏర్పడటం, ఆకుల రంగు మారడం, చివరకు ఆకులు రాలిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ లక్షణాలకు ఫంగస్, పురుగుల ప్రభావం, వాతావరణ పరిస్థితులు లేదా ఇతర కారణాలు ఏవైనా కావచ్చని, శాస్త్రీయంగా పరీక్షలు నిర్వహించి అసలు కారణాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**అటవీ శాఖ ప్రత్యేక సర్వే ఎప్పుడు?**

కుబీర్ మండలంతో పాటు కుంటాల, నర్సాపూర్(జి), సారంగాపూర్ తదితర ప్రాంతాల్లోనూ టేకు ఆకులు ఎండిపోతున్నట్లు సమాచారం వస్తున్న నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. విలువైన అటవీ సంపదగా ఉన్న టేకు చెట్ల సంరక్షణకు క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

**వెంటనే నిపుణులతో పరిశీలించాలి: షేక్ బషీర్**

ఈ సందర్భంగా కుబీర్ మండల మాజీ వీఎస్ఎస్ చైర్మన్ షేక్ బషీర్ మాట్లాడుతూ.. టేకు చెట్ల ఆకులు ఎండిపోయి రాలిపోతున్న పరిస్థితిని అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని కోరారు. టేకు చెట్లకు వచ్చిన సమస్యకు అసలు కారణం ఏమిటో నిపుణులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత చెట్ల నుంచి ఆకులు, కొమ్మల నమూనాలు సేకరించి ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి లేదా పురుగుల ప్రభావం ఉన్నట్లయితే వాటి నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వ్యాధి ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వ్యాపించే అవకాశం ఉంటే ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. టేకు చెట్లు కేవలం అటవీ సంపద మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని షేక్ బషీర్ పేర్కొన్నారు. చెట్లు పూర్తిగా దెబ్బతిన్న తర్వాత చర్యలు చేపట్టడం కంటే సమస్య ప్రారంభ దశలోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు.

**వ్యాధి ముదిరితే టేకు సంపదకు నష్టం**

టేకు ఆకులు విస్తృతంగా ఎండిపోవడం, రాలిపోవడం కొనసాగితే చెట్ల ఎదుగుదలపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో టేకు సంపదకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు. అందువల్ల నిర్మల్ జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కుబీర్ మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా టేకు చెట్ల పరిస్థితిపై ప్రత్యేక సర్వే నిర్వహించాలని అడవి ప్రేమికులు, స్థానికులు కోరుతున్నారు. నిపుణుల బృందంతో చెట్లను పరిశీలించి సమస్యకు అసలు కారణాన్ని గుర్తించి, అవసరమైన నివారణ చర్యలను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఇప్పటికైనా మేల్కొంటారా?**

టేకు చెట్లు పూర్తిగా దెబ్బతిన్న తర్వాత చర్యలు చేపట్టడం కాకుండా.. సమస్య ప్రారంభ దశలోనే అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై తగిన చర్యలు తీసుకోవాలని షేక్ బషీర్‌తో పాటు అడవి ప్రేమికులు కోరుతున్నారు.

# తెలుగు భాష , జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా



**మన ప్రజావాణి చౌడేపల్లి:** మండలంలోని మేకల చిన్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా ఉద్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు, ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృభాష అయిన తెలుగు భాషను గౌరవించాలని, తెలుగు భాషను ఆదరించి, ఆచరించి, భాషాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్టీయూ అన్నమయ్య జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లింగమూర్తి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం గంట సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని సూచించారు. ఆటలు, నడక, యోగాసనాలు వంటి వాటిని నిత్య జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగమూర్తి, విజయశ్రీ, రామకృష్ణ, గోవింద్, మనోహర రాణి, నాగమునికృష్ణ, చంద్రశేఖర్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానస బారి/మానస ఘాట్ కళాక్షేత్రం ప్రదర్శనను ప్రారంభించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్

- ఈ ప్రత్యేక ప్రదర్శనను భద్రాచలం ( తెలంగాణ) ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ చేత ప్రారంభించడం సంతోషం
- నేషనల్ మ్యూజియం డైరెక్టర్ ఆఫ్ ఈ గ్రామ్స్ ప్రొఫెసర్ అమితాప్ పాండే








**భద్రాచలం/మన ప్రజావాణి (29 ఆగస్టు 26):** భోపాల్‌లోని ఇందిరా గాంధీ రాష్ట్రీయ మానవ్ సంగ్రహాలయలో ఆగస్టు నెలలో మాత్రమే జరిగే ప్రత్యేక ప్రదర్శన, మానస బారి/మానస ఘాట్, కళాత్మక వ్యక్తి కరణ కళా ప్రదర్శనను ప్రారంభించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం రోజు రాత్రి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ లో ఉన్న ఇందిరా గాంధీ రాష్ట్రీయ సంగ్రాహ నేషనల్ ట్రైబల్ మ్యూజియంలో ఆగస్టు మాసంలో ప్రత్యేకంగా ప్రదర్శించబడే మానస భారీ/ మానస ఘాట్ కళాత్మక వ్యక్తి కరణ కళా ప్రదర్శనను ఇందిరా గాంధీ రాష్ట్రీయ సంగ్రాహ నేషనల్ ట్రైబల్ మ్యూజియం డైరెక్టర్ ఆఫ్ ఈ గ్రామ్స్ ప్రొఫెసర్ అమితాప్ పాండే, మ్యూజియం అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగాల్‌లోని బంకురా జిల్లా జానపద సంప్రదాయానికి చెందిన ఈ ప్రత్యేకమైన కళాఖండం కొబ్బరి చిప్పతో తయారు చేయబడిందని, జానపద విశ్వాసం, మతపరమైన సంప్రదాయం, నాగదేవత మానస ఆరాధనకు సంబంధించిన సాంప్రదాయ హస్తకళకు అద్భుతమైన ఉదాహరణగా చెప్పుకోవచ్చని ఆయన అన్నారు. మానస భారీ అనేది కొబ్బరి చెప్పుతో తయారు చేయబడిన ఒక విలక్షణమైన జానపద కళాఖండం అని, దీనిని పశ్చిమ బెంగాల్లోని బంకుర జిల్లాలోని కొడకుని గ్రామము నుండి సేకరించినట్లు మ్యూజియం నిర్వాహకులు తెలిపారని ఆయన అన్నారు. ఈ కళాఖండం స్థానిక జానపద నమ్మకాలు మతపరమైన చిహ్నాలు కళాత్మక వ్యక్తికరణల యొక్క అందమైన సమన్వయాన్ని అందిస్తుందని బంకుర ప్రాంతం టెర్రకోట డోక్రా మట్టి శిల్పాలతో సహా గొప్ప జానపద, హస్తకళల సాంప్రదాయాలకు ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియమును నేషనల్ మ్యూజియం తరహాలోనే పూర్తిస్థాయి హంగులతో తయారు చేస్తామని పిఓ వారికి తెలిపారు. అనంతరం నేషనల్ మ్యూజియం డైరెక్టర్ ఆఫ్ ఈ గ్రామ్స్ ప్రొఫెసర్ అమితాప్ పాండే మాట్లాడుతూ ప్రత్యేకంగా ఆగస్టు మాసంలోనే ప్రదర్శించే ఈ ప్రత్యేక ప్రదర్శనను తెలంగాణ రాష్ట్రం భద్రాచలం ఐటిడిఏ లోని (ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్) ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ చేత ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రదర్శన ద్వారా పశ్చిమ బెంగాల్ యొక్క సాంప్రదాయ క్రాఫ్ట్ స్థానిక మత విశ్వాసాలు సహజ పదార్థాల సృజనాత్మక వినియోగం ప్రేక్షకులకు అందిస్తామని ఆయన అన్నారు. ఈ ప్రదర్శన మ్యూజియం యొక్క ఇంటిమేట్ గ్యాలరీ కాంప్లెక్స్ ఎగ్జిబిషన్ లోని సాంప్రదాయ జీవితం, జానపద కళల వైవిధ్యాన్ని ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. ఒక్కొక్క రాష్ట్రంలో గిరిజనుల యొక్క సాంప్రదాయం కల్చర్ ప్రాంతాన్ని బట్టి సాంప్రదాయాలు గిరిజనులు ఆచరిస్తూ ఉంటారని అన్నారు. అనంతరం నేషనల్ మ్యూజియం డైరెక్టర్, సిబ్బంది ఐటీడీఏ పీవో, సిబ్బందికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం అసిస్టెంట్ కీపర్లు డాక్టర్ పి.శంకర్ రావు, డాక్టర్ సుదీపరాయి, డాక్టర్ రాజేంద్ర జరిమా, భద్రాచలం ఐటిడిఏ అధికారులు వేణు, మధుకర్, వీరాస్వామి, సిబ్బంది సూపాల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ విలేకర్లకు ఘన స్వాగతం.

- బూ డిది రాజు. ప్రజావాణి రిపోర్టర్.
- విలేకరుల సేవలు అభినందనీయం. ఎమ్మార్పీఎస్ నాయకులు.





**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని ఈరోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ విలేకరులను ఘనంగా సన్మానించారు సమాజంలో జరుగుతున్న అన్యాయాలు సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరుల పాత్ర కీలకం అన్నారు మాదిగ సామాజిక వర్గానికి చెందిన విలేకరులు బూడిద రాజు కొయ్యల రాజమల్లు తగరం రాజులను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకురావడంలో విలేకరులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు ముఖ్యంగా అణగారిన వర్గాల సమస్యలను ధైర్యంగా ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేస్తూ సామాజిక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు విలేకరులు సమాజానికి అద్దం లాంటివారని ప్రజల గొంతుకగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు మాదిగ జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక న్యాయం హక్కుల సాధన కోసం తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చినగారి శ్రీనివాస్ మాదిగ కన్నూరి ధర్మేంద్ర మాదిగ కన్నూరు ఓదెలు మాదిగ వేల్పుల రాజు మాదిగ అక్కపాక సంపత్ మాదిగ కాజీపేట సాగర్ మాదిగ ఇరుగురాల ప్రసాద్ మాదిగ తోకల మల్లేష్ మాదిగలు పాల్గొన్నారు

## ఎండిఆర్ హైస్కూల్ లో జాతీయ క్రీడా దినోత్సవం, జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.




**హుజూర్నగర్ ఆగస్టు 29 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోగల ఎండిఆర్ హైస్కూల్ నందు ఆగస్టు 29 న జాతీయ క్రీడా దినోత్సవం అలాగే జాతీయ మాతృభాష( తెలుగు) దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎండిఆర్ చైర్మన్ మే రెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్చంద్ జ్ఞాపకాలను గుర్తు చేస్తూ అతని సేవలు, క్రీడ పట్ల అతను చూపించిన తెగువను విద్యార్థులకు విడమిర్చి చెప్పారు. అలాగే జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని గురించి గిడుగు వెంకట రామ్మూర్తి గొప్పతనం గురించి చక్కగా వివరిస్తూ విద్యార్థులకు వివరించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండిఆర్ ప్రిన్సిపాల్ మారగాని ఉపేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో అభివృద్ధికి వ్యాయామం చాలా అవసరం అలాగే ప్రస్తుత సమాజంలో ఇంగ్లీష్ తో పాటు తెలుగును కూడా ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అలాగే ఎండిఆర్ పాఠశాల ఏవో పింగళి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆటలతో పాటు తెలుగు భాష పట్ల కూడా ప్రావిణ్యత కల్పించాలని మక్కువ చూపించాలని సభాముఖంగా పేర్కొన్నారు. ఎం డి ఆర్ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయు ఉపాధ్యాయులు అలాగే హై స్కూల్ పిఈటిలు అలాగే ఎం డి ఆర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నందగోకుల్--చెల్మెడ రోడ్డుకు మోక్షమెప్పుడో?

- రూ.13 కోట్లు మంజూరైనా.. మూడేళ్లుగా పనులు శూన్యం
- రోడ్డు వేయండి.. ప్రజల కష్టాలు తీర్చండి. నందగోకుల్--చెల్మెడ కోసం బీఆర్ఎస్ భారీ పాదయాత్ర
- రూ.13 కోట్లు ఎక్కడ? రోడ్డు పనులు ఎక్కడ?కాం గ్రెస్ ప్రభుత్వంపై
- మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాజకీయ కార్యదర్శి మెదక్ మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం
- రోడ్డు పూర్తయ్యే వరకు పోరాటం ఆగదు.నందగోకుల్--చెల్మెడ బీటీ రోడ్డు కోసం ఉద్యమం ఉద్ధృతం చేస్తాం: శేరి సుభాష్‌రెడ్డి
- ఇది పాదయాత్ర కాదు.. ప్రజల ఆక్రోశం
- బిఆర్ఎస్ పార్టీ మెద క్ జిల్లా అధ్యక్షురాలు ఎం మాజీ డిప్యూటీ స్పీకర్ రెడ్డి





**మెదక్ జిల్లా బ్యూరో మన ప్రజావాణి ఆగస్టు 29**
వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించాలి
నందగోకుల్‌లో జనసంద్రమైన పాదయాత్ర.. ప్రభుత్వానికి బీఆర్ఎస్ అల్టిమేటం

నందగోకుల్: నందగోకుల్--నస్కల్--చెల్మెడ కమాన్ మధ్య నిలిచిపోయిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర పాల్గొన్న. మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నిజాంపేట మండలం నందగోకుల్‌లోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. నందగోకుల్ నుంచి చెల్మెడ కమాన్ వరకు సాగిన పాదయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని "రోడ్డు నిర్మించాలి.. ప్రజల కష్టాలు తీర్చాలి" :

ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నందగోకుల్--నస్కల్--చెల్మెడ కమాన్ మధ్య రహదారి పూర్తిగా అధ్వానంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పరిస్థితి కారణంగా వాహనదారులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, కంకర, గుంతలు, బురదతో రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా ఈ మార్గంలో ప్రయాణించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రహదారి దుస్థితి కారణంగా విద్యార్థులకు అందుబాటులో ఉండాల్సిన ఆర్టీసీ బస్సు సైతం నిలిచిపోయిందని, దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు.రోడ్డు నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయి, కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారని పద్మా దేవేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన మేరకు పనులు జరిగినప్పటికీ, కాంట్రాక్టర్‌కు రావాల్సిన బిల్లులు చెల్లించకపోవడంతో మిగిలిన పనులు నిలిచిపోయాయని ఆరోపించారు.కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించడంతో పాటు, మిగిలిన రహదారి పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. "కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకుండా పనులు ఎలా పూర్తవుతాయి? ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఇంకా ఎందుకు స్పందించడం లేదు?" అని ప్రశ్నించారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలని కోరుతూ "ప్రజా పాలన అంటే ఇదేనా రేవంత్‌రెడ్డినీ?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాలను విమర్శించడానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీఆర్--ఆర్అండ్‌బీ శాఖ మంత్రులు, సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో రహదారి నిర్మాణ పనులు ప్రారంభించకపోతే నందగోకుల్, నస్కల్, చెల్మెడ ప్రాంతాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు."రోడ్డు పూర్తయ్యే వరకు ప్రజల పక్షాన మా పోరాటం ఆగదు. ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం" అని పద్మా దేవేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.మాజీ ఎమ్మెల్సీ శేరిసుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా కష్టాలు పట్టని ప్రభుత్వం: ప్రజా పాలన అంటే ప్రజల కష్టాలను గుర్తించి పరిష్కరించడం కానీ,సమస్యలను పట్టించుకోకుండా వదిలేయడం కాదన్నారు. నందగోకుల్--చెల్మెడ కమాన్ రహదారి పరిస్థితి దారుణంగా ఉన్నా ప్రభుత్వం స్పందించకపోవడం.బాధాకరమన్నారు.కేసీఆర్ హయాంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనపై ప్రజలు విసుగు చెందారని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.పాదయాత్రకు లభించిన స్పందనను చూసైనా ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత: శశిధర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల కష్టాలు పట్టడం లేదని విమర్శించారు.నందగోకుల్, నస్కల్, చెల్మెడ ప్రాంతాల ప్రజలు రహదారి దుస్థితితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా విద్యార్థులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారని తెలిపారు. రహదారి పరిస్థితి కారణంగా ప్రజా రవాణా కూడా ప్రభావితమైందన్నారు.వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ప్రజల కష్టాలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో ప్రభుత్వం స్పందించి పనులు ప్రారంభించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు.

ఈ పాదయాత్రలో మాజీ మార్కెట్ కమిటీ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్. బిఆర్ఎస్ పార్టీ చిన్న శంకరంపేట్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి రాజు లావణ్య రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్ మాజీ సర్పంచ్ రంగారావు విష్ణువర్ధన్ రెడ్డి యువ న్యాయవాది జీవన్ రావు వివిధ మండల పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కార్యాచరణకు శ్రీకారం



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు నేతృత్వంలో ఎమ్మెల్యేల సమావేశం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై సమరభేరిలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పార్టీ శ్రేణులు కార్యాచరణకు సిద్ధమవుతున్నారు ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో శనివారం నాడు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ మంత్రి మల్లారెడ్డి,ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు,కేపీ వివేకానంద గౌడ్, మార్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి లతో పాటుగా ముఖ్యనాయకులు హాజరయ్యారు.జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పరిస్థితి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై సమావేశంలో నాయకులు విస్తృతంగా చర్చించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, అభివృద్ధి పనుల్లో జాప్యం, సంక్షేమ పథకాల అమలులో నెలకొన్న ఇబ్బందులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లేలా సమరభేరి మోగించాలని ఈ సమావేశంలో నాయకులు నిర్ణయించారు.ప్రభుత్వ వైఫల్యాలను కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిపై ప్రభుత్వాన్ని నిలదీసేలా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముమ్మర కార్యక్రమాలను చేపట్టాలని ఈ సమావేశం నిర్ణయించింది ముఖ్యంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 22ఏ సమస్య,అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, సంక్షేమ పథకాలు తదితర స్థానిక సమస్యలపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా నాయకులు నిర్ణయించారు.1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏం దక్కింది ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎన్ని కొనసాగిస్తున్నారు అనే అంశాలను ప్రజల ముందుంచి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సమరభేరికి సిద్ధం కావాలని జిల్లా సమావేశంలో నాయకులు నిర్ణయించారు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రి హరీష్ రావు ల నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రశ్నిస్తుందని జిల్లా నాయకత్వం స్పష్టం చేసింది

# అకారణంగా ఓట్లను తొలగించే కుట్రను మానుకోవాలి...

- పట్టణ బిఆర్ఎస్ పార్టీ డిమాండ్.





**ఆగస్టు 29 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 27వ వార్డు 85వ బూత్ లో ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితాలో సుమారుగా 421 ఓటర్ల పేర్లు తప్పుగా నమోదైనవని బిఎల్ఓ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ నోటీసులో ఉన్న పేర్లను పునః పరిశీలన చేసి ఓటర్ల పేర్లను యధావిధిగా ఓటరు లిస్ట్ లో చేర్చాలని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ నాయకులు ఎండీ నాజిమ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ అకారణం గా భువనగిరి మున్సి పాలిటీ పరిధిలోని 27వ వార్డులో మొత్తం ఓటర్లు 1076 ఉన్నాయని అందులో ప్రస్తుతం ఎస్ఐఆర్ పేరిట ఓటర్ల జాబితాలో సుమారుగా 421 మంది ఓటర్ల పేర్లు వారి కుటుంబ సభ్యుల పేర్లు తప్పుగా నమోదు అయ్యాయని అక్కడి అంగన్వాడీ టీచర్ బిఎల్ఓ నోటీసులు ఇచ్చారని , ఓటర్లు నోటీసులకు భయపడి భయందోళనకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి ఓటర్ల పేర్లను పునఃపరిశీలన చేసేందుకు తహసీల్దార్ సిబ్బందిని పంపించి 27వ వార్డులో సర్ పేరుతో నోటీసులు అందజేసిన ఓటర్లను బేషరతుగా తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఒక్క ఓటు కూడ మిస్ అయిన బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు ఖాజా అజీమోద్దీన్ , ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ నాజిమా సలావొద్దీన్ , మైనారిటీ నాయకులు ఎండీ కాజమ్ అజీజ్ , రవుఫ్ కబీర్ ఫహీం , కమాల్ , ఇమ్రాన్ , అఖిల్ జీశాన్ , ముస్తఫా , సోహెల్ , ఆశీర్ , ముబషీర్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాలాయాల్లో నేపాల్ రస్వ జిల్లాలో ఫ్లాష్ ఫ్లడ్ ఊహించని విధ్వంసం

- 321 మంది భారతీయులు గల్లంతు
- దూలిమిట్ట మండల సీపీఐ కార్యదర్శి వలబోజు నర్సింహచారి



**మద్దూరు ఆగస్టు29, ప్రజా వాణి,**నేపాల్ లో వరద ఉద్రిక్తతకు మనుషులు పాడి పశువులు జీవరాసులు ఇల్లులు డబ్బు బంగారం అన్నీ రోడ్లు బ్రిడ్జిలు అన్నీ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయని దూలిమిట్ట మండల సీపీఐ దూలిమిట్ట మండల కార్యదర్శి వలబోజు నర్సింహచారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులో మన భారతీయులు కూడా 321 మంది గల్లంతు అయ్యారు, చాల మంది ప్రజల జాడ ప్రభుత్వం జేయాలన్నారు.నేపాల్ లో అత్యంత నిమిషాల్లో అక్కడున్న దేశ ప్రజలకు ప్రభుత్వం సమాచారం ఇవ్వలేక ప్రజలు కోలుకోలేని నష్టపోయారని అన్నారు.దానికి బాధ్యత అక్కడున్న ప్రజలకు నష్టపరిహారం తీసుకురాలేరని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడున్న మన భారతీయులు మన దేశానికి తీసుకువచ్చే బాధ్యత ప్రధాన మంత్రి నేపాల్ కు వెళ్లిన మన భారతీయులు మరణించిన వారికి కుటుంబాలకు మన దేశ ప్రధాని ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు.ఉద్యోగం, డబ్బు,ఇల్లు గాని ఇవ్వాలని డిమాండ్ చేశారు.నేపాల్ కు మన భారతదేశం నుండి సహాయ చర్యలు అందించాలని డిమాండ్ చేశారు.

# నాలుగు దశాబ్దాల సేవకు ఘన సత్కారం

- ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం.. వెంకటేష్ సేవలు చిరస్మరణీయం





**మన ప్రజావాణి చౌడేపల్లి:** విజయవాడ లోని ప్రభుత్వ ముద్రణాలయంలో సుమారు 40 సంవత్సరాల పాటు అసిస్టెంట్ మిషన్‌మాన్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన తోటి వెంకటేష్‌ను స్వగ్రామమైన చౌడేపల్లి మండలంలో ఘనంగా సన్మానించారు. స్థానిక అంబేద్కర్ భవనంలో సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేష్‌ను శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల పాటు ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడమే కాకుండా, తన స్వగ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలిచిన వ్యక్తి వెంకటేష్ అని కొనియాడారు. చౌడేపల్లి ప్రాంతం నుంచి విజయవాడకు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారికి ఆయన ఆత్మీయంగా స్వాగతం పలికి, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సహాయ సహకారాలు అందించేవారని తెలిపారు.విజయవాడకు వెళ్లిన చౌడేపల్లి ప్రాంత ప్రజలకు తన సొంత ఖర్చులతో భోజన సదుపాయం కల్పించడంతో పాటు, తాత్కాలికంగా ఉండేందుకు అవసరమైన ఖర్చులను సైతం స్వయంగా భరించేవారని గుర్తుచేశారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు మానవత్వాన్ని మరచిపోకుండా అవసరమైన వారికి అండగా నిలవడం వెంకటేష్ ప్రత్యేకతగా పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సామాజిక సమానత్వం, సేవా భావంతో ముందుకు సాగిన వెంకటేష్ జీవితం యువతకు ఆదర్శప్రాయమని నాయకులు అన్నారు. ఉద్యోగం నుంచి విరమణ పొందినప్పటికీ ప్రజలకు అందించిన సేవలు, ఆప్యాయత, సహాయస్ఫూర్తి ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తనను సన్మానించిన సంఘం నాయకులు, మిత్రులు, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, అభిమానులు పాల్గొని వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో సిక్కులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

- తెలంగాణ రాష్ట్ర సిక్కుల ప్రధాన కార్యదర్శి సర్దార్ రంజిత్ సింగ్ వినతి.



**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట ఆగస్టు 29:::-** కాంగ్రెస్ పార్టీలో సిక్కులకు సముచిత ప్రాధాన్యత కల్పించడంతో పాటు, సంక్షేమ పథకాల్లో తగిన భాగస్వామ్యం కల్పించాలని లక్షెట్టిపేట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సిక్కుల ప్రధాన కార్యదర్శి సర్దార్ రంజిత్ సింగ్ కోరారు. శనివారం హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏఐసీసీ పరిపాలనా ఇన్‌ఛార్జ్, కాంగ్రెస్ అధ్యక్షుల కార్యాలయ సమన్వయకర్త, సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితులు శ్రీ గుర్‌దీప్ సింగ్ సప్పల్ గారి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసామన్నారు.?ఈ సందర్భంగా రాష్ట్రంలో సిక్కు వర్గాలు ఎదుర్కొంటున్న వివిధ అంశాలను నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. కాంగ్రెస్ పార్టీలో సిక్కులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిక్కుల అభ్యర్థనపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు సర్దార్ రంజిత్ సింగ్ తెలిపారు.

# 22ఏ నిషేధిత జాబితా నుంచి పట్టా భూములను తొలగించాలి

- 31న సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా



**ప్రజావాణి-నంగునూరు- ఆగస్టు 29:** రైతుల పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 31న సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు చౌడు చెర్ల వెంకట్రాంరెడ్డి తెలిపారు. శనివారం నంగునూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉదయం 10 గంటలకు జరిగే ఈ ధర్నాకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, ఎంపీలు మాధవనేని రఘునందన్‌రావు, ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. 22ఏ జాబితా కారణంగా నష్టపోతున్న రైతుల తరఫున బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. నంగునూరు మండలం నుంచి రైతులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి గుండ్ల జనార్ధన్, తొడుకునూరి వెంకటేశం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రజనీకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి యాజమళ్లు, మండల ప్రధాన కార్యదర్శి బండి సతీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, సతీష్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, వస్తాదుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు అరికట్టాలి

- సింగరేణి క్వార్టర్లలో విద్యుత్ భద్రతపై సీఐటీయూ డిమాండ్.
- బాధిత క్వార్టర్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టిన యాజమాన్యానికి అభినందనలు.





**గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 29**సింగరేణి క్వార్టర్లలో షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ భద్రతా చర్యలు చేపట్టాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ డిమాండ్ చేసింది.ఆర్జీ టూ ఏరియా జీడీకే 8వ ఇంక్లైన్ కాలనీలోని టి టూ 1255 క్వార్టర్‌లో శు క్రవారం రాత్రి 9.30 గంటల సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది.ఈ ఘటనలో ఫ్రిజ్, గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు దగ్ధమై భారీగా ఆస్తినష్టం జరిగింది.కుటుంబ సభ్యులు ఊరికి వెళ్లడంతో ప్రాణనష్టం తప్పింది.సమాచారం అందుకున్న వెంటనే సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.కాలనీలోని పలు క్వార్టర్లలో సరైన ఎర్తింగ్ లేకపోవడంతోపాటు అర్సిసిబి,ఎంసీబీ వంటి రక్షణ వ్యవస్థలు అందుబాటులో లేకపోవడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కాలనీలోని అన్ని క్వార్టర్లలో విద్యుత్ వైరింగ్,ఎర్తింగ్, ట్రిప్పింగ్ వ్యవస్థలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి లోపాలను తక్షణమే సరిచేయాలని యాజమాన్యాన్ని కోరారు.

తక్షణ స్పందనకు ధన్యవాదాలు....

ప్రమాదం జరిగిన వెంటనే మైన్ రెస్క్యూ స్టేషన్‌కు చెందిన బృందం ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకుంది.దీంతో ప్రమాద తీవ్రత మరింత పెరగకుండా నివారించగలిగారు. సీఐటీయూ నాయకత్వం ఘటనను జనరల్ మేనేజర్,డీజీఎం సివిల్,పర్సనల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. అధికారులు సానుకూలంగా స్పందించి టెండర్ల పేరుతో జాప్యం చేయకుండా ఫాస్ట్‌ట్రాక్ విధానంలో అదే రోజున బాధిత క్వార్టర్ మరమ్మతు పనులను ప్రారంభించారు.కార్మిక కుటుంబ సమస్యపై తక్షణమే స్పందించి మరమ్మతులు ప్రారంభించిన జనరల్ మేనేజర్,డీజీఎం, సంబంధిత సివిల్, ఎలక్ట్రికల్ అధికారులకు సీఐటీయూ,కాలనీవాసుల తరఫున నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్‌కుమార్,వైస్ ప్రెసిడెంట్ సోమరాపు వెంకన్న,నాయకులు శివకుమార్,శ్రావణ్, సుమన్,మల్లేశం,నరేష్, తిరుపతితోపాటు స్థానిక కార్మికులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయ ప్రదం చేయండి...

- యువజన ప్రదర్శనకు- బహిరంగ సభకు తరలిరండి.
- భువనగిరిలో రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




**ఆగస్టు 29 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** సెప్టెంబర్ 8,9,10 తేదీ లలో యాదగిరిగుట్టలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) యువజన ప్రదర్శన బహిరంగ సభ , రాష్ట్ర 3వ మహా సభలను జయప్రదం చేయండి. అఖిల భారత యువజన సమాఖ్య 'ఏఐవైఎఫ్' రాష్ట్ర 3వ మహాసభలను జయ ప్రదం చేయాలని కోరుతూ భువనగిరిలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేర బోయిన మహేందర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడం లో యువత పాత్ర ప్రధాన మైనదని యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తిని లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను పాలుకొల్ప డానికి అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని సమగ్ర యువజన విధానం కోసం విద్యా వైద్య వ్యాపారాన్ని అరికట్టాలని అవినీతికి వ్యతిరేకంగా యువత పోరాటం చేయాల న్నారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువత ఆందోళన నిరూ పించిందన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలనీ , సెప్టెంబర్ 8 , 9 , 10 తేదీ లలో విద్యా వైద్యం ప్రైవేటీ కరణకు వ్యతి రేకంగా జరిగే యువజన ప్రదర్శన బహిరంగ సభను , రాష్ట్ర 3వ మహాసభలను జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ , జిల్లా కోశాధికారి సామల శోభన్ బాబు , సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ , ఏఐవైఎఫ్ నాయకులు వడ్ల ఆకాష్ , జానా చింటూ , గీస సాయి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 3న KTR గారి పర్యటనను విజయవంతం చేయాలి

- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే KTR పర్యటన -- మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 29 మిర్యాలగూడ, ఆగస్టు29:**వచ్చే నెల సెప్టెంబర్ 3న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (KTR) మిర్యాలగూడ పర్యటన నేపథ్యంలో ఈరోజు మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలోని దీ=నా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు , తిప్పన విజయసింహ రెడ్డి పాల్గొని ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 3న (KTR) మిర్యాలగూడకు రావడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకురావడమేనని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, వ్యవసాయానికి అవసరమైన సమయంలో నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.అలాగే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, ప్రభుత్వ తీరును ప్రజల సమక్షంలో ఎండగట్టేందుకే KTR పర్యటన జరుగుతోందని పేర్కొన్నారు.KTR పర్యటనను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, యువత, మహిళలు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 3న మిర్యాలగూడలో జరిగే KTR పర్యటనను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా కదిలి విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో అల్లుబెల్లి అమరేందర్ రెడ్డి,చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,నల్లమోతు సిద్ధార్థ, దుర్గంపూడి నారాయణ రెడ్డి,ఎండి.యూసుఫ్,ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, అన్నబీమోజు నాగార్జున చారి,ఎండి.ఇలియాస్ ఖాన్,ఎండి.మగ్దూం పాషా,పెద్ది శ్రీనివాస్ గౌడ్, మట్టపల్లి సైదులు యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,పాలుట్ల బాబయ్య,ధనావత్ బాలాజీ నాయక్,కుర్రా సేవ్యా నాయక్,అంగోతు హతిరాం నాయక్,నిమ్మల నవీన్ రెడ్డి,చౌగాని బిక్షం గౌడ్,అమరావతి సైదులు,ఖాజా మొహినుద్దిన్,కొత్త మరేడ్డి,పేరాల కృపాకర్ రావు, పెండ్యాల పద్మ,షహనాజ్ బేగం,కోదాటి రమా,ధూళిపాళ కళావతి,నంద్యాల శ్రీరాం రెడ్డి,బంటు శ్రీనివాస్,ఆయిల వెంకన్న,ధీరావత్ పాచు నాయక్, ఎండి.షోయబ్,వాజీద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు,వివిధ విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**శాలిగౌరారం ఆగస్టు 29( మన ప్రజావాణి)**రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరిస్తుందని బిజెపి జిల్లా నాయకుడు జమ్ము రమేష్ అన్నారు.శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్ము రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా మారింది.ఈ ప్రభుత్వంలో ఒకపక్క కరువు తాండవిస్తుంటే రైతుల సబ్సిడీలను ఎత్తివేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ లో బీసీలకు 90% సబ్సిడీ ఉండేది దాన్ని 80% సబ్సిడీగా తగ్గించారు. ఎస్సీ రైతులకు 100% గా ఉన్న సబ్సిడీని 90 రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు పంట క్రాపులు రైతు భరోసా ఎగనామ పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ గతంలో ఒక పేద రైతు కొంచెం భూమి కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ ఫీజు ఒక వంతు ఉంటే మూడు వంతులుగా పెంచారు.సామాన్య రైతు భూమి కొనుగోలు చేసే పరిస్థితి లేదు గతంలో ఇంటి కరెంటు మీటరు మంజూరు 1200 కు పైచిలుగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 5 వేలకు పైగా పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది గతంలో వ్యవసాయ కరెంటు మంజూరుకు 5600 ఉండేది ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పదివేల పైగా డబల్ రేట్ పెంచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు.సామాన్య రైతుకు భారంగా పెంచారు. ఈ ప్రభుత్వం ఏమైనా ఫోటోలకు ఫోజులు తప్ప ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదు,ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం డ్రిప్స్ ఇరిగేషన్ సిస్టం బీసీలకు 90% గా, ఎస్సీలకు 100% సబ్సిడీలు గతంలో మాదిరిగానే ఉండాలని కరెంటు మంజూరు గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగానే రేటు తగ్గించాలని బిజెపి జిల్లా నాయకులు జమ్మూ రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోడ రాజు, అయితే గోని గణేష్, రాచకొండ సందీప్, ఉడుగు రమేష్,రాచమల్ల శ్రీనివాస్, చిప్పలపల్లి అంజయ్య,కర్నాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం ,
ఆగస్టు 30, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# సెప్టెంబర్ 9న చలో వరంగల్ ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేద్దాం..

- వివక్ష లేని సమాజాన్ని నిర్మిద్దాం..
- సిద్దిపేట జిల్లా ఇంచార్జి
- మంద కుమార్ మాదిగ





**మద్దూరు ఆగస్టు29, ప్రజా వాణి,**ఎమ్మార్పీఎస్ మద్దూరు మండల ఇంచార్జి పాకాల ఇసాక్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మద్దూరు దుల్మిట్ట మండల కమిటి ఎన్నిక సమావేశం మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ,మరియు సిద్దిపేట జిల్లా కో-ఇంచార్జి మల్లిగారి యాదగిరి మాదిగ ముక్కపల్లి రాజు మాదిగ ఎంఆర్పీఎస్ జిల్లా కన్వీనర్ హాజరు అయ్యారు.
ఎమ్మార్పీఎస్,మద్దూరు మండలం కమిటి ఎన్నిక చేశారు..
అధ్యక్షులుగా పాకాల ఇసాక్ మాదిగ
అధికార ప్రతినిధిగా ఇప్పల మల్లేశంమాదిగ
ప్రధాన కార్యదర్శిగా చిలుక సతీష్ మాదిగ
ఉపాధ్యేక్షులుగా చిలుక బాబు మాదిగ
ఏం ఎస్ పి మండల కమిటీ
అధ్యక్షులు :గాదెపాక కుమార్ మాదిగ
అధికార ప్రతినిధిగా ఎర్ర రాములు మాదిగ
దుల్మిట్ట మండలం ఎంఆర్పీఎస్ కమిటీ
అధ్యక్షులుగా నల్ల రాజేష్ మాదిగ
అధికార ప్రతినిధిగా గుండె రాజు మాదిగ
ప్రధాన కార్యదర్శిగా మొంగి బాలరాజు మాదిగలను నియమించారు.అనంతరం ఈ సమావేశన్ని ఉద్దేశించి సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ ఫలాలు అందుకోవాలి సూచించారు,మాదిగ జాతి అన్ని రంగాల్లో ముందుకు తేవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ 32సం" రాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు ఎమ్మార్పీఎస్ లక్ష్యం అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమేనని అన్నారు మాదిగ జాతి హక్కులు కోసం ఆత్మ గౌరం కోసం,శ్రమిస్తున్నారన్నారు.ఆయన ఉద్యమానికి మద్దతుగా మద్దూరు,దుల్మిట్ట మండలం నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు...అలాగే సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గానికి నియామక పత్రాన్ని అందించారు..మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు మండల వ్యాప్తంగా అన్ని వర్గాలకు అండగా ఉండాలని కమిటి సభ్యులకు సూచించారు..ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు సుందరగిరి భాస్కర్ మాదిగ,మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం, గడిపే మౌనిక అనిల్ కుమార్, దాసారం బాలకృష్ణ,మాజీ సర్పంచులు జిడికంటి సుదర్శన్,మాజీ ఉప సర్పంచ్ మల్లారపు రాజు, వేల్పుల రమేష్, నాయకులు నాగులపల్లి కుమార్, మద్దూరు మండలం దుల్మిట్ట మండల ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లక్షెట్టిపేట కేంద్రంగా జనసేన బలోపేతానికి కార్యాచరణ





**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట ఆగస్టు 29::** జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజలకు చేరువ చేసే దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగనున్నట్లు జనసేన కోఆర్డినేటర్ డాక్టర్ చుంచు రాజ్ కిరణ్ తెలిపారు.దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ ప్రాంతాలకు చెందిన జనసైనికులతో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తల భాగస్వామ్యం, స్థానిక సమస్యలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని పెద్దపల్లి మరియు అదిలాబాద్ కోఆర్డినేటర్ రాజ్ కిరణ్ పిలుపునిచ్చారు.ఇకపై లక్షెట్టిపేటను కేంద్రంగా చేసుకుని జనసేన పార్టీని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, స్థానిక రాజకీయాల్లో పార్టీకి బలమైన స్థానం కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, పార్టీ అభివృద్ధికి అవసరమైన పూర్తి బాధ్యతను తాను తీసుకుంటానని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు రక్షిత్ వర్మ మాట్లాడుతూ, లక్షెట్టిపేట కేంద్రంగా రాబోయే రోజుల్లో రాజకీయ సమీకరణాల్లో గణనీయమైన మార్పు చోటుచేసుకోనుందని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు అండగా నిలిచి, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో చింతల రంజిత్, బియ్యాల దినేష్ వర్మ, రాచర్ల రాకేష్, కొత్తపల్లి సాయి, ఆవునూరు కిరణ్, మహమ్మద్ సమీర్, సుద్దాల సూర్య, కిషోర్, వెంకటేష్, సిద్దు, వినోద్, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్రం లో.. 'BC,SC,ST-JAC ' ఉద్యమ పుట్టుకే...

- డాక్టర్ విశారదన్ మహారాజు







**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 29**
ఒక సామాజిక విప్లవం, సామాజిక న్యాయం, రాజ్యాధికార చైతన్యం..!
డాక్టర్ విశారదన్ మహారాజు మాట్లాడుతూ..
ప్రియమైన తెలంగాణ ప్రజలారా..! బుద్ధుడు, అశోకుడు, సంత్ రవిదాస్, సంత్ కబీర్ దాస్, శివాజీ మహారాజ్,మహాత్మ జ్యోతిరావు పూలే, సాహూ మహారాజ్, డా. అంబేద్కర్, కాన్షీరాం ల ఆశయ దీపాన్ని, వారి ఆలోచనల రథాన్ని తెలంగాణ లో వెలిగించడానికి, ముందుకు నడిపించడానికి జన్మించిందే దీజ, ౹ాజ, ౹ా-జీ౹ాజ అని పునరుద్ఘాటిస్తున్నాం. మన తెలంగాణ ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ ల, సర్వాయి పాపన్న గౌడ్ ల, పండగ సాయన్నల, కొండా లక్ష్మణ్ బాపూజీ ల, ఆత్మగౌరవ జెండాని వారి రాజ్యాధికార అజెండాని తెలంగాణలో పునర్ నిర్మించడానికే దీజ, ౹ాజ, ౹ా-జీ౹ాజ పుట్టిందని మరొక్కమారు సగర్వంగా చాటుతున్నాం. దాదాపుగా 80 ఏళ్ల నుండి... మిర్యాల గూడ అగ్రకుల నాయకుల మాయ మాటల వల్ల... మన పౌరుషం, మన కోపం, మన ప్రేమ,మన కత్తి పదును అన్నీ దారి తప్పాయి. దీనివల్ల మనకు ఎవరు శత్రువో ఎవరు మిత్రుడో గుర్తు పట్టలేక అంధకారం లోకి మన బీసీ, ఎస్సీ, ఎస్టీలు నెట్టివేయబడ్డారు. అందుకని మన శత్రువు వర్గం ఐన అగ్రకుల భూస్వామ్య, పెట్టుబడిదారులు మనకు మిత్రులుగా కనిపిస్తున్నారు. అంటే మళ్ళీ ఈసారి కూడా శత్రువు తప్పించుకున్నాడు..! ఆనాటి రైతాంగ సాయుధ పోరాటం నుండి కమ్యూనిస్టు, నక్సలైట్ ఉద్యమం, మొన్నటి తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు శత్రువర్గం అదృశ్యం అవుతూనే ఉంది. ఈ అగ్రకుల భూస్వామ్య మేధావులు ఆడిన అతిక్రూరమైన ఆటలో మన బీసీ, ఎస్సీ, ఎస్టీలు బలిపశువులయ్యారు. తద్వారా పూలే, అంబేద్కర్, కానీరాం ల సామాజిక- న్యాయ- రాజ్యాధికార పయనం, దాని పని విధానంలోకి మన ప్రజలు నడవ లేదు, విముక్తి పొందలేదు. ఈ అగ్రకుల కుట్రలకు బలైపోయిన 4 కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ లను బయటకు తీసి నడిపించడాని కై గత సంవత్సరం.. 2025 మార్చి 31 న BC, SC, ST-JAC ఆవిర్భావం జరిగింది. నాటి నుండి నేటి వరకు ఒక సంవత్సరం 5 నెలలు గా తెలంగాణ అంతటా మా భూమి రథయాత్ర రణం ద్వారా.. సామాజిక న్యాయ సమర భేరి, రాజ్యాధికార చైతన్యం, మరియు మన అణగారిన వర్గాలపై జరిగిన దాడులకు ప్రతి ఘటనగా భారీ ఉద్యమాలు, ప్రజా పోరాటాలతో... రాష్ట్రమంతటా ఒక సంచలనంగా పని జరిగింది, పేదల భూములను ప్రభుత్వమే కొల్ల గొడుతుంటే.. ఆ భూమి కోసం మహా యుద్ధమే జరిగింది, (ఖమ్మం వెలుగుమట్ల, పరిగి, వికారాబాద్ నాదరుల్ భూముల విషయంలో) ఒక్కటేమిటి ప్రజల కోసం ఈ మొత్తం గడిచిన సంవత్సరం అంతా భారీ ఉద్యమాలు నడిచాయి, కొంత మేరకు ఫలితాలు కూడా సాధించాం. ఇంత పెద్ద పనిని స్మరించుకుంటూ, భవిష్యత్తులో సాధించాల్సిన, నిర్మించాల్సిన పోరాటాలను మాట్లాడుకోవడానికి... ఇంత గొప్ప ఉద్యమాన్ని మన మిర్యాలగూడ నియోజక వర్గంలో ఆవిర్భావం చేసుకుంటున్నామని మీకు సగర్వంగా తెలియచేస్తున్నాం.
నాడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి అగ్రకులాలు ఏకమై జీ౹ాజ నీ స్థాపించి రాష్ట్రాన్ని సాధించుకున్నప్పుడు..! ఇప్పుడు ..అదే తెలంగాణలో మన 90% బీసీ ఎస్సీ ఎస్టీ బలగమంతా జీ౹ాజ గా ఒక్కటై తెలంగాణాలో మన రాజ్యాన్ని స్థాపిద్దాం.
ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, ఉపాధ్యక్షులు రాసాల వినోద్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కమల్ రెడపాక డాక్టర్.రాజు,చిరుమర్రి కృష్ణయ్య, అంజయ్య, తమ్ముడబోయిన అర్జున్, , తరి ఎల్లయ్య ,నీలకంఠ నాయక్ , వెంకటేష్ , లక్ష్మణ్ , , మాసరి కళ్యాణ్, మల్లికార్జున్, రాము, దేవేందర్, నగేష్, శివ తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి లేబర్ సెల్ కన్వీనర్ గా దాసరి మహేష్ యాదవ్





**మేడిపల్లి ఆగస్టు 29 (మన ప్రజావాణి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లేబర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాస్ చేతుల మీదుగా దాసరి మహేష్ యాదవ్ ను మేడ్చల్ రూరల్ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ గా నియమించి నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా దాసరి మహేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇచ్చిన జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ ఆదేశించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొనె శ్రీనివాస్, రాష్ట్ర సీనియర్ నాయకులు ఏనుగు లక్ష్మయ్య,ఎండోమెంట్ కన్వీనర్ ఆదిమూలం కరుణాకర్,డివిజన్ అధ్యక్షుడు తలారి రవి యాదవ్,సీనియర్ నాయకులు వేమునూరు మురళీధర్,ఎస్ఎం ప్రగతి, భానుకుంట వేణుగోపాల్, గొల్లపూడి శ్రీనివాస్, తూప్పత్ ఆనంద్, లీలావతి,ఆదిమూలం రమాదేవి,రాజా కుమారి, బొడ్డు సంధ్య,కాంత రెడ్డి, బజ్జూరి శ్రీనివాస్,చంచల శివకుమార్,ఆర్ వేణుగోపాల్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ ధర్మపురి అరవింద్,నరేందర్ రెడ్డి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఉన్నత శిఖరాలకు... బీర్కూర్‌లో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

- జాతీయ క్రీడాకారిణి సుప్రియ రాథోడ్‌కు ఘన సన్మానం.. విజేతలకు బహుమతుల ప్రదానం







**బీర్కూర్, ఆగస్టు 29 :** హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల కళాశాల పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. మేరా యువ భారత్, సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించి క్రీడా స్ఫూర్తిని పెంపొందించారు.ఈ సందర్భంగా వాలీబాల్ క్రీడల్లో 16 సార్లు జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన జాతీయ క్రీడాకారిణి సుప్రియ రాథోడ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం సుప్రియ రాథోడ్ మాట్లాడుతూ, తాను క్రీడలు ఆడుతూనే ఉన్నత విద్యలోనూ రాణించానని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. తన అక్క ప్రియాంక రాథోడ్ కూడా వాలీబాల్ క్రీడలో 14 సార్లు జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి, స్పోర్ట్స్ కోటా ద్వారా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారని తెలిపారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని, భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని ఆమె పేర్కొన్నారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, షటిల్, టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వివిధ విభాగాల్లో విజయం సాధించిన క్రీడాకారులకు జాతీయ క్రీడాకారిణి సుప్రియ రాథోడ్ చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపిచంద్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సునిల్ రాథోడ్ మాట్లాడుతూ మై భారత్ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి యువతకు క్రీడా స్ఫూర్తిని వెలికితీయడానికి వేదిక అవుతుంది మేర యువ భారత్. యువతకు సామాజిక సేవ,యువశక్తిని వెలికి తీయడానికి కీలక పాత్రపోషిస్తుంది
ప్రతిభకు జన్మస్థలం ఉండదు... కలలకు సరిహద్దులు ఉండవు... కష్టపడే వారికి విజయం దూరం కాదు అన్నారు.
ఈ కార్యక్రమంలో పి ఈ టి గోపాల్ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని వారు పేర్కొన్నారు.
జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపగా, జాతీయ క్రీడాకారిణుల విజయగాథలు వారికి స్ఫూర్తినిచ్చాయి.

# త్రిబుల్ ఆర్ భూసేకరణలో మెదక్ జిల్లా రెవిన్యూ నేషనల్ హైవే, సమన్వయం బేస్ ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి, గంగాధర్





**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. ఆగస్టు 29.** భూసేకరణ పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షల ద్వారా పటిష్ట చర్యలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులతో త్రిబుల్ ఆర్ భూ సేకరణ పై కలెక్టరేట్లో సమీక్ష త్రిబుల్ ఆర్ భూ సేకరణ ప్రక్రియలో మెదక్ జిల్లా అధికారుల సమన్వయం మరువలేనిదని ఆర్ అండ్ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్ ఐఏఎస్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, నేషనల్ హైవే, రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ముందుగా భూసేకరణ పురోగతిపై నర్సాపూర్ తూప్రాన్ ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు.ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీజనల్ రింగ్ రోడ్ (RRR) ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై ప్రభుత్వం ఆదేశాల మేరకు భూ సేకరణ పై జిల్లాల వారీగా రివ్యూ నిర్వహించి మెదక్ జిల్లాకు రావడం జరిగిందని. మిగతా జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లా జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో భూ సేకరణలో ఉత్తమ ప్రతిభలో ఉందన్నారు. అవార్డు పాసైన భూములను భూమి రాసి పోర్టల్ లో నమోదు చేయడం, రైతులకు. పేమెంట్ అందేలాచర్యలు తీసుకోవడం విషయాలపై చర్చించడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ భూసేకరణలో మెదక్ జిల్లాలో పూర్తి పారదర్శకత జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు.. అవార్డు పాసైన వాటికి వెంటనే డబ్బులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తి చేయడం ద్వారా రింగ్ రోడ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తవుతాయని , తెలిపారుఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ ,భూ సేకరణ కన్సల్టెంట్ సుందర్ అద్నాన్ , నేషనల్ హైవే పిడి మాధవి, నేషనల్ అవే మేనేజర్ రాహుల్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, తూప్రాన్ ఆర్డీవో బావయ్య, కలెక్టరేట్ సూపరిండెంట్ గఫర్ ,మండల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## సెప్టెంబర్ 3న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ...!



● డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు రెండు నెలల కాలానికి (జాయిన్ అయిన తేదీ నుండి) తాత్కాలిక ప్రాతిపదికన అందించేందుకు సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు వాక్-ఇన్- ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ఒకరిని ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్ ఓబీ జీ వై ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. వాక్-ఇన్- ఇంటర్వ్యూ సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మం లోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ F-2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధృవపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్-ఇన్- ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు https://khammam.telangana.gov.in ను సందర్శించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## 92వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఈనెల 30 నుండి ఆయుధ చండి అతి రుద్ర యాగం

● వనపర్తి జిల్లా కేంద్రంలోని హిందూ బంధువులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి

● శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి





**మన సమగ్రా ప్రజావాణి వనపర్తి జిల్లా :**ఈనెల 30 నుండి అక్టోబర్ 13 వరకు పెబ్బేరు రోడ్డు లోని పాల కేంద్రము ప్రక్కన పక్కన శ్రీకృష్ణ కాలచక్రం ఆధ్వర్యంలో 92వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు జరుగుచున్నవి. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఏర్పాట్లను పరిశీలించారు.కంసచాణూరమర్ధనమ్ దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ విష్ణుపంచాయతనం అయుత చండి " అతిరుద్రం,శ్రీసీతారామ సామ్రాజ్య పట్టాభిషేకశీ చతుర్వేద పూర్వక మహాగణపతి, మహాసార, సుదర్శన, లక్ష్మీ నారాయణ సహిత శ్రీమద్భాగవత,92 వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవము శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి ఆధ్వర్యంలో జరుగుచున్న ఈ కార్యక్రమం మహోత్సవానికి హిందూ బంధువులు అందరూ వచ్చి పాల్గొని తరించాలని పిలుపునిచ్చారు కార్యక్రమం స్థలం వనపర్తి జిల్లా కేంద్రం మర్రి కుంట పాలకేంద్రం పక్కన

## ప్రధానోపాధ్యాయులు జయశ్రీ సుదీర్ఘ సేవలకు పదవి విరమణ వీడ్కోలు

● శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినా ఏం ఈ ఓ వరదరాజు,సర్పంచ్ శ్రీనివాస్






**మద్దూరు ఆగస్టు 29, ప్రజా వాణీ,:** మండలంలోని రేబర్తి పాఠశాలలో ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలిగా సేవలందించిన సందిరి జయశ్రీ పదవీ విరమణ సందర్భంగా ఏం పి పి ఎస్ రేబర్తి పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కే.శ్రీనివాస్ అధ్యక్షతన జరగగా,మండల విద్యాశాఖాధికారి జి.వరదరాజు ముఖ్య అతిథిగా హాజరై జయశ్రీ సుదీర్ఘ ఉపాధ్యాయ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జయశ్రీని ఘనంగా సన్మానించి,పదవీ విరమణ అనంతరం ఆమె జీవితం ఆయురారోగ్యాల తో,ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులుకోరారు.ఆడే విధంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల పట్ల ప్రేమ, విధుల పట్ల అంకితభావం,పాఠశాల అభివృద్ధి పట్ల నిబద్ధతతో జయశ్రీ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరటి శ్రీనివాస్,కే. శ్రీనివాస్ రెడ్డి, జె.సంపత్, వై.రవి, బి. చంద్రభాను, సర్వర్,ఏం. భాస్కర్, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొని జయశ్రీకి ఆత్మీయ వీడ్కోలు పలికారు."ఉద్యోగానికి మాత్రమే విరమణ.. విద్యార్థుల హృదయాల్లో నిలిచిన జ్ఞాపకాలకు ఎప్పటికీ విరమణ ఉండదు"అంటూ ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## షాలేము బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె





**దమ్మపేట,ప్రజావాణి న్యూస్, ఆగష్టు 29:**అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామం నందు సీయోను ప్రార్థనా మందిరంలో షాలేము బహుజన మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన నెలవారీ సమావేశానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు పాస్టర్ కాకా రమేష్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ సమాజంలో శాంతి సేవా భావం సోదరభావం పెంపొందించడంలో పాస్టర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంతో పాటు సామాజిక సేవలోనూ పాస్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.అనంతరం సంఘంలో గౌరవ సలహాదారుగా కొనసాగుతున్న నిరీక్షణ రావు ఆర్థిక ప్రోత్సాహంతో మండల పరిధిలోని పాస్టర్లకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా నూతన వస్త్రాలు హెల్మెట్లు ఐడీ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల షాలేము బహుజన కమిటీ పాస్టర్లు స్థానిక అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, హైకోర్టు అడ్వకేట్ పెనుబల్లి రమేష్ బాబు, సంఘ పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శిరసు వంచి నమస్కారాలు

● రోడ్డు పూర్తయ్యే వరకు ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తాం

● మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మా దేవేందర్‌రెడ్డి





**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి ఆగస్టు 29.**నందగోకుల్--చెల్మెడ కమాన్ రహదారి కోసం చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాదయాత్రకు భారీగా తరలివచ్చి మద్దతు తెలిపిన ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలకు, రైతులకు, మహిళలకు, యువతకు, విద్యార్థులకు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రజల సమస్య కోసం నిర్వహించిన పాదయాత్రకు ఇంతటి భారీ స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్య తీవ్రతను ఈ పాదయాత్ర ప్రభుత్వానికి మరోసారి తెలియజేసిందన్నారు.నందగోకుల్--చెల్మెడ కమాన్ రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.
"ప్రజల కోసం చేపట్టిన ఈ పోరాటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదు. రోడ్డు పూర్తయ్యే వరకు మా పోరాటం కొనసాగుతుంది. ప్రజల అండతో అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం" అని అన్నారు. పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రత్యక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఐక్యతే ఈ ఉద్యమానికి బలమని, రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు అందరూ ఇదే ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు

● పాఠశాలల్లో వెల్లివిరిసిన తెలుగు సంస్కృతి.. ఉత్సాహంగా క్రీడా ప్రదర్శనలు








**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 29:** మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది. తెలుగు భాషా గొప్పతనం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు క్రీడల ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చారాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నారాయణ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు సహదేవయ్య మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధికి గిడుగు వెంకట రామమూర్తి పంతులు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. మాతృభాషను గౌరవిస్తూ తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్రబాబు మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడారంగానికి అందించిన సేవలను వివరించారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. ఒలింపిక్స్‌లో హాకీలో భారతదేశం సాధించిన ఘనతలను విద్యార్థులకు వివరించారు.మరోవైపు విజయవాణి రెసిడెన్షియల్ స్కూల్ (ఐసీఎస్ఈ)లోనూ తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను వైభవంగా నిర్వహించారు. అకాడమిక్ అడ్వైజర్ పురుషోత్తమరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గురు, కోఆర్డినేటర్ నాయుని సుభాషిణి, వైస్ ప్రిన్సిపాల్ మురుగన్, ప్రిన్సిపాల్ నాయుని జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పురుషోత్తమరెడ్డి పేర్కొన్నారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మార్చ్‌పాస్ట్, బలప్రదర్శన, యోగా, లెజిమ్స్, కోలాటం, రిలే రేస్, క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడా ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాయుని చంద్రశేఖర్ విద్యార్థులను అభినందిస్తూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.మండలంలోని ఇతర పాఠశాలల్లోనూ గిడుగు రామమూర్తి పంతులు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమాల అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి జాతీయగీతంతో వేడుకలను ముగించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు సమష్టి కృషి చేయాలి

■ గంజాయి సాగు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు

■ చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలు ముమ్మరం చేయాలి :

■ అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 29:**మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అన్నారు. గంజాయి సాగు గుర్తించిన ప్రాంతాల్లో కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్డీ) సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం ముఖ్యంగా యువత జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోందన్నారు. సరదా కోసం కూడా మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని సూచించారు. ఒకసారి మాదకద్రవ్యాలకు బానిసైతే వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా గంజాయి సాగు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనల మేరకు గంజాయి సాగుదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.
మాదకద్రవ్యాల విక్రయం, కొనుగోలు, నిల్వ, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అన్ని చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, డ్రగ్స్ అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
జిల్లాలో మాదకద్రవ్యాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమాలతో పాటు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.
పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ప్రజా ప్రదేశాలు, రవాణా కేంద్రాల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై నిరంతరం అవగాహన కల్పించాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.
మాదకద్రవ్యాలకు బానిసైన వారు చికిత్స కోసం రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలోని డీ-అడిక్షన్ కేంద్రాన్ని వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.డ్రగ్స్ విక్రయం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.
మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పేర్కొన్నారు.
ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్, జిల్లా పోలీసు శాఖ, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, విద్య, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ లో ఓబీసీ ఆత్మీయ సమ్మేళనం

● OBC కులగణన పై కీలక సమావేశం





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంత రావు అధ్యక్షతన శనివారం నాడు గాంధీ భవన్ లో నాదీజ కులగణన పై విస్తృత స్థాయి సమావేశం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ మేధావి ప్రొ॥ కంచె ఐలయ్య టీపీసీసీ OBC సెల్ రాష్ట్ర అధ్యక్షులు వీర్లపల్లి శంకర్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ క్రమశిక్షణ కమిటీ కో-చైర్మన్ శ్యామ్ కుమార్ హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా
హైదరాబాద్ తొలి మేయర్ బొంతు రామ్మోహన్ మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్
పాల్గొని, ఓబీసీ కులగణన ఆవశ్యకత, బీసీ రిజర్వేషన్లు, రాజకీయ ప్రాధాన్యత పై తమ అభిప్రాయాలను వెల్లడించారు. బీసీలకు న్యాయం జరగాలంటే కులగణన తప్పనిసరి అని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షాన నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్పొరేషన్ చైర్మన్లు, DCC అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.బీసీల హక్కుల కోసం పోరాటం ఆగదు

# భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన డీఎస్పీ అరుణ్ కుమార్

● డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి..

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (29 ఆగస్టు 26):** వార్షిక తనిఖీల్లో భాగంగా భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించి సిబ్బంది విధుల నిర్వహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు నిరంతరం చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, బస్టాండ్, దేవాలయాల పరిసరాలు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టాలని, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన



కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్ 2.0లో ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని సూచించారు. బ్లూకోల్ట్స్ వాహనాలతో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయాలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే నియంత్రించాలని సూచించారు.
అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ తిరుపతి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి :

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 29 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లోని కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో శనివారం ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లాఎన్నికల అధికారులు ఈఆర్ఓలు ఎఈఆర్ఓలతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని ఫిర్యాదులు అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని నోటీసులు అందజే సిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించా రు అనామలీస్/నోమ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని సంబంధిత వ్యక్తులు




క్లెయిమ్స్ అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్ అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని ప్రక్రియలో పారదర్శకత జవాబు దారీతనం పాటిస్తూ నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు ప్రక్రియ కొరకు నియమించిన ఎఈఆర్ఓలకు అవసరమైన శిక్షణ అందించాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందికి సోమవారం వరకు అవసర మైన శిక్షణ అందించి శిక్షణ అనంతరం బుధవారం నుంచి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు ఫార్మ్‌లకు సంబంధించిన ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయడంతో పాటు మండలస్థాయి వరకు పనులను సమన్వయంతో పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఈఆర్ఓ కార్యాలయాల పరిధిలో క్లస్టర్ స్థాయిలో సిబ్బందికి బాధ్యతలు కేటాయించి అవసరమైన ప్రాంతాల్లో అదనపు బృందాలను ఏర్పాటు చేసి కార్యాలయం నుంచి పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు అలాగే పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో అవసరమైన సమన్వయం బాధ్యతల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి ఎన్ని కల విభాగం అధికారి రవీంద్ర గుప్తా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి..

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (29 ఆగస్టు 26):** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రోజు హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓలు, ఎ.ఈ.ఆర్.ఓలతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల




ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓలకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా





పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో సజావుగా సాగిన మండల స్థాయి సమావేశం.

- సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని ఉపయోగించుకోవాలి.
- స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి.
- హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు నివేదిస్తాం.
- ఎంపీడీవో విష్ణు.

**కోటగిరి/ప్రజావాణి:** –గ్రామాల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావా ణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం ద్వారా పలు సమస్యలు పరిష్కరించు కోవచ్చని కోటగిరి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. రానున్న మండల స్థాయి సమావేశానికి హాజరుకాని అధికారుల జాబితాను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని కోటగిరి ఎంపీడీవో విష్ణు హెచ్చరించారు. శనివారం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి సమావేశం సజావుగా జరిగింది. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ఎజెండా అంశాలను చదివి వినిపించారు. అందుకు అనుగుణంగా ఆయా గ్రామాల సర్పంచులు సంబంధిత అధికారులకు పలు అంశాలపై ప్రశ్నించగా బదులుగా అధికారులు సమాధానమిచ్చారు.



అదేవిధంగా గ్రామాల్లోని పలు సమస్య లను సభ దృష్టికి సర్పంచులు తీసుకురాగా వాటి పరిష్కారానికి అధికారులు,సర్పంచ్ల మధ్య చర్చలు సజావుగా జరిగాయి. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి,ఎంపీడీవో విష్ణు మాట్లాడుతూ. మండలంలో మొత్తం 16 గ్రామ పంచాయతీలకు గాను కేవలం 9 మంది పంచాయతీ కార్యదర్శులే అందుబాటు లో ఉన్నారని. దీనివల్ల కొన్ని పనులు ఆలస్యమ వుతున్నాయని అన్నారు. ప్రజాప్రతినిధుల,అధికారుల ఇరువురి సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. రాబోయే గ్రామసభలకు అన్ని శాఖల మండల అధికారులు తప్పనిసరిగా హాజర య్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా గ్రామ స్థాయిలోనే సమస్యల సత్వర పరిష్కారానికి కృషి అవుతాయని అన్నారు. ఈ సమావేశం లో మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్,ఆయా గ్రామాల సర్పంచు లు,వివిధ శాఖల అధికారులు,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై మండల విద్యాధికారికి వినతి పత్రం





**భద్రాచలం/మన ప్రజావాణి (29 ఆగస్టు 26):** టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి బి. శ్రీనివాసరావుకి ఉపాధ్యాయుల పలు సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది. జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఈ.ఎల్స్ మంజూరు చేయాలి. 2026 జనగణన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించిన ఉపాధ్యాయులకు ఈ.ఎల్స్ (ఎర్న్ లీవ్స్) మంజూరు చేయాలని కోరుతూ, శనివారం రోజు టిఎస్ యు.టి.ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ బెక్కంటి శ్రీనివాస్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని, జనగణన వంటి అత్యంత కీలకమైన ప్రభుత్వ విధులను ఉపాధ్యాయులు తమ సాధారణ బోధనా బాధ్యతలతో పాటు ఎంతో శ్రమించి, అదనపు సమయాన్ని వెచ్చించి, విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉపాధ్యాయులు అందించిన సేవలు అభినందనీయమని, జనగణన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయుల శ్రమను, వారు వెచ్చించిన అదనపు సమయాన్ని పరిగణనలోకి తీసుకుని అర్హత మేరకు ఈ.ఎల్స్ మంజూరు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎంఈఓని కోరడం జరిగిందని, రెండవ దశ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు సిసిఎల్స్ మంజూరు చేయాలని, ఉపాధ్యాయుల న్యాయమైన హక్కులు, సంక్షేమం కోసం టిఎస్ యు.టి.ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొమరం శ్రీనివాస్, పి.ఎస్.వి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షుడు కె.ఎం కరుణ్ కుమార్, కోశాధికారి ఎస్ ఆశాలత, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కే సైదులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై కళాజాతతో ప్రజలకు అవగాహన

**దండేపల్లి, ఆగస్టు 29 (సక్రమ ప్రజా పాలన):** దండేపల్లి మండలం లక్ష్మీకాంతాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మంచిర్యాల జిల్లా సాంస్కృతిక కళాబృందం ఆధ్వర్యంలో శనివారం కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాబృందం సభ్యులు



ఆటపాటల ద్వారా సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాబృందం సభ్యులు కోరారు. లక్ష్మీకాంతాపూర్ గ్రామ సర్పంచ్ చిలుకూరి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పిఎం డ్రైవ్ టేబుల్ టెన్నిస్ లను ప్రారంభించిన మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్





**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి ఆగస్టు 29.:** మెదక్ పట్టణంలోని పీఎం డ్రైవ్ ఇన్ లో, స్నూకర్ పార్లర్ మరియు టేబుల్ టెన్నిస్ లను మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ మరియు మెదక్ పట్టణ సీఐ మహేష్ ప్రారంభించారు ఇందులో నిర్వాహకులు గడ్డం సాకేత్ గుప్తా మరియు గడ్డం ధనుష్ గుప్తా గార్లతోపాటు పీటి మధు స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులు ఎమ్మెల్యేన్ రెడ్డి చకిలం శ్రీను నందిని శ్రీనివాస్ బిజెపి నాయకులు గడ్డం శ్రీనివాస్ బైండ్ల సత్యనారాయణ గడ్డం కాశీనాథ్ నాయిని ప్రసాద్ సంతోష్ రెడ్డి పబ్బ లక్ష్మణ్, బెండల స్వామి బా క్కవారి శివ బీజేవైఎం సాయి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఘనంగా కింగ్ అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు

● అన్నపూర్ణ టాకీస్ లో డాన్ రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు

**జమ్మికుంట ఆగస్టు 29 (ప్రజావాణి)** ప్రముఖ టాలీవుడ్ నటుడు కింగ్ అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు శనివారం జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ టాకీస్ లో డాన్ రమేష్ ఆధ్వర్యంలో నాగార్జున జన్మదిన వేడుకలను అభిమానుల సమక్షంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కొలుగూరి సురేష్ పాల్గొన్నారుఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం రమేష్ మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు కుమారుడు కింగ్ నాగార్జున విక్రమ్ సినిమాతో పరిచయమై శివాగీతాంజలినిన్నే పెళ్లాడుతా అన్నమయ్య మన్మధుడు మనం సోగ్గాడే చిన్నినాయన వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు తో ప్రేక్షకుల మెప్పు పొందిన వ్యక్తిగా ఇండస్ట్రీలో స్థిర స్థాయిగా నిలిచిపోయారు ప్రేక్షకులకు అభిమానులకు మంచి మంచి చిత్రాలు అందించి ప్రేక్షకులను అలరించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో అక్కినేని ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు డాన్ రమేష్ మండల అధ్యక్షుడు రాజేష్ చందు శ్రీనివాస్ శ్రీకాంత్ వడ్లూరు సంపత్ వడ్లూరి శశి కుమార్ గుల్లి కుమార్ నాతోపాటు తదితరులు పాల్గొన్నారు.





## హైదరాబాద్ లో నిర్వహించిన పాలిటెక్నిక్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న వికారాబాద్ పాలిటెక్నిక్ విద్యార్థులు.

● జీవో నెంబర్ 97 వెంటనే రద్దు చేయాలి-ఎస్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్



ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,ఆగస్టు 29:ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ ఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు ఆదర్శ్ ఎమ్ షాజీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జాతీయ విద్య విధానం 2020 విధానాలు అమలు చేస్తూ పాలిటెక్నిక్ విద్యను పేదలకు దూరం చెయ్యడానికి అభివృద్ధి పేరుతో ప్రైవేటీకరణ చేయడానికి జీవో నెంబర్ 97 ను తీసుకొచ్చారని,దీని ద్వారా శక్తి పథకం పేరుతో విద్యార్థులను ఉన్నత విద్యా అందకుండా చేస్తున్నారని ఆరోపించారు ,తెలంగాణ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చెయ్యకుండా జీవో నెంబర్ 97 ని రద్దు చేసి,శక్తి పథకాన్ని అమలు చేయకుండా పాలిటెక్నిక్ విద్యను ఎస్బి టెట్ ఆధ్వర్యంలోనే వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల పాలిటెక్నిక్ విద్యార్థులు మరియు ఎస్ ఫ్ఐ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## విశ్వశాంతిలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



రాయికల్; ఆగస్టు 29(ప్రజావాణి): తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్‌లో శనివారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ.. తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరూ మాతృభాషపై గౌరవాభిమానాలు పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తెలుగు భాషను కాపాడుతూ, దాని గొప్పతనాన్ని భావితరాలకు అందించే బాధ్యతను స్వీకరించాలని కోరారు.తెలుగు భాష మాధుర్యాన్ని, గొప్పదనాన్ని చాటిచెప్పేలా విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మాతృభాషను ప్రేమించి, నిత్య జీవితంలో తెలుగు వినియోగాన్ని పెంచాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మచ్చ లలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్త్వం అలవర్చుకోవాలి

● అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు



ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 29:విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు విషయ అవగాహన పెంచుకుని, ప్రశ్నించే తత్త్వాన్ని అలవర్చుకోవాలని అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు అన్నారు. ప్రశ్నించే స్వభావం పెంపొందించుకుంటేనే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని పేర్కొన్నారు.శనివారం అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజగోపాలపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం రూ.10,800 విలువైన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేల్పుల రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతి అంశంపై అవగాహన పెంచుకుని, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. బహుమతుల ప్రదాత, ఫౌండేషన్ కోశాధికారి గుజ్జు అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల అంటే పేద పిల్లలు చదివే బడి మాత్రమే కాదని, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేసే విద్యాలయాలని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ చదువుతో పాటు అన్ని రకాల పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కనకయ్య అధ్యక్షత వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు బైతి దుర్గయ్య, ప్రతినిధులు మహేశ్, ప్రణయ్, జగదీశ్, నవీన్ పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి టాపర్లకు పూర్వ విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు

● ప్రశంసా పత్రాలను అందజేశారుపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మం



జమ్మికుంట ఆగస్టు 29 (ప్రజావాణి) :ఆబాది జమ్మికుంట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి టాపర్లకు పూర్వ విద్యార్థులు నగదు పురస్కారాలుప్రశంసా పత్రాలను అందజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అధ్యక్షతన, శనివారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో 2025-26 విద్యాసంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు ఈ బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా ప్రథమ స్థానంలో నిలిచిన డొంకటి సాక్షితకు రూ. 5,000, ద్వితీయ స్థానంలో నిలిచిన దొడ్డే రణ వర్ధన్‌కు రూ. 3,000 తృతీయ స్థానంలో నిలిచిన మైస అక్షిత్‌కు రూ. 2,000 చొప్పున నగదు పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పింగళి వెంకటరెడ్డి మార్క విజయ్ ప్రకాష్ డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డి అయిత శ్రీనివాస్ అమృత సురేష్‌లు 2015 సంవత్సరం నుంచి ప్రతి ఏటా ఈ ప్రతిభా పురస్కారాలను అందిస్తూ వస్తున్నారుఈ సందర్భంగా పూర్వ విద్యార్థి అయిత శ్రీనివాస్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించగా డాక్టర్ లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు విద్యా అవసరాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్ర కుమార్ కృష్ణమూర్తి సృజన రాజశ్రీ, దుర్గాప్రసాద్ స్థానిక కౌన్సిలర్ సుజాత విద్యార్థుల తల్లిదండ్రులు కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీవారికి వసంతోత్సవ సేవ...

- ఆహా ఏమి ఈ భాగ్యము..శ్రీనివాసుడు నిత్య కళ్యాణ మహోత్సవము.
- గరుడ వాహనంపై శ్రీవారి తిరువీధి ఉత్సవ సేవ.
- నాయనానందకరంగా జల నారాయణుడికి నక్షత్ర హారతి.





ఆగస్టు 29 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం రోజు ఉదయం గరుడ పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో కొలువుతీరిన చతుర్భుజ గరుడాళ్వార్‌లకు అర్చకులు నవ కలశ పూర్వక పంచామృతాభి .షేకాలను నిర్వహించారు. పాలు పెరుగు తేనె పలు రకాల పసుపు కుంకుమ గంధం వంటి ద్రవ్యాలతో అభిషేకించడం జరిగింది. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన చక్కెర పొంగలిని గరుడ భగవానునికి నివేదించి భక్తులకు ప్రసాదంగా పంచి పెట్టారు. 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణములతో పరిమళ భరిత పుష్ప మాలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాల తో వసంతోత్సవ సేవను నయనానందకరంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను స్వామి వారికి సమర్పించారు. ఉదయం 10:30కు శ్రీవారికి పట్టు పీతంరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలతో అలంకరించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్య క్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. నేటి సాయంత్రం ఆలయ తిరు మడ వీధులలో స్వర్ణగిరీష్యుని గరుడ వాహనం మీద అధిష్టింప జేసి ఊరేగించగా స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయానికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణుడికి నక్షత్ర మంగళహారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. శ్రావణమాసం సందర్భంగా రాత్రి 8 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవను నిర్వహించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నట్లు ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ,చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణులు తెలిపారు.

## దేశాన్ని పరిపాలించే హక్కు బిజెపికి లేదు

- కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలి
- కార్మికుల హక్కులను కాల రాస్తున్న బీజేపీని గద్దె దింపుదాం
- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్






మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 29(ప్రజా వాణి ) కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం ఉద్యమించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.శనివారం గార్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గార్ల పురవీధుల్లో వందలాది మంది కార్మికులు,ప్రజలతో భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం అమరజీవి పోతుల నరసింహారావు ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.29 కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా ఏకీకృతం చేసిన కేంద్ర ప్రభుత్వం, వాటిని 2025 నవంబర్ 21 నుంచి అమల్లోకి తెచ్చిందని తెలిపారు.కార్మిక సంఘాల అభిప్రాయం ప్రకారం ఈ కోడ్లు కార్మికుల సమ్మె హక్కు, ఉద్యోగ భద్రత, సామూహిక చర్చల హక్కు, పని పరిస్థితులు వంటి అంశాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను విస్తరించడం, శాశ్వత ఉద్యోగాల స్థానంలో అస్థిర ఉపాధి పెరగడం, కనీస వేతనాలు--సామాజిక భద్రతను సమర్థంగా అమలు చేయకపోవడం కార్మికులపై భారాన్ని పెంచుతున్నాయని విమర్శించారు.కార్మికుల భద్రత, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రత హక్కులను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు,గిగ్,ప్లాట్‌ఫామ్ కార్మికులకు సమగ్ర సామాజిక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ హామీలు అమలు చేయాలి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఆశా వర్కర్లు, అంగన్వాడీలు,రెండవ ఏఎన్ఎంలు, ఇతర స్కీం వర్కర్ల సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని తెలిపారు.అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు గౌరవ వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పెండింగ్ బకాయిల చెల్లింపు, అదనపు పనుల భారాన్ని తగ్గించడం వంటి డిమాండ్లపై కార్మిక సంఘాలు నిరంతరం పోరాడుతున్నాయన్నారు.కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,కనీస వేతనాలను పెంచాలని, పెండింగ్ వేతనాలు--బకాయిలను చెల్లించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి మాట్లాడుతూ,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, పేదల ప్రయోజనాలకు వ్యతిరేకంగా విధానాలు అమలు చేస్తోందని ఆరోపించారు.కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.కనీస వేతనం,ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత -- పెన్షన్,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్,భూక్యా హరి నాయక్, మేదరమెట్ల గిరిప్రసాద్, మాగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండలో మంత్రుల సమీక్షా సమావేశం...

● పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.






ఆగస్టు 29 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో రెవెన్యూ , రిజి స్ట్రేషన్ , సర్వే , హౌసింగ్ శాఖల పనితీరు , అభి వృద్ధి కార్యక్రమాలు , ప్రజా సమస్యల పరిష్కారంపై శనివారం రోజు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి రెవెన్యూ , హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , నీటిపారుదల , పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , రోడ్లు-భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , రెవెన్యూ , రిజి స్ట్రేషన్ , సర్వేకు సంబంధించిన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు , సర్వేలు , రిజిస్ట్రేషన్లు , రెవెన్యూ రికార్డుల సవరణ , పట్టా దారు పాస్‌బుక్‌లు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా రెవెన్యూ , సర్వే , రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి పెండింగ్ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేద లందరికీ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు , ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.

ఆలేరు నియోజకవర్గంలో రోడ్లు , భవనాలు , సాగు నీరు , తాగునీరు , గృహ నిర్మాణం , రెవెన్యూ సమస్యలు వంటి ప్రజలకు సంబంధించిన ప్రధాన అంశాలను సమావేశంలో వివరించి , వాటి పరిష్కా రానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు.

ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ , అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని బీర్ల అయిలయ్య సూచించారు.

## నిరుపేద గిరిజన రైతు కుటుంబానికి అందని రైతు బీమా







మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 29(ప్రజా వాణి ) గార్ల మండల పరిధి చిన్నకిష్టాపురం గ్రామ పంచాయతీకి చెందిన నిరుపేద గిరిజన రైతు భూక్యా మోహన్ మరణం తర్వాత ఆయన కుటుంబానికి రైతు బీమా అందకపోవడానికి పూర్తిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతే కారణమని గార్ల మాజీ ఎంపీటీసీ శిలంశెట్టి రమేష్ అన్నారు.రాష్ట్రం నడపడం చేతకాక, కనీసం రైతులకు చెల్లించాల్సిన బీమా ప్రీమియంలను కూడా సమయానికి కట్టలేని దయనీయ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు.అన్నదాతలను కంటికి రెప్పలా కాపాడుతామని గద్దెనెక్కిన పాలకులు ఆచరణలో మాత్రం రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆగస్టు 14 తర్వాత మృతి చెందిన గిరిజన రైతు కుటుంబానికి రావాల్సిన రైతు బీమా రావటం లేదని తెలిపారు.అర్హత ఉన్నప్పటికీ ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బీమా డబ్బులు రాకుండా పోయాయని అన్నారు.ప్రభుత్వం సకాలంలో ప్రీమియం చెల్లించకపోవడంతో ఆ గిరిజన కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయిందన్నారు.పెద్ద దిక్కును కోల్పోయి, ప్రభుత్వ సహాయం అందక, మరోవైపు వ్యవసాయం కోసం, ఆసుపత్రి ఖర్చుల కోసం చేసిన అప్పుల భారం మోయలేక ఆ కుటుంబ సభ్యులు పడుతున్న నరకయాతన పాలకుల కళ్లకు కనిపించడం లేదా?అని ప్రశ్నించారు.గిరిజన రైతు మోహన్ కుటుంబానికి ప్రభుత్వ వైఫల్యానికి నష్టపరిహారంగా వెంటనే పూర్తి స్థాయి రైతు బీమా చెక్కును అందజేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ మోసాలపై కదం తొక్కాలే

- సెప్టెంబర్ 02 నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 29, ప్రజావాణి:** అనేక హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను చేసిన మోసాలపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కదం తొక్కాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి ప్రతి మండల కేంద్రంలో వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు , 420 హామీలిచ్చి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆయన తెలిపారు. అధికారంలోని వచ్చి వేయి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన వివరించారు. ఓట్ల కోసం ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చారని, ఆ బాకీ కార్డులతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారని, కాంగ్రెస్ 6 గ్యారెంటీలు, 420 హామీల మోసాలను ప్రతి నియోజకవర్గంలోని గల్లీ గల్లీలో ఎండగట్టాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. వారం రోజుల పాటు ప్రతి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి బీఆర్ఎస్ సమరభేరినిమ్రోగించాలనిఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# విద్యతో పాటు యువత క్రీడారంగంలో రాణించాలి

- లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్



**రాయికల్: ఆగస్టు 29(ప్రజావాణి)** విద్యతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు, యువత రాణించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులను, తెలుగు పండితులను శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాయికల్ బాయ్స్ హైస్కూల్ లో బాస్కెట్ బాల్ స్టేట్ పూర్వ క్రీడాకారులు వాసం ప్రసాద్, దాసరి గంగాధర్, బందెల శ్రీనివాస్, తాటిపాముల శ్యామ్, కుర్మ సుదర్శన్ రెడ్డి, దేవేందర్ ల సహకారంతో రూ.15 వేలతో బాస్కెట్ బాల్ కోర్టులో రింగ్స్, కలర్లు, బాస్కెట్ బాల్ ను అందించి కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి, క్రీడలపై అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. క్రీడాకారులను తయారు చేసి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేలా తీర్చిదిద్ది రాయికల్ మండలానికి పేరు తేవాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి దూరమై ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కుర్మ సుదర్శన్ రెడ్డి, ఆడెపు రాంప్రసాద్, బాలే నిఖిల్, సాంబారు శ్రీనివాస్, పులి రమేష్, సామల్ల సత్యనారాయణ, వ్యాయామ, తెలుగు పండిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా ప్రైవేట్ కళాశాలాల యాజమాన్యం పట్టించుకోని విద్యాశాఖ మంత్రి

- విద్యార్థుల భవిష్యత్తుతో చలగటం ఆడుతున్న విస్డం కళాశాల యాజమాన్యం
- విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా తిప్పించుకుంటున్న విస్డం కాలేజీ యాజమాన్యం విద్యార్థి సంఘాల ధర్న





**జమ్మికుంట ఆగస్టు 29 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని విస్డం కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు టీసీలు (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు) ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యం పలుమార్లు తిప్పించుకుంటోందని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం కాలేజీ ముందు విద్యాశాఖ మంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ తో ధర్నా నిర్వహించారువిస్డం కళాశాల ఇతర ప్రాంతాలకు అమ్ముకున్న తర్వాత ద్వితీయ సంవత్సరం చదవాల్సిన విద్యార్థుల టీసీలను ఇవ్వాలని కోరుతున్నప్పటికీ కాలేజీ యాజమాన్యం సరైన సమాధానం ఇవ్వకుండా విద్యార్థులను పదేపదే కాలేజీ చుట్టూ తిప్పించుకుంటుందని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనితెలిపారువిద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించి, విద్యార్థులందరికీ ఎలాంటి జాప్యం లేకుండా టీసీలను అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశంలో కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని కళాశాల యాజమాన్యంతో మాట్లాడినప్పటికీ రేపు ఉదయం 10 గంటల తర్వాత టి సి లు అప్పగిస్తామని కళాశాల యాజమాన్యం లెటర్ పాడ్ పైన రాసి హామీ ఇచ్చారు అనంతరం విద్యార్థులు ధర్నా విరమించారు రేపు సంబంధిత సర్టిఫికెట్లు ఇవ్వకపోతే విద్యార్థుల మరియు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్ష చేస్తామని తెలియజేశారుఈ కార్యక్రమంలో గట్టు సాయిరాం జవ్వాజి అనిల్ నలఘశ హరీష్ యాదవ్ నరెంగుల శివ సాయి రాజు కౌశిక్ వినయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల వద్దకే ప్రజాపాలన

- ఐదు గ్రామాల్లో పల్లెపల్లెకు పొన్నం అన్న కార్యక్రమం.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**ప్రజల వద్దకే ప్రజాపాలన ఐదు గ్రామాల్లో పల్లెపల్లెకు పొన్నం అన్న కార్యక్రమం. అధికారుల సమక్షంలో ప్రజల సమస్యలు విన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజల వద్దకే వెళ్లి అధికారుల సమక్షంలో వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన'కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ శాసనసభ్యుడు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని సూరారం,దండేపల్లి, వీరనారాయణపురం, వల్లభాపూర్,ఇంద్రనగర్ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,రైతులు,మహిళ సంఘాల సభ్యులు,యువత తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తున్నారు. గ్రామ పంచాయతీ భవనాలు,అంతర్గత సీసీ రోడ్లు, ప్రధాన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్య, వైద్యం,సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సమస్యలను ప్రజలు నేరుగా అధికారులకు విన్నవిస్తున్నారు. ప్రజలు సమర్పించిన వినతులను స్వీకరించిన మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా,ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,అధికారులు,ప్రజాప్రతినిధులు,రైతులు, మహిళా సంఘాల సభ్యులు,యువత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ల పౌర హక్కుల పరిరక్షణ కు ప్రతిఒక్కరు కృషి చేయాలి

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య







**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 29 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా తూముకుంట లో జరిగిన పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పౌరహక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించింది. ఎస్సీ, ఎస్టీలపై ఎలాంటి వివక్ష, సామాజిక అణచివేత, దాడులు, వేధింపులు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరూ సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం విలువలను పాటించాలి. బాధితులు పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారి ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా చట్టప్రకారం తక్షణమే స్పందించాలి. దాడులు, అవమానాలు, భూవివాదాలు, సామాజిక వివక్షకు సంబంధించిన ఫిర్యాదులపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలి. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పెండింగ్ భూములు, సంక్షేమ పథకాలు, పౌరహక్కుల ఉల్లంఘన కేసులను జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకుని పరిష్కరించాలి. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలి. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ఆర్డిఓ వెంకట రెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 29(ప్రజా వాణి )** గార్ల మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో శనివారం తెలుగు భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాలయం కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్, ఉపాధ్యాయులతో కలిసి తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని,తెలుగు భాషలో ఉండే తేనె వంటి మాధుర్యాన్ని భాష గొప్పదనాన్ని, అవసరాల ను వారు వివరించారు. అనంతరం తెలుగు బాష ప్రాముఖ్యతను, గొప్పదనాన్ని పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అందరిని అలరించారు. ఈసందర్బంగా విద్యాలయంలో తెలుగును బోధిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి మెమొంట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో ఎస్ఐఆర్ ఫేజ్--2పై బీజేపీ అసెంబ్లీ స్థాయి సమావేశం



**ఆర్మూర్ టౌన్ ఆగస్టు 29(మన సమగ్ర ప్రజావాణి):**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సూచనల మేరకు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఫేజ్--2 అసెంబ్లీ స్థాయి వర్క్‌షాప్‌ను శనివారం ఆర్మూర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు లోక భూపతి రెడ్డి హాజరయ్యారు. అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, పెద్దోళ్ల గంగారెడ్డి, కంచెట్టి గంగాధర్, నూతుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతి బూత్‌లో బీజేపీ తరఫున బీఎల్ఏ--2లు ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో తప్పులు, పేర్లు లేదా ఇతర వివరాల్లో లోపాలు ఉంటే వాటిని గుర్తించి సరిచేయడంతో పాటు, 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని తెలిపారు. యువత, మహిళలతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా బూత్ పరిధిలోని ప్రతి ఇంటినీ సందర్శించి సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి, బీఎల్ఏ--1 పోల్కం వేణుతో పాటు అసెంబ్లీ పరిధిలోని మండల అధ్యక్షులు మమత, చిన్నారెడ్డి, శ్రీకాంత్, వినోద్ రాజు, మందుల బాలు, అన్ని మండలాల బీఎల్ఏ--2లు, బూత్ అధ్యక్షులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# NEET- PG పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు సిపి శ్వేత ఐపీఎస్



**ప్రజావాణి ఆగస్టు 29** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆగస్టు 30న నిర్వహించనున్న NEET-PG-2026 పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు పోలీసులు కమిషనర్ ఎన్ శ్వేత ఐపీఎస్ తెలిపారు పరీక్షలు సజావుగా ప్రశాంతత వాతావరణంలో జరిగేలా ఆగస్టు 30న ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 దీఛీూా అమల్లో ఉంటుందని పేర్కొన్నారు పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి వ్యక్తులు గుమ్మి కూడావద్దని సూచించారు అలాగే ఈ ప్రాంతంలో సభలు సమావేశాలు ర్యాలీలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించే వద్దని స్పష్టం చేశారు పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పోలీసులకు సహకరించాలని సిపి విజ్ఞప్తి చేశారు పరీక్షల సమయంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బంధవస్తు ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు నిబంధన ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు

# సార్ వచ్చేదెప్పుడో-తనికీలు చేసేదెప్పుడో



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, ఆగస్టు29:**పరిగి నియోజకవర్గ పరిధిలో మెడికల్ మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. మెడికల్ దుకాణాల అనుమతులు ఒకరికి ఉంటే కొనసాగించేది మరొకరు,కొన్ని మెడికల్ దుకాణాల్లో పార్మాసిస్టులు లేకుండానే మైనర్ బాలురు మందుల విక్రయాలు చేస్తున్నారని, అధికారుల తనిఖీలు చేయకపోవడమే పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అధికారులతో కలిసి సర్ ప్రక్రియను పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, ఆగస్టు29:** కుల్కచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్(సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధికారులతో కలిసి పాల్గొన్నారు. గ్రామాల్లో ఓటర్ల వివరాల పరిశీలన,ఓటరు ఫామ్‌ల పరిశీలన ప్రక్రియను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సర్ ప్రక్రియలో భాగంగా అధికారులు గ్రామాలకు వచ్చి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల ఫామ్‌లలో ఏమైనా తప్పులు,పొరపాట్లు ఉన్నా,అవసరమైన వివరాలు లేదా పత్రాలు మిస్ అయినా వెంటనే వాటిని సరిచేసుకుని సంబంధిత అధికారులకు సమర్పించాలని కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న ఓటర్ ఫామ్‌లో మిస్సయిన వివరాలు లేదా అవసరమైన ఆధారాలను జతచేసి అధికారులకు అందజేస్తే,వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో అవసరమైన సవరణలు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తమ ఓటు విషయంలో ఎలాంటి సమస్య వచ్చినా ఆలస్యం చేయకుండా గ్రామంలోనే సంబంధిత బి ల్ ఓ లను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కాపాడేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# మాజీ సర్పంచ్ సాయిబాబా తల్లి మల్లవ్వ మృతి

● పరామర్శించిన బీజేపీ నాయకులు కోనేరు శశాంక్.



**కోటగిరి/ప్రజావాణి:-** మండలంలోని ఎత్తొండ గ్రామ మాజీ సర్పంచ్ సాయిబాబా తల్లి మీసల్ వార్ మల్లవ్వ శుక్రవారం అనారోగ్యంతో కన్ను మూశారు. ఈ విషయం స్థానిక బీజేపీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ నాయకులు,ఎన్నారై కోనేరు శశాంక్ సుంకినిలోని వారి నివాసానికి సాయిబాబాను అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లవ్వ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోనేరు శశాంక్ ప్రార్థిస్తూ వారి కుటుంబానికి తన గాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట స్థానిక,మండల బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# రాయికల్ మున్సిపాలిటీలో కనీస వసతులు కరువు



**రాయికల్; ఆగస్టు 29(ప్రజావాణి):** రాయికల్ మండల కేంద్రం మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని హ్యూమన్ రైట్స్ కమిషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. రాయికల్ చుట్టుపక్కల ఉన్న సుమారు 32 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ వివిధ అవసరాల కోసం రాయికల్ పట్టణానికి వస్తుంటారని, అయితే పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో కనీసం మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, షాపుల యజమానులను లేదా సమీపంలోని ఇళ్ల వారిని మరుగుదొడ్ల కోసం ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా గాంధీ చౌక్, శివాజీ చౌక్ వంటి ప్రధాన కూడళ్ల వద్ద కూడా ప్రజలకు అందుబాటులో పబ్లిక్ టాయిలెట్లు, మూత్రశాలలు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ పరిస్థితుల కారణంగా ప్రజలు బహిరంగ ప్రదేశాలను ఉపయోగించాల్సి రావడం ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, మహిళల గౌరవానికి సంబంధించిన తీవ్రమైన సమస్య అని పేర్కొన్నారు. రాయికల్ మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బస్టాండ్, గాంధీ చౌక్, శివాజీ చౌక్ తదితర ప్రధాన ప్రాంతాల్లో మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఆధునిక పబ్లిక్ మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ఆడెపు రాజమౌళి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీగా పేరు రావడం మాత్రమే అభివృద్ధి కాదు. ప్రజలకు కనీస వసతులు కల్పించినప్పుడే నిజమైన పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన అన్నారు.

# పాత ముగ్దుంపురంలో హెల్త్ ధమాకా: ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన





**చెన్నారావుపేట ఆగస్టు 29 ప్రజావాణి** గ్రామీణుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పాత ముగ్దుంపురంలోనీ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వైభవంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సంపేట గ్లోరీ మరియు వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్స్ సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, మోతే సమ్మిరెడ్డి, మాధవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాగిన ఈ శిబిరంలో జనరల్, స్త్రీ, కంటి, దంత, పక్షవాతం మరియు పిల్లల వైద్య నిపుణులు సేవలందించారు. గ్రామస్థులకు నిపుణులైన డాక్టర్లు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. వైద్య పరీక్షల అనంతరం గ్రామస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామీణులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తేవడమే తమ లక్ష్యమని సర్పంచ్ ననుమాస కర్ణాకర్, ఫౌండేషన్ అధ్యక్షుడు వేములపల్లి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఉపసర్పంచ్, వైద్య బృందం, గుర్రం స్వామి, సదిరం రాజు, సుంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల.. ఛలో సెక్రటేరియట్

● రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్.



**రాయపోల్ ఆగస్టు 29 (ప్రజావాణి)** మాలల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ 'హలో మాల ఛలో సెక్రటేరియట్' ముట్టడి విజయవంతం చేయాలని జాతీయ మాలమహానాడు పొలిట్ బ్యూరో ఛైర్మెన్ ర్యాకం శ్రీరాములు పిలుపునిచ్చారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో హలో మాల ఛలో సెక్రటేరియట్ ముట్టడి కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మాలలకు కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించకుండా ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానం వల్ల మాలలకు అన్యాయం జరుగుతోందని, దీనిని వెంటనే సవరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో మాలలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. "హలో మాల.. ఛలో సెక్రటేరియట్" నినాదంతో ఈ నెల 31 సోమవారం సెక్రటేరియట్ ముట్టడికి మాలలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు నాయకులు మండల యాదగిరి, మద్దెల చంద్రం, కరికె పర్శరములు, రాంపల్లి సతీష్, నవీన్, అజయ్, భానుప్రసాద్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుబీర్ కాంగ్రెస్‌లో బషీర్‌కు భవిష్యత్ బాధ్యతలపై చర్చ!

● రైతుగా.. కార్యకర్తగా.. మైనార్టీ యువ నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు । పార్టీ బలోపేతానికి కష్టపడుతున్న బషీర్‌కు నామినేటెడ్ పదవి దక్కేనా?



**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో కుబీర్, ఆగస్టు 29:-** కుబీర్ మండల కాంగ్రెస్ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక పేరు చర్చనీయాంశంగా మారుతోంది. అది షేక్ బషీర్. రైతుగా తన జీవనాన్ని కొనసాగిస్తూనే.. ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మైనార్టీ యువ నాయకుడిగా బషీర్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

పార్టీలో పదవి అంటే కేవలం హోదా కాదని.. క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకుడికి బాధ్యత అప్పగించి, ప్రజల్లో పార్టీని మరింత బలోపేతం చేసే అవకాశం కల్పించడమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో బషీర్‌కు రానున్న రోజుల్లో పార్టీ పరంగా కీలక బాధ్యత లేదా నామినేటెడ్ పదవి దక్కే అవకాశాలపై కుబీర్ కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది.

**చిన్న వయసులోనే రాజకీయాల్లోకి..**

కుబీర్ గ్రామానికి చెందిన షేక్ బషీర్ చిన్న వయసులోనే రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సహకారంతో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పనిచేశారు. అటవీ శాఖ వీఎస్ఎస్ కుబీర్ మండల చైర్మన్‌గా సుమారు 11 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించారు. డోడర్నా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా రెండుసార్లు ఎన్నికై గ్రామ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఎంపీటీసీగా కూడా ప్రజల మద్దతు పొందారు. అప్పటి ఎమ్మెల్యే వేణుగోపాల్ చారి హయాంలోనూ మండల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేసినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు.

**రైతు కావడంతో.. రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి**

షేక్ బషీర్ రాజకీయ నాయకుడిగానే కాకుండా స్వయంగా రైతు కావడంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరగా తెలుసుకున్న వ్యక్తిగా కార్యకర్తలు పేర్కొంటున్నారు. సాగునీరు, రుణాలు, ప్రభుత్వ పథకాలు, గ్రామీణ మౌలిక వసతులు వంటి అంశాలపై రైతులు, గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారని చెబుతున్నారు. గతంలో సర్పంచ్, ఎంపీటీసీగా ఉన్న సమయంలో రోడ్లు, చెక్‌డ్యామ్‌లు, చెరువు మంజూరు వంటి అభివృద్ధి పనులకు కృషి చేశారని, ప్రస్తుతం కూడా ప్రజల సమస్యల పరిష్కారంలో చురుగ్గా ఉంటున్నారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

**సంక్షేమ పథకాలపై ప్రజలకు అండగా..**

సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, కుట్టు మిషన్, కార్పొరేషన్ రుణాలు, బ్యాంకు సంబంధిత సమస్యలు తదితర అంశాల్లో ప్రజలకు సహకరిస్తూ అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని కార్యకర్తలు తెలిపారు. పార్టీ కార్యాలయానికే పరిమితం కాకుండా గ్రామాల్లో ప్రజల మధ్య ఉండటం, సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే వారికి అందుబాటులో ఉండటం బషీర్‌కు ప్రజల్లో గుర్తింపు తీసుకొచ్చిందని వారు అంటున్నారు.

**ముగ్గురు మాజీ ఎమ్మెల్యేల రాజకీయ ప్రభావం..**

ముధోల్ ప్రాంత కాంగ్రెస్ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్, జి.విఠల్ రెడ్డి, వేణుగోపాల్ చారి వంటి సీనియర్ నాయకులకు వారి వారి రాజకీయ అనుభవం, అనుచర వర్గాలు ఉన్నాయి. దీంతో ప్రాంతీయ రాజకీయాల్లో వివిధ వర్గాల ప్రభావం కనిపించడం సహజమేనని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ పరిస్థితుల్లో కుబీర్ మండలంలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న నాయకులకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రాధాన్యత ఇవ్వడం పార్టీ భవిష్యత్ బలోపేతానికి ఉపయోగపడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**బషీర్‌కు పార్టీ సహకారం.. పదవి దక్కేనా?**

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. ఒక పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉండాలంటే ప్రజల్లో నిరంతరం అందుబాటులో ఉండే నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడం కీలకం. ముఖ్యంగా రైతులు, యువత, మైనార్టీ వర్గాలు, గ్రామీణ ప్రజలతో నిరంతరం అనుసంధానమై పనిచేసే నాయకులకు బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ సామాజికంగా మరింత విస్తరించే అవకాశం ఉంటుంది. ఈ కోణంలో చూస్తే బషీర్‌కు పార్టీ పరంగా మరింత బాధ్యత కల్పించడం లేదా నామినేటెడ్ పదవి ఇవ్వడం ద్వారా కుబీర్ మండలంలో కాంగ్రెస్‌కు సంస్థాగతంగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**కార్యకర్తల డిమాండ్ ఇదే..**

ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న క్షేత్రస్థాయి నాయకులకు గుర్తింపు లభించాలని కుబీర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో షేక్ బషీర్ సేవలను పరిగణనలోకి తీసుకుని ఆయనకు తగిన నామినేటెడ్ పదవి ఇవ్వాలని పార్టీ పెద్దలను కోరుతున్నారు.

ప్రత్యేకంగా రైతుల సమస్యలపై అవగాహన ఉన్న నేపథ్యంలో పీఏసీఎస్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లేదా వైస్ చైర్మన్ వంటి రైతులకు సంబంధించిన బాధ్యతల్లో అవకాశం కల్పిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

**పదవి ఒక్కరికేనా.. కార్యకర్తలకు సంకేతమా?**

బషీర్‌కు పదవి ఇవ్వాలా లేదా అన్నది పార్టీ అధిష్ఠానం తీసుకోవాల్సిన నిర్ణయంఅయితే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నాయకుడికి బాధ్యత అప్పగించడం ద్వారా "పార్టీ కోసం పనిచేస్తే గుర్తింపు ఉంటుంది" అనే సందేశం కార్యకర్తలకు వెళ్తుంది. ఇది రాబోయే రోజుల్లో పార్టీ సంస్థాగత బలోపేతానికి కూడా ఉపయోగపడే అంశంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రైతుగా తన పని తాను చేసుకుంటూనే.. ప్రజల మధ్య ఉంటూ పార్టీ కోసం పనిచేస్తున్న మైనార్టీ యువ నాయకుడు షేక్ బషీర్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం ఏ మేరకు ప్రాధాన్యత ఇస్తుందో, ఆయనకు ఏదైనా కీలక బాధ్యత లేదా నామినేటెడ్ పదవి దక్కుతుందో వేచి చూడాల్సిందే.

# క్రీడలే యువతకు బంగారు భవిష్యత్ బాట

■ జమ్మికుంటలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

■ మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

■ జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గండికోట సమ్మయ్య

■ డాక్టర్ అంబాల (ప్రభు)ప్రభాకర్





**జమ్మికుంటఆగస్టు 29 (ప్రజావాణి)** జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారుహాకీ మాంత్రికుడు భారతదేశం గర్వించదగిన క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈకార్యక్రమాన్నినిర్వహించారుఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు యువత జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ పట్టుదల ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు యువతలో క్రీడాస్ఫూర్తిని మరింత పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రజలు క్రీడా సంఘాలు కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. కార్యక్రమంలో హాకీ జాతీయ క్రీడాకారులు మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ క్రీడాకారులు బండ సాయి జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గండికోట సమ్మయ్య డాక్టర్ అంబాల ప్రభాకర్ వంతడుపుల రఘు బుర్ర కుమార్ తిరుపతి శ్రీనివాస్ కౌన్సిలర్ కొలుగూరి సురేష్ మంద రాజేష్ కంకణాల బిక్షపతి దామెర శ్యామ్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లి మొగులయ్య గంగారపు రాజయ్య రాజపల్లి గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకురాలు లక్ష్మి శనివారం భాస్కర్ శనిగరపు జైపాల్ పూలల ప్రశాంత్ పంజాల అరవింద్ మైస వంశీ గూడెల్లి సాయి పంజాల శ్రీరామ్ భరత్ తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ పిలుపుతో కాంగ్రెస్ వైఫల్యాలపై సమరభేరి

● ఎల్లారెడ్డి ఇంచార్జ్ శేరి సుభాష్‌రెడ్డి దూకుడు





**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి ఆగస్టు 29** సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు ఏడు రోజుల ప్రజా ఉద్యమం । కార్యకర్తలకు దిశానిర్దేశం ఎల్లారెడ్డి, ఆగస్టు 29:కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై ప్రజాక్షేత్రంలో పోరుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు చేపట్టనున్న ఏడు రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఎల్లారెడ్డిలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ వి. గంగాధర్ గౌడ్తో కలిసి ఆయన పాల్గొన్నారు.

**హామీల అమలులో వైఫల్యం**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని శేరి సుభాష్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలు చేయని పథకాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**గ్రామాల్లోకి ఉద్యమం**

సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై కార్యక్రమాలను నిర్వహించాలని శేరి సుభాష్‌రెడ్డి సూచించారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం బలంగా పోరాడాలని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పోరాటానికి కార్యాచరణ**

ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏడు రోజుల కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల తరఫున బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# గోడిశాల వీరస్వామి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట ఆగస్టు 29 ప్రజావాణి :?** చెన్నారావుపేట గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన గోడిశాల వీరయ్య కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ కంది శ్వేతా కృష్ణచైతన్య రెడ్డి అందజేసిన 75 కిలోల ఉచిత బియ్యాన్ని వీరయ్య కుమారుడు వీరస్వామికి ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ జూనుతుల మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఈ సాయాన్ని అందించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక రాజు, ఎల్ల గౌడ్, మంగ సదయ్య, ఉప్పునూతుల రాజు, మారాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పశుపతినాథ్ శివాలయాన్ని సందర్శించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్..

● పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికిన ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి.





**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-**తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం హనుమకొండ ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్‌లోని శ్రీ పశుపతినాథ దేవస్థానాన్ని సందర్శించారు.ఆలయానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆలయ అర్చకులు శివశ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.వేద మంత్రోచ్చారణల మధ్య మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనానికి తీసుకెళ్లారు.అనంతరం శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శ్రీ పశుపతినాథ స్వామివారికి ప్రత్యేక అర్చన,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజల అనంతరం మంత్రికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషికి శ్రీ పశుపతినాథ స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని,మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని వేద ఆశీర్వచనాలు అందించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ పశు పతినాథ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని,చెరువులు,కుంటలు నిండాలని,రైతులకు సాగునీరు సమృద్ధిగా అందాలని ఆకాంక్షించారు.పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని,తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని,అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలని మంత్రి ఆకాంక్షించారు.శ్రీ పశుపతినాథ స్వామివారి దర్శనం చేసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి దేవస్థానం విశిష్టత, స్వామివారి ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు మంత్రిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవనారుషి,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు,గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 108 అత్యవసర సేవకు భంగం - యువకుడిపై కేసు



**రాయికల్; ఆగస్టు 29(ప్రజావాణి)**:రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన కె.రాకేష్ అనే యువకుడు పదేపదే 108 అత్యవసర సేవకు కాల్ చేసి ప్రభుత్వ అత్యవసర సేవకు భంగం కలిగిస్తున్నాడు.ఇప్పటివరకు సుమారు 7-8 సార్లు ఇలాగే చేశాడని, ప్రతిసారి 108 సిబ్బంది మందలించి వదిలేశారని తెలిసింది. అయినా బుద్ధి మార్చుకోకుండా శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో మళ్లీ 108 కు కాల్ చేసి వ్యవస్థకు భంగం కలిగించాడు.దీంతో 108 జగిత్యాల జిల్లా మేనేజర్లు యశోద, ఐలయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ భూమా నాగేందర్ ఆదేశాల మేరకు రాయికల్ పోలీస్ స్టేషన్ లో ఈఎంటీ మల్లేశం, పైలట్ మల్లారెడ్డి ఫిర్యాదు చేశారు.

# శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

● హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే
:



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 29 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లోని మంచాల మండలం ఎల్లమ్మ తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మందాపురం వీరాంజనేయస్వామి గణపతి మరియు నాగదేవత విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని మంచాల మండలం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్ మాజీసర్పంచ్ శ్రీధర్ నాయక్ లు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం వీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు చేసి పాడి, పంటలు బాగుండి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా గొంతు నొక్కితే ప్రజాస్వామ్యం మూగబోతుంది

● వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,ఆగస్టు29:**వికారాబాద్ జిల్లా కేంద్రంలోని లాలాగూడ సమీపంలోని శివకేశవ బ్యాంకెట్ హాల్ నిర్వహించిన'నవ తెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవ' కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజల గొంతుకగా నిలవడంలో పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా పనిచేస్తూ,సమాజంలోని సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.నవ తెలంగాణ దినపత్రిక గత 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని,సామాన్య ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో తనదైన పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుతమైన, బాధ్యతాయుతమైన జర్నలిజం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రజల పక్షాన మరింత బలంగా నిలుస్తూ,వాస్తవాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువెళ్తూ నవ తెలంగాణ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ ప్రతినిధులు, పాత్రికేయులు,సిబ్బంది,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.నవ తెలంగాణ 11వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి,పాత్రికేయ మిత్రులకు మరియు పాఠకులకు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు.



# ప్రోగ్రాం నెంబర్ 160

● లయన్స్ క్లబ్ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో చేగుంట మండలంలోని రెడ్డిపల్లి కాలనీలో మల్లారెడ్డి హాస్పిటల్స్ వారిచే కంటి పరీక్షలు 88 పేషెంట్స్ కి నిర్వహించగా 14 మందికి మోతె బిందు నిర్ధారణ కావడంతో ఆపరేషన్ నిమిత్తం మల్లరెడ్డి హాస్పిటల్ పంపించడం జరిగింది. ఐ క్యాంప్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ మంచి కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో కంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా పేదలకు సహాయం చేసిన వారం అవుతామని మరియు ఉచిత కంటి పరీక్ష కార్యక్రమాలు నిర్వహించి పేదలకు కంటి ఆపరేషన్లకు సహాయపడతారని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు రజనకు రామచంద్రం, సెక్రటరీ బుర్కా నాగరాజు, డిస్టిక్ సెక్రెటరీ ధ్యా వ లింగమూర్తి, డిస్టిక్ సెక్రెటరీ ఆకుల సుఖేందర్, హెల్త్ డిస్టిక్ చైర్ పర్సన్ స్వర్గం సిద్ధిరాములు, ఎన్విరాన్మెంట్ డిస్టిక్ చైర్పర్సన్ ఒంటరి రామిరెడ్డి, డిస్టిక్ చైర్ పర్సన్ దాసోజు వీరబ్రహ్మం, ఫాస్ట్ ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్,సభ్యులు ఆకుల సంజీవ్ పాల్గొన్నారు.

# డాక్టర్ సుల్తాన ఉమర్ కు ఘన సన్మానం

● సామాజిక సేవలకు గుర్తింపుగా డాక్టరేట్, సేవారత్న అవార్డు, బంగారు పతకం.
● డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్.



**రాయపోల్ ఆగస్టు 29 (ప్రజావాణి)** నిరుపేదలు, అనాథలు, అభాగ్యులకు అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డా. మహమ్మద్ సుల్తాన ఉమర్‌కు న్యూ లైఫ్ థీయాలాజికల్ యూనివర్సిటీ డాక్టరేట్‌తో పాటు మదర్ థెరిసా సేవారత్న అవార్డు, బంగారు పతకం అందజేయడం అభినందనీయమని డి.బి.ఎఫ్. జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. శనివారం డా. సుల్తాన ఉమర్ నివాసంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సామాజిక సేవను బాధ్యతగా భావించి ఎన్నో ఏళ్లుగా పేదలు, అనాథలు, నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయాన్ని అందిస్తున్న సోషల్ రిఫార్మేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు డా.సుల్తాన ఉమర్ సేవలు అభినందనీయమన్నారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికి చేయూతనందిస్తూ, సేవాభావంతో ముందుకు సాగుతున్న ఆమెకు లభించిన ఈ గౌరవాలు సామాజిక సేవకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు.పేదలు, అనాథలు, నిరాశ్రయులకు అండగా నిలుస్తూ మానవతా దృక్పథంతో ఆమె కొనసాగిస్తున్న సేవలు నేటి తరానికి, ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయక మన్నారు.సమాజంలో మానవతా విలువలు పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. డా.సుల్తాన ఉమర్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు.డాక్టరేట్, మదర్ థెరిస్సా సేవారత్న అవార్డు, బంగారు పతకంతో సుల్తాన ఉమర్‌ను సత్కరించడం పట్ల డి.బి.ఎఫ్. నాయకులు, హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలవాలని పి. శంకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంతరావుపల్లి ఉప సర్పంచ్ బైరం రమేష్, నాయకులు సతీష్, గణేష్, దాసరి హరిబాబు, ధార మల్లేష్, పుట్ట రాజు,గద్ద నరేష్, బాలకృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నాచుపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనానికి తనిఖీ చేసిన సర్పంచ్,ఉప సర్పంచ్



**నస్రుల్లాబాద్ ఆగస్టు 29 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలంపరిధిలో నాచుపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో శనివారము గ్రామ సర్పంచ్ లావణ్య శంకర్ ఉప సర్పంచ్, మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పౌష్టికా హారాన్ని చక్కగా అందించినందుకు మధ్యాహ్న భోజన సిబ్బందిని అభినందించి. ప్రతిరోజు అదే విధంగా నాణ్యమైన పౌష్టికా హారాన్ని విద్యార్థులకు మంచి భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య శంకర్, ఉప సర్పంచ్. ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబీమా పై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేత.

● రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ కలిసి రైతుబీమా పథకంపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు బీమా పథకంపై రైతుల్లో నెలకొన్న ఆందోళనను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతు కుటుంబాలకు ఎంతో భరోసాగా ఉన్న రైతు బీమా పథకాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించాలని, రైతుల్లో నెలకొన్న అనుమానాలు మరియు ఆందోళనలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.రైతు కుటుంబంలో ప్రధాన ఆధారమైన వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణించినప్పుడు ఆ కుటుంబానికి రైతుబీమా ఎంతో అండగా నిలుస్తుందని,ఈ పథకం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదని హింగే భాస్కర్ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కోరారు."రైతు బీమా అనేది రైతు కుటుంబాలకు కేవలం ఒక పథకం కాదు.ఆపద సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలిచే రక్షణ కవచం.కాబట్టి రైతుల ఆందోళనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి,రైతు బీమాను కొనసాగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలి"అని ఆయన కోరారు.రైతుల సమస్యను ముఖ్యమంత్రి,సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతు బీమాపై స్పష్టత కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని తెలంగాణ రైతురక్షణ సమితి తరఫున కోరారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లపై రేగొండ పోలీసుల చర్యలు



**రేగొండ మండల రిపోర్టర్ ఆగస్టు 29 (మన ప్రజావాణి):**-రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కనిపర్తి గ్రామ శివారులో, మానేరు వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను రేగొండ పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టారు.
అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిలో 1.కుసుంబ రాకేష్ (26), కాకర్లపల్లి గ్రామం, తన TS 25 F 5390 ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అలాగే 2.గొల్కొండ అనిల్ (22), నవాబ్‌పేట గ్రామం, చిట్యాల మండలం, TG 25 7206 ట్రాక్టర్ ద్వారా, 3.పప్పు శ్రీనివాస్ (45), నవాబ్‌పేట గ్రామం, చిట్యాల మండలం, TG 25 9275 ట్రాక్టర్ ద్వారా, 4.సమర్ల రాజు (26), రేపాక గ్రామం, రేగొండ మండలం, TS 25 A 3695 ట్రాక్టర్ ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు.ఈ మేరకు నాలుగు ట్రాక్టర్లు మరియు వాటి ట్రాలీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తవ్వడం, తరలించడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని రేగొండ పోలీసులు తెలిపారు.అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రేగొండ పోలీసులు హెచ్చరించారు.

# నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ

**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 29. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో మంత్రి సీతక్క సహకారంతో, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ తెలిపారు. శనివారం గాంధీనగర్ గ్రామంలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి కొబ్బరికాయ కొట్టి అట్టహాసంగా ప్రారంభోత్సవం (భూమిపూజ) చేశారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ మాట్లాడుతూ.. గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. వర్షాకాలంలో గ్రామస్థులు, వాహనదారులు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఈ సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ?ప్రజల సహకారం అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని, పనుల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. రాబోయే రోజుల్లో పంచాయతీ పరిధిలోని ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు మరియు విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,శేఖర్,గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన లక్ష్మి నారాయణ, భద్రయ్య, వార్డు సభ్యులు, నక్క మమత, గ్రామ పెద్దలు మల్లెల బాబు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ నాయకులు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నాచుపల్లి గ్రామంలో ఇంకుడు గుంతలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ లావణ్య శంకర్.



**నసురుల్లాబాద్ ఆగస్టు 29 (ప్రజావాణి )** నసురుల్లాబాద్ మండలం పరిధిలో నాచుపల్లి గ్రామంలో శనివారము నీటి నిలువలు, భూగర్భ జలాలు పెరగటానికి అవసరాలకు ఉపయోగించుకునే విధంగా నీరు వృధా కాకుండా జలసిరి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణానికి గ్రామ సర్పంచ్ లావణ్య శంకర్ ముగ్గు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు నీటి నిల్వలు అందించాలంటే ఇంకుడు గుంత నిర్మాణానికి గ్రామ ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య శంకర్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, అధికారులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ సోమయ్యకు ఇనుగుర్తిలో ఘన నివాళి..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** బిఆర్ఎస్ లీడర్ మాజీ సర్పంచి గణపురం సోమయ్య శనివారం ఆకస్మికంగా కన్నుమూశారు. మండల కేంద్రం ఇనుగుర్తి లో సోమయ్య మృతికి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సర్పంచి తమ్మడపల్లి కుమార్, వివిధ పార్టీల నాయకులు,గుజ్జునూరి బాబురావు, గండు నాగయ్య గౌడ్ తదితరులు స్వర్గీయ సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్, దిశ కమిటీ సభ్యులు బాబురావు మాట్లాడుతూ ఇనుగుర్తి మండల కేంద్రంలో స్వర్గీయ సోమయ్య గత 25 సం.ల క్రితం తెలుగుదేశం లీడర్ గా పార్టీ బలోపేతం కోసం విశేష సేవలు అందిస్తూనే, మరోవైపు ఎమ్మార్పీఎస్,అంబేద్కర్ భావజాలం కోసం అలుపెరగని ఉద్యమం చేశా అన్నారు. అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటులో కీలకంగా వ్యవహరించార న్నారు. అనంతరం నెల్లికుదురు మండలం కాచికల్ గ్రామానికి వెళ్లి అనతికాలంలోనే సర్పంచిగా ఎన్నికై విశేష సేవలు అందించారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, వార్డు సభ్యులు గోపందాస్ కృష్ణ, దేవులపల్లి పెద్ద వెంకన్న బూర ఇస్తారి, పప్పుల వెంకన్న(108), బూర ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- నూతన అధ్యక్షులు పి.ప్రతాప్.
- పోతంగల్ మండల జీపి కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక.




**కోటగిరి/ప్రజావాణి:** –గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన పోతంగల్ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పి.ప్రతాప్ పేర్కొన్నారు.శనివారం పోతంగల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు పోతంగల్ మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ నూతన కార్యవర్గ ఎన్నికలో పోతంగల్ మండల ఇంచార్జ్ ఎంపీడీవో చందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పోతంగల్ మండల పంచాయతీ కార్యదర్శులు ఏకగ్రీవంగా తమ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా పి.ప్రతాప్ ఉపాధ్యక్షులుగా కే.వెంకటేశ్వర గౌడ్,ప్రధాన కార్యదర్శిగా బి.ప్రియాంక,కోశాధికారిగా ఏ. రాజు,గౌరవ అధ్యక్షులుగా యం.క్యాకప్ప ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పి.ప్రతాప్ మాట్లాడుతూ.పంచాయతీ కార్యదర్శుల సంక్షేమం కోసం కృషి చేస్తానని.తామందరికి ఎదురయ్యే సమస్యలను ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు తోటి కార్యదర్శులతో పాటుగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓపెన్ స్కూల్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నసురుల్లాబాద్ ఆగస్టు 29 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో శనివారము ఓపెన్ స్కూల్లో 2026- 2027 విద్య సంవత్సరానికి, పదవ తరగతి ఇంటర్ కోర్సులలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఐకెపి ఏపిఎం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వివిధ కారణాలతో మధ్యలో చదువు మానేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఓపెన్ స్కూల్, దూర విద్య విధానం ద్వారా అందించే పదో తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి నిర్ణీత రుసుము పదవ తరగతి పదో తరగతికి రూపాయలు 1800, ఇంటర్మీడియట్ 2000 చెల్లించి దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు పూర్తి వివరాల ఏడవ తరగతి భువనఫైడ్, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఇంటర్మీడియట్ కు కావలసిన పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, తీసుకొని నస్రుల్లాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దరఖాస్తు చేసుకోగలరు. కోసం మండల కేంద్రంలోని సమైక్య కార్యాలయంలో లేదా గ్రామ సంఘాల వివోఏ లను సంప్రదించాలని కోరారు. ఈ నెంబర్కు సంప్రదించగలరు, 91 82 99 9304.

## గూడూరు సర్కిల్, పోలీస్ స్టేషన్‌ను డి.ఎస్.పి ఆకస్మిక తనిఖీ





**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 29. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, శనివారం రోజున డిఎస్పి గూడూరు సర్కిల్ పరిధిలో ని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, సమగ్రంగా ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు మరియు సిబ్బంది పనితీరు ను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ.. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా గూడూరు సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడేందుకు, నేరాల నియంత్రణ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డి.ఎస్.పి. సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా, క్రమశిక్షణతో పనిచేసి ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## గడ్డిపల్లి మోడల్ స్కూల్లో హృదయ విధాన ధ్యాన కార్యక్రమం

- ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి




**గరిడేపల్లి ఆగస్టు 29(ప్రజావాణి)** పి. ఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్లో హృదయ విధాన ధ్యాన కార్యక్రమం.(హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్). పి. ఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్లో హృదయ విధాన ధ్యాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలు నిండిన విద్యార్థులు అందరూ హృదయ విధాన ధ్యానం చేయాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న సిస్టర్ నిర్మల పేర్కొంటూనే, ధ్యానం వల్ల శారీరక. రుగ్మతలు దూరం అయ్యి మానసిక ఆరోగ్యం పెరుగుతుందని, కావున అందరూ హృదయ ధ్యానం వైపు మల్లాలని సూచించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న గోవర్ధనగిరి మాట్లాడుతూ శ్వాస ను నియంత్రిస్తే మన జీవనగమనం సులభతరం అవుతుంది అని, ధ్యానం మన ప్రాణం గా భావించాలని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆచార్య.ఘంటా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొనే సమయంలో ధ్యానం చేయడం వారి లక్ష్యం కు మార్గం సుగమం చేస్తుందని పేర్కొన్నారు.సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి మాట్లాడుతూ చదువులో ఒత్తిడినీ జయించాలన్న, మనం ఆరోగ్యం గా ఉండాలన్న శ్వాస మీద ధ్యాన కార్యక్రమం ప్రతిరోజూ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్ శైలజ, డా. కందుల శివకృష్ణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, దామ్లా, వీరభద్రం, మల్లికార్జున్ రెడ్డి, అనిల్, శ్రీను, నవాబ్ ప్రమీల శేఖర్, రాజేశ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచి బిఆర్ఎస్ నేత సోమయ్య కన్నుమూత

- బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు: మాజీ ఎమ్మెల్యే



**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం కాచికల్ గ్రామ మాజీ సర్పంచి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గణపురం సోమయ్య అనారోగ్యంతో శనివారం ఆకస్మికంగా కన్నుమూశారు. గత 25 సం.ల క్రితం సోమయ్య కుటుంబం ఇనుగుర్తి మండల కేంద్రంలో నివసించేవారు. ఆ సమయంలో తెలుగుదేశం పార్టీలో కీలక నాయకునిగా గుర్తింపు పొందారు. స్వర్గీయ గండు ఐలయ్య అభిమానిగా అనంతరం మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ అనుచరులుగా ఉండేవారు. సావిత్రమ్మకు ఎమ్మెల్సీ పదవి రావడంలో మద్దతుగా నిలిచారు. ఇనుగుర్తి గ్రామం గతంలో కేసముద్రం మండలం లో ఉండగా ఎమ్మార్పీఎస్ లో చురుగ్గా పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘాలలో అధ్యక్ష బాధ్యతల నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహాల ఏర్పాట్లలో ప్రముఖ పాత్ర పోషించారు. అంబేద్కర్ భావజాలం కోసం విశేషంగా పనిచేశారు. అనంతరం తమ పూర్వీకుల గ్రామం కాచికల్లుకు వెళ్లి అక్కడే ఉంటూ అనతి కాలంలోనే ప్రజాభిమానం చూరగొ ని సర్పంచిగా గెలుపొంది ప్రజాసేవ చేశారు.సోమయ్య అప్పటికప్పుడే పదాలను సమకూర్చుకుని గానం చేస్తూ అలరించే నేర్పరి. ఈయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు: మాజీ ఎమ్మెల్యే

సోమయ్య పార్థివ దేహాన్ని మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ సందర్శించి భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి ఘన నివాళులర్పించారు. పార్టీలో చురుకైన నాయకుడుగా ఉంటూ బిఆర్ఎస్ బలోపేతానికి విశేష కృషి కృషి చేశారని శంకర్ నాయక్ విచారం వ్యక్తం చేశారు.సోమయ్య కన్నుమూత తీవ్ర బాధాకర మని,పార్టీకి తీరని లోటన్నారు.కుటుంబ సభ్యులను ఓదార్చే ప్రయత్నం చేశారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వివిధ పార్టీల నాయకులు మహేందర్ రెడ్డి,పరిపాటి వెంకటరెడ్డి,దీకొండ వెంకన్న గౌడ్,గండు నాగన్న గౌడ్,ఇనుగుర్తి సర్పంచి తమ్మడపల్లి కుమార్, బాబురావు, సారంపల్లి వెంకటరెడ్డి,అనిల్, ప్రకాష్,సంకినేని కిరణ్,వంగాల ఈశ్వర్, శ్రీను నాయక్ తదితరులు సోమయ్య పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలి

- 8వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన
- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి , ఆగస్టు 29** పెద్దపల్లి మున్సిపల్ పట్టణ పరిధిలోని 8వ వార్డులో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్‌తో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో విస్తృతంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా పనులను పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.అనంతరం 8వ వార్డు కౌన్సిలర్ ఫరా నాజ్--సల్మాన్ వార్డుకు సంబంధించిన పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కమిషనర్, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, 8వ వార్డు కౌన్సిలర్ ఫరా నాజ్--సల్మాన్, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.కావాలంటే

## శ్రీ పశుపతినాథ స్వామిని దర్శించుకున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

- ఉన్నత పదవులు అధిరోహించాలి.
- ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్‌లోని ప్రసిద్ధ శ్రీ పశుపతినాథ దేవస్థానాన్ని ఏసీపీ ప్రశాంత్ రెడ్డి శనివారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఆయనకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఏసీపీ ప్రశాంత్ రెడ్డికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు తెలిపారు.ఈ సందర్భంగా సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ. .ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందుకు సాగుతున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి సేవలను అభినందించారు. ప్రజలతో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం,ఆత్మీయ అనుబంధం అభినందనీయమన్నారు.పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భరోసా కల్పించేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ప్రజల పట్ల బాధ్యతతో, అంకితభావంతో పనిచేస్తూ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకువస్తున్నారని కొనియాడారు.ఏసీపీ ప్రశాంత్ రెడ్డి భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని,ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని శ్రీ పశుపతినాథ స్వామివారిని ప్రార్థించినట్లు సదా నిరంజన్ సిద్ధాంతి తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆలయ విశిష్టత,స్వామివారి పూజా కార్యక్రమాల గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు.ఆలయ అభివృద్ధి,భక్తులకు అందుతున్న సౌకర్యాలపై కూడా వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భవనారుషి,ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలి :

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 29** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, పకడ్బందీగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, పంపిణీ, విచారణ ప్రక్రియపై జిల్లాల వారీగా సమీక్షించారు.పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించాలని సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు తమ వివరాలను సమర్థించుకునేందుకు పూర్తి అవకాశం కల్పించి, వారి వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లాలో 19 వేల నో మ్యాపింగ్, 1.22 లక్షల అనామలీస్ ఓటర్లు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో సుమారు 19 వేల నో మ్యాపింగ్ ఓటర్లు, 1.22 లక్షల అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించేలా చర్యలు చేపట్టామని, ఇప్పటికే నోటీసులు జనరేట్ చేసి పంపిణీ ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు విచారణ ప్రక్రియ కూడా కొనసాగుతోందని, నిర్ణీత గడువులోగా విచారణను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటరు జాబితాలోని ప్రతి వివరాన్ని నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షిస్తూ, నిబంధనల ప్రకారం అనామలీస్, నో మ్యాపింగ్ అంశాలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ గంగయ్య, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ర్ ల సంఘం ఆధ్వర్యంలో, గూడూరు ఎంపిడిఓ తుంగతుర్తి వెంకట లక్ష్మీనారాయణ శాస్త్రి ని మర్యాదపూర్వకం గా కలిసిన, తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం శనివారం రోజున శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అడ్లకట్ల సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా గ్రామ పంచాయతీ జేఏసీ అధ్యక్షుడు హరిబండ లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి కుడికాల గోపాల్, గూడూరు మండల అధ్యక్షుడు భాష బోయిన ఐలయ్య, కార్యదర్శి షేక్ నన్నే సాహెబ్, జిల్లా సభ్యులు మైదం కుమారస్వామి, గూడూరు మండల ఉపాధ్యక్షులు ముత్తయ్య, భూక్య విజయ్, కారోబారు నూనావత్ ఈర్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోయునాని వైద్యశాల పరిస్థితి అత్యంత

- దారుణం డాక్టర్.ఫార్మసిస్ట్ కోసం రోగులు ఎదురుచూపులు

**జమ్మికుంట ఆగస్టు 29 (ప్రజావాణి)**పేద ప్రజలకు ప్రత్యామ్నాయ వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ ఆశయం క్షేత్రస్థాయిలో నీరుగారిపోతోంది హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలోని మొదటి అంతస్తులో కొనసాగుతున్న ప్రభుత్వ యునాని వైద్యశాల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందిఅసలు ఇక్కడ యునాని విభాగం ఉందన్న సమాచారం తెలిపే కనీస నామఫలకం కూడా లేకపోవడంతో రోగులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు తిరిగే ఫ్యాన్లుకరువైన డాక్టర్ ఫార్మసిస్ట్ఈ విభాగంలో ఒక వైద్యురాలు ఫార్మసిస్ట్ అటెండర్ ఉన్నప్పటికీ సిబ్బంది బాధ్యతారాహిత్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది మధ్యాహ్నం 12 గంటలు దాటినా వైద్యురాలి జాడ లేదు గది తలుపులు తెరిచి లోపల ఫ్యాన్ తిరుగుతున్నా వైద్యురాలు మాత్రం సీట్లో




కనిపించలేదుమరోవైపు ఫార్మసిస్ట్ కూడా తాను వచ్చిన నిర్దేశిత గదిలో ఉండకుండా ఆసుపత్రిలోని ఇతర గదుల్లో తిరుగుతూ కాలక్షేపం చేస్తున్నారే తప్ప తన సీట్లో మాత్రం కూర్చోవడం లేదు. దీంతో గంటల తరబడి నిరీక్షించిన రోగులు వృద్ధులు విసిగి వేసారి వెనుదిరుగుతున్నారుమందుల కోసం రోగుల ఎదురుచూపులు తీవ్రమైన మోకాళ్ల నొప్పులు ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో పైఅంతస్తు మెట్లు ఎక్కి వచ్చే పేద రోగులకు నిరాశే ఎదురవుతోంది డాక్టర్ గైర్హాజరు ఫార్మసిస్ట్ గదులు తిరుగుతూ అందుబాటులో లేకపోవడంతో మందులు ఇచ్చే నాథుడే కరువయ్యాడుఎవరైనా రోగులు ప్రశ్నిస్తే డాక్టర్ వస్తేనే మందులు ఇస్తాం రేపు రండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ తప్పించుకుంటున్నారుఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలిగడ్డం విశాల్ రోజూ ఇదే తంతు పునరావృతమవుతోందని, యునాని వైద్యశాల పేరుకే తప్ప ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ నాయకుడు గడ్డం విశాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు విధులకు డుమ్మా కొడుతున్న వైద్యురాలితో పాటు, గదిలో ఉండకుండా ఆసుపత్రి అంతా తిరుగుతూ కాలయాపన చేస్తున్న ఫార్మసిస్ట్పై ఉన్నతాధికారులు తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యం వైద్యులు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు

# ఒకే వేదికపై తాజా--మాజీ ఎమ్మెల్యేలు

- చిరునవ్వులు చిందించిన రాజకీయ నేతలు



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు 29:** వికారాబాద్‌లోని శివ కేశవ బ్యాంకెట్ హాల్‌లో నవతెలంగాణ 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆసక్తికరమైన దృశ్యం కనిపించింది.ఒకే వేదికపై తాజా ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు కలుసుకుని ఆత్మీయంగా పలకరించుకోవడంతో పాటు చిరునవ్వులు చిందించారు.ఈ దృశ్యం రాజకీయాల్లో ఒక ముఖ్యమైన విషయాన్ని మరోసారి గుర్తు చేసింది. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు.శాశ్వత మిత్రులు కూడా ఉండరు.పరిస్థితులు,సమయం,రాజకీయ పరిణామాలను బట్టి సమీకరణాలు మారుతుంటాయి అందుకే కార్యకర్తలు కూడా రాజకీయాలను వ్యక్తిగత శత్రుత్వంగా తీసుకోకుండా,వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని ఆలోచించాల్సిన అవసరం ఉంది.కార్యకర్తలు కూడా సంయమనం పాటించి,రాజకీయాలను రాజకీయాలుగానే చూడాలి.నాయకుల రాజకీయాలు వేరు,కార్యకర్తల భావోద్వేగాలు వేరు.జాగ్రత్తగా ఆలోచించండి.ఆచితూచి అడుగులు వేయండి.

# యువత సమస్యలపై ఢిల్లీ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

- ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ

**ప్రజావాణి, ఆగస్టు 29, హన్మకొండ** హనుమకొండ: యువత సమస్యలపై ఢిల్లీ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) 2వ హనుమకొండ జిల్లా మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభకు కేతపాక ప్రసాద్, పసునూరి సునీల్, తాటికంటి మమత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి హాజరై ముందుగా ఎఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో యువత చేపట్టిన పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఎఐవైఎఫ్ ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా యువత 20 రోజుల పాటు ఢిల్లీలో స్వచ్ఛందంగా ఆందోళన నిర్వహించడంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దిగివచ్చి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను రాజీనామా చేయించిందని, ఇది దేశ యువత సాధించిన విజయమని అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎఐవైఎఫ్ కార్యకర్తలు, నాయకులు యువత సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఆ హామీని విస్మరించిందని విమర్శించారు. దేశ సంపదను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్న పరిస్థితికి కేంద్ర ప్రభుత్వ విద్యార్థి,







యువజన వ్యతిరేక విధానాలే కారణమని అన్నారు. రానున్న రోజుల్లో దేశంలోని యువతీ యువకులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన యువత పోరాటం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.5,000 నిరుద్యోగ భృతి అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువతీ యువకుల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఉద్యమాలు చేపడతామని డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి తెలిపారు.

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ హనుమకొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా అధ్యక్షుడుగా నోముల కిశోర్ ను, జిల్లా కార్యదర్శి గా గిన్నారపు రోహిత్ ను, ఉపాధ్యక్షులు గా కేతపాక ప్రసాద్, పసునూరి సునీల్, మర్రి విజయ్ లను, సహాయ కార్యదర్శులుగా గుగులోత్ సురేష్, పల్లకొండ శ్రీకాంత్, పెనుకుల మధు లను, కోశాధికారిగా తాటికంటి మమత లతో పాటు మొత్తం జిల్లా కమిటీ సభ్యులను 29 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు డా. సయ్యద్



వలి ఉల్లా ఖాద్రి అభినందనలు తెలియజేస్తూ, యువజన సమస్యల పరిష్కారం, ఉద్యోగాల భర్తీ, విద్యా-వైద్య రంగాల పరిరక్షణ కోసం ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో మరింత విస్తృతమైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, ఎఐవైఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, ఎఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మాస్కా సుదీర్, ఎఐవైఎఫ్ నాయకులు గుంటి రాజేందర్, కేతపాక ప్రసాద్, పసునూరి సునీల్, పెనుకుల మధు, పూజారి నరేందర్, కొత్తపల్లి శ్రీకాంత్, పల్లకొండ శ్రీకాంత్, మోతె సతీష్, తాటికంటి మమత, మనుకొండ శిరీష, బానోత్ శిరీష, నోముల వెన్నెల, కృష్ణవేణి, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చలో సెక్రటేరియట్ కు భారీగా తరలిరావాలి..

- మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్



**ప్రజావాణి,నెల్లికుదురు:**విద్యా,ఉద్యోగ, రిజర్వేషన్లపై మాలలకు జరుగుతున్న అన్యాయంపై రోస్టర్ ను సవరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న తలపెట్టిన చలో సెక్రటరీయాట్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ మాలలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రం నెల్లికుదురు లోని అంబేద్కర్ సెంటర్లో శనివారం ఆయన మాల మహానాడు మండలాధ్యక్షులు కారం ప్రశాంత్, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు సంజయ్ ప్రభృతులతో కలిసి మాట్లాడుతూ మన జాతి హక్కుల కోసం తీవ్రంగా ఉద్యమించాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దళితులకు ఉన్న రక్షణ చట్టాలను ఒక్కొక్కటిగా సవరిస్తూ దళితుల అనైక్యతను ఆసరాగా తీసుకొని మాలలకు మోసం చేసిందని విమర్శించారు. రిజర్వేషన్ తెరపైకి తీసుకువచ్చి న్యాయస్థానం ద్వారా ద్వారా రిజర్వేషన్ అధికారం రాష్ట్రాలకే చెందే విధంగా చీకటి తీర్పు ఇప్పించి మాలలకు అన్యాయం చేసిందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ మాలలు ఐక్యంగా పోరాడి తన హక్కులు సాధించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్,వెంకన్న,రవి తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీని విజయవంతం చేయండి.

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్ విజ్ఞప్తి




**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-**కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చేనెల 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసిందని, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపుతోందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు,ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు ఢిల్లీలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో దేశ రాజకీయ పరిస్థితులపై సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో పాటు పలువురు జాతీయ నాయకులు ప్రసంగించనున్నట్లు వెల్లడించారు.వ్యవసాయ కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కర్రే లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

# వారం రోజుల్లో నిషేధిత జాబితా నుంచి తొలగించకపోతే కలెక్టరేట్ ముట్టడి: హరీశ్‌రావు

- పిచ్చోడి చేతిలో రాయిలా కాంగ్రెస్ పాలన ఉంది
- పటాన్‌చెరులో 50,565 ఎకరాలను 22ఏలో పెట్టడం దారుణం
- పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 22ఏ బాధితుల సమావేశం

**పటాన్‌చెరు, ఆగస్టు 29 (ప్రజావాణి):** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “కాంగ్రెస్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎవరిపై ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది” అంటూ ఘాటైన రాజకీయ విమర్శలు చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఏకంగా 50,565 ఎకరాల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి ప్రజల ఆస్తులపై ప్రభుత్వం వేటు వేసిందని ఆరోపించారు.

వారం రోజులలోపు పేదలు, మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, రైతులకు చెందిన అర్హులైన భూములు, ఇళ్లు, ప్లాట్లను 22ఏ నిషేధిత జాబితా నుంచి బేషరతుగా తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 50,565 ఎకరాల భూ బాధితులను ఏకం చేసి సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని, సమస్య పరిష్కారం అయ్యే వరకు కలెక్టరేట్ వద్దే వంటావార్పు నిర్వహించి బైఠాయిస్తామని హెచ్చరించారు.

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 22ఏ బాధితుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు 22ఏ కారణంగా నిలిచిపోయాయని, బ్యాంకు రుణాలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 30, 40 ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న వారిని కబ్జాదారులుగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

“ఇల్లు అంటే ఒక జీవితకాల కల.. ఒక కుటుంబానికి భరోసా. పైసా పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకున్న సామాన్యుడి ఆస్తిని రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగునా?” అంటూ నిలదీశారు. ప్రజల ఆస్తి హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం వారినే ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.

పటాన్‌చెరు నియోజకవర్గంలో మొత్తం 50,565 ఎకరాల








భూములు 22ఏ జాబితాలో ఉన్నాయని ఆరోపిస్తూ, రైతుల వ్యవసాయ భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల రైతుబంధు, రైతు బీమా, పంటల విక్రయం తదితర అంశాల్లో రైతులు సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.

“98 శాతం 22ఏ సమస్య పరిష్కరించామని ప్రభుత్వం చెబుతోంది.. మరి ఇంకా వేలాది ఎకరాల భూములు, వేలాది మంది ప్రజల ఆస్తులు నిషేధిత జాబితాలో ఎందుకు ఉన్నాయి?” అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మాటలు చెప్పడం కాదని, అర్హులైన ప్రతి ఒక్కరి భూమి, ఇల్లు, ప్లాట్లను వెంటనే 22ఏ జాబితా నుంచి తొలగించి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.వారం రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని, సంగారెడ్డి కలెక్టరేట్ ముట్టడితో కాంగ్రెస్ ప్రభుత్వానికి 22ఏ బాధితుల ఆవేదన ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. అర్హులైన బాధితుల ఆస్తులను 22ఏ నుంచి తొలగించే వరకు కలెక్టరేట్ వద్దే వంటావార్పు, బైఠాయింపు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో 22ఏ బాధితులు పాల్గొన్నారు.

# చిన్నారి తొలి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న

- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 29**చిన్నారిని ఆశీర్వదించి, ఆయురారోగ్యాలతో ఎదగాలని ఆకాంక్ష భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి 29వ వార్డు కాంటెస్టెడ్ అభ్యర్థి మంథని కృష్ణ కుటుంబానికి చెందిన చిన్నారి తొలి పుట్టినరోజు వేడుకల్లో పెద్దపల్లి బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన.. చిన్నారి చిరునవ్వులు కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఆనందాన్ని పంచాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో చిన్నారి ఆయురారోగ్యాలతో, సంతోషంగా, ఉన్నతంగా ఎదిగి ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీడీవో టీవీ ఎల్ ఎన్ శాస్త్రి కి సన్మానం

- గూడూరు మండల గ్రామ పంచాయితీ కారోబార్ ల సంఘం ఆధ్వర్యంలో



**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 29. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కారోబార్ ల సంఘం ఆధ్వర్యంలో, గూడూరు ఎంపిడిఓ తుంగతుర్తి వెంకట లక్ష్మీనారాయణ శాస్త్రిని మర్యాదపూర్వకం గా కలిసిన,తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం శనివారం రోజున శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అడ్లకట్ల సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా గ్రామ పంచాయతీ జేఏసీ అధ్యక్షుడు హరిబండ లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి కుడికాల గోపాల్, గూడూరు మండల అధ్యక్షుడు భాష బోయిన ఐలయ్య, కార్యదర్శి షేక్ నన్నే సాహెబ్, జిల్లా సభ్యులు మైదం కుమారస్వామి, గూడూరు మండల ఉపాధ్యక్షులు ముత్తయ్య, భూక్య విజయ్, కారోబారు నూనావత్ ఈర్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

- 600 మంది విద్యార్థులకు దంత పరీక్షలు, చికిత్సలు



**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 29 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిది** జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అందోలు గురుకుల బాలికల పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రోగ్రాం చైర్మన్ ఆకుల రాంబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ సద్గుణ మేరీ గ్రేసి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు అందించారు.ఐకేఎస్ ఫౌండేషన్ డాక్టర్ సాయికుమార్ నేతృత్వంలోని వైద్య బృందం విద్యార్థులకు దంత వైద్య పరీక్షలతో పాటు ఎనీమియా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స అందించారు. విద్యార్థులు దంత ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అందోల్–జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, ఎంఈఓ కృష్ణ, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ పీఆర్వో డాక్టర్ కే. అనంతరెడ్డి, కార్యదర్శి మల్లేష్, కోశాధికారి సంతోష్, సభ్యులు ప్రదీప్ గౌడ్, రవి శేఖర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్, నాయకులు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు



**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎంఈఓ చదువుల సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల సెక్రటరీ ఎం.ధనలక్ష్మి అధ్యక్షతన ఎస్‌జీఎఫ్ సమావేశం కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పీడీలు,పీఈటీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించే అండర్–14,అండర్–17 బాలబాలికల కబడ్డీ, కోకో క్రీడలకు సంబంధించి ఎంపికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా 2026 సెప్టెంబర్ 9న మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఎం. ధనలక్ష్మి మాట్లాడుతూ క్రీడాకారులు ఉదయం 9 గంటలలోపు కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు.క్రీడాకారులు సెలక్షన్స్‌కు హాజరయ్యే సమయంలో తప్పనిసరిగా ఆధార్ నంబర్,పెన్ నంబర్ వెంట తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీడీలు,పీఈటీలు బి. సుధాకర్,జి.శ్రీకాంత్,ఆర్. ఉదయ్,కె.తిరుపతి,సిహెచ్.పూర్ణిమ, టి.రాములు,జి.ప్రేమ ప్రసాద్‌రావు,ఎం.ఉషారాణి, ప్రభావతి,బి.స్వరూప,బి.కిరణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ భాగస్వాములై పౌర హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**చెన్నారావుపేట ఆగస్టు 29 ప్రజావాణి** రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ నెల 31న పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట తహసీల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ తెలిపారు. మండలములోని లింగగిరి గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో ఉదయం 10:30 గంటలకు ఈ సదస్సు ప్రారంభమవుతుందన్నారు. సామాజిక సమరసత,అస్పృశ్యత నివారణే ధ్యేయంగా జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలన్నారు. అధికారులు ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకుండా సమయానికి హాజరుకావాలని ఆదేశించారు.

# నెల్లికుదురు అభివృద్ధిపై...

- హుస్సేన్ నాయక్ ను కలిసిన బిజెపి నాయకులు.



**ప్రజావాణి,నెల్లికుదురు:**మండల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ మండల బిజెపి అధ్యక్షులు చందు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ను శనివారం హైదరాబాదులోని మాదాపూర్ కార్యాలయంలో శనివారం కలిశారు. మండల అభివృద్ధి తదితర సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులకు సి ఎస్ ఆర్ నిధులు సమకూర్చేలా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన,నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి కల్పించేందుకు సహకారం అందించాలని,దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా వీల్‌చైర్లు, ఇతర సహాయక పరికరాలు అందించాలని కోరామన్నారు.గ్రామాల్లో మౌలిక వసతులు, విద్య, ఉపాధి, పేదల సంక్షేమం తదితర సమస్యలు హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. హుస్సేన్ నాయక్ ను కలిసిన వారిలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బాదావత్ సురేష్ నాయక్,రాస యాకి రెడ్డి,మండల కమిటీ సభ్యులు తోట రమేష్, సలుగు ప్రవీణ్, జల్లె రమేష్ తదితరులు ఉన్నారు.

# మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వ్యవహారిక భాష, జాతీయ క్రీడా దినోత్సవాలు :





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు 29** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం మర్రిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నంత పాఠశాలలో గిడుగు వెంకట రామ మూర్తి జయంతి ని పురస్కరించుకొని వ్యవహారిక భాష దినోత్సవం మరియు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భం గా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం పరిపాటి. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడెంలో ఈ కార్యక్రమాలను ఉత్సాహ భరిత వాతావరణంలో జరుపుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు సోడే వెంకట్రావ్ తెలిపారు. తెలుగు టీచర్ సీత , వ్యాయామ ఉపాధ్యాయులు కామేశ్వర్ రావు విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు, క్విజ్, వ్యాసరచన, కథలు, పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో క్రీడల ఆవశ్యకత, వ్యవహారిక భాష ప్రాధాన్యతను తెలుపుతూ గిడుగు వెంకట రామ మూర్తి, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వక్తలు నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు అనిల్ కుమార్, భవాని, కాళేశ్వరరావు, రాజులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రామేశ్వరంపల్లి పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్







**భిక్కనూర్, ఆగస్టు 29 (ప్రజావాణి):**భిక్కనూర్ మండలం రామేశ్వరంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పీఏసీఎస్ చైర్మన్‌గా బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతన చైర్మన్, పాలకవర్గ సభ్యులను నాయకులు అభినందించారు.

రైతుల ఆర్థిక అభివృద్ధికి పీఏసీఎస్‌లు కీలకం: షబ్బీర్ అలీ

ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా మారుతుందని పేర్కొన్నారు.

వ్యవసాయ రంగానికి వెన్నెముకగా ఉన్న రైతులకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు అవసరమైన పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

పీఏసీఎస్‌లు కేవలం రుణాలు ఇచ్చే సంస్థలుగా కాకుండా రైతుల సమస్యలకు పరిష్కారం చూపే కేంద్రాలుగా మారాలని అన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు నేరుగా సేవలు అందించడంలో నూతన పాలకవర్గాలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించడం, గ్రామీణ మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని షబ్బీర్ అలీ తెలిపారు. నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు అయ్యాయని, దీనిని భిక్కనూర్ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, వ్యవసాయం వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని, అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.నూతన పీఏసీఎస్ చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డిని అభినందించిన షబ్బీర్ అలీ, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమాన సేవలు అందిస్తూ సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎంపీ షట్కర్

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. కొంత ఆలస్యం కావచ్చు కానీ ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటుందని అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను దాదాపు రూ.8 లక్షల కోట్ల అప్పుల భారంలోకి తీసుకెళ్లారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తోందని పేర్కొన్నారు.

రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడంలో పీఏసీఎస్ చైర్మన్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలోనే సేవలు అందించేలా సహకార సంఘాలు పనిచేయాలని కోరారు.

అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు

ఇదే కార్యక్రమంలో రామేశ్వరంపల్లిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులతో నిత్యావసర సరుకులతో పాటు పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఎడ్ల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, భీంరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఇరేని సందీప్, సొసైటీ చైర్మన్లు, వివిధ గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# “వల్లంపట్లలో”మన ఊరు మన అంగన్వాడి కళాజాత





**మద్దూరు ఆగస్టు 29, ప్రజా వాణి :**మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో శనివారం సాయంత్రం గ్రామ పంచాయతీ ఆవరణలో మన ఊరు.. మన అంగన్వాడి కళాజాత బృందం రిలయన్స్ ఫౌండేషన్, చేర్యాల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం ద్వార గర్భిణీలు,బాలింతలు, కిషోరా బాలికలకు అందించే సేవలపై కళాజాత బృందంచే పాటల రూపాల్లో గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్ వైజర్ రేణుక మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు కాకుండ చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పిస్తే పూర్వ విద్యతో పాటు ఆట పాటలతో కూడిన విద్యనే కాకుండ ప్రభుత్వం పౌష్టికాహారం అందింస్తుందన్నారు. అంగన్వాడి టీచర్లు ఏళ్ల వేళల కన్న తల్లిలా చూసుకుంటారని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అంగన్వాడి కేంద్రాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోని రాబోయే సమాజానికి ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించేందుకు కృషి చేద్దామని గ్రామస్థులను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత మనోహర్, ఉప సర్పంచ్ రఘు, పాలక వర్గం సభ్యులు,అంగన్వాడి టీచర్లు,రిలయన్స్ ఫౌండేషన్, కళాజాత బృందం సభ్యులు, గ్రామస్థులు,పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లాలో వైసిపి కు పూర్వ వైభవం కోసము సన్నాహాలు?

- చివర జిల్లా అయినా సిక్కోలు లోని వైసిపి కు మళ్లీ మంచి రోజులు కోసము ముందుస్తు రాజకీయ సన్నాహాలు ?





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో మళ్లీ వైసిపి పార్టీ పూర్వం వైభవము కోసము జిల్లా పార్టీ రంగము సిద్ధము చేశారు. ఎక్కడ ఓటమి పాలయ్యామో అక్కడే గెలుపు కోసము ఇక్కడ వైసిపి పార్టీ నూతన రాజకీయ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఇందులో భాగంగా పలాస నియోజకవర్గం లో మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు తన దైన శైలిలో నూతన రాజకీయ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ముఖ్యంగా బైక్ ప్రమాద ఘటన చోటుచేసుకున్న చేసుకున్న సంఘటనకు సంబంధించి మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ ప్రజలు చర్చ జరుగుతుంది. గతము లో. వైసిపి పార్టీ అధినేత ఆలోచనా మేరకు సీనియర్ నేత మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం వల్ల వైసిపి కు గత ఎన్నికలో పెద్ద ఎత్తున నష్టము జరిగిందని రాజకీయా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఆలాగే ఇక్కడ పలాసకు చెందిన మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు ను అరెస్టు చేయడం వల్ల నష్టము ఎవరికో అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు వరుస సమావేశాలు ఏర్పాటు చేస్తూ పార్టీని కార్యకర్తల్లో నూతన రాజకీయ ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఇందులో భాగంగా శనివారం నాడు పలాస లో ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు నిజానికీ.శ్రీకాకుళం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడానికి క్షేత్రస్థాయి సంస్థాగత నిర్మాణం, ప్రజాసమస్యలపై నిరంతర పోరాటాలు మరియు యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం అత్యంత కీలకమైన వ్యూహాలుగా మారాయి. గత ఎన్నికల అనంతర పరిణామాలు, సీనియర్ నేతల నిశ్శబ్దం మరియు తాజా రాజకీయ మార్పుల నేపథ్యంలో పార్టీని మళ్లీ గాడిన పెట్టేందుకు సమగ్ర కార్యాచరణ అవసరం.ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇటీవల ప్రకటించిన దిశానిర్దేశం మరియు సిక్కోలు రాజకీయ పరిస్థితుల ఆధారంగా పూర్వ వైభవం కోసం చేపట్టాల్సిన ముఖ్యమైన చర్యలు ఇక్కడ ఇవ్వబడ్డాయి:

. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి అన్ని స్థానాల్లో పోటీ: మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ మరియు పంచాయతీ ఎన్నికలలో ప్రతి సీటుకూ గట్టి అభ్యర్థులను నిలబెట్టడం.

క్యాడర్‌లో భరోసాను నిచ్చారు అలాగే:

కూటమి ప్రభుత్వ ఒత్తిళ్లను ఎదుర్కొంటూ క్షేత్రస్థాయి కార్యకర్తలకు అండగా నిలబడడం, సమన్వయం మరియు క్రియాశీలక నాయకత్వం

సీనియర్ నేతల

ఆయన భాగస్వామ్యం అవసరము అలాగే జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం వంటి సీనియర్ నేతలు నియోజకవర్గాల్లో మళ్లీ విస్తృతంగా పర్యటించడం వల్ల పార్టీకి మేలు జరుగుతుంది

ద్వితీయ శ్రేణి నాయకత్వ బలోపేతంకోసము : గ్రూపు రాజకీయాలను పక్కనపెట్టి టెక్కలి, పలాస, ఆమదాలవలస, పాతపట్నం ప్రాంతాల్లో కొత్త సమన్వయకర్తలను చురుగ్గా ఉంచడం. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు

ఉద్దానం ఉ సాగునీటి ప్రాజెక్టులు: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, మూలపేట పోర్టు, వంశధార–మహేంద్రతనయ నదుల అనుసంధానం వంటి ప్రాజెక్టుల మందగమనంపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీయడం.

రైతాంగ సమస్యలు: జిల్లాలో ఎరువుల కొరత, విత్తనాల సరఫరా మరియు వ్యవసాయ సంక్షోభాలపై ధర్నాలు, ఆందోళనలు ఉధృతం చేయడం వల్ల వైసిపి పార్టీ రానున్న రోజుల్లో మంచి ఫలితాలు వస్తాయని నిపుణులు అంచనా వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో ఆర్ డి టి సేవలు మరువలేనివి

- 22 మంది మహిళలకు ఆటోరిక్షాలు అందజేసిన ఆర్డీటీ
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అనంతపురము, ఆగస్టు29 ప్రజా వాణి** జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) వారి సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు.శనివారం అనంతపురం పట్టణంలోని ఆర్ డి టి నందు ఆ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన 22 ఆటో లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) చేపట్టిన ఆటో డ్రైవింగ్ కార్యక్రమంలో 22 మంది మహిళలకు ఆటోరిక్షాలను అందజేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. నెల రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో మహిళలకు ఆటో డ్రైవింగ్‌తో పాటు లెర్నర్స్ లైసెన్స్ పొందేందుకు అవసరమైన సహాయాన్ని ఆర్డీటీ అందించింది. శిక్షణ కాలంలో ఆర్డీటీ వారికి వసతి, భోజన సదుపాయాలను కల్పించింది. డ్రైవింగ్‌తో పాటు వాహన నిర్వహణ, రహదారి భద్రత,ప్రథమ చికిత్స వంటి అంశాల్లోనూ శిక్షణ ఇచ్చారు.మహిళలు ఆటోల ద్వారా స్వతంత్రంగా జీవించేందుకు అవసరమైన వ్యక్తిగత, జీవన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకునేలా ఆర్డీటీ సహకరించింది. ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన 22 మంది మహిళలు ఐదు జిల్లాల్లోని 17 మండలాలకు చెందినవారు. వీరిలో చాలామంది స్థిరమైన ఆదాయం లేని కుటుంబాల నుంచి వచ్చారు. కొందరు మహిళలు తమ కుటుంబాలకు తామే ప్రధాన ఆధారంగా ఉంటున్నారు.మహిళలకు ఆటోలు అందజేయడం వారికి ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది. ఒక మహిళకు అవకాశం కల్పిస్తే దాని ప్రభావం ఆమె కుటుంబాన్ని దాటి సమాజంపై కూడా ఉంటుంది. ఇలాంటి కార్యక్రమాలతో మరింత మంది మహిళలు ముందుకు రావడానికి స్ఫూర్తినిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీటీ వ్యవస్థాపకురాలు అన్నే ఫెర్రర్, ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాం చో ఫెర్రర్, మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్ తదితరులు పాల్గొన్నారు.

# పలాస జంట పట్టణాల్లో విచ్చలవిడిగా సాగుతున్న ప్లాస్టిక్ వినియోగం..

- ఇక్కడి పేరుకే..ఉత్తమాటగా మారిన నిషేధం!
- కోట్లల్లో అక్రం ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి
- పట్టించుకోని మున్సిపాలిటీ రెవిన్యూ అధికారులు










**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళంలోనీ పలాస జంట పట్టణాల్లో అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.ఇక్కడ మున్సిపల్ కమిషనర్ అలాగే రెవిన్యూ అధికారులు కూడా ఇక్కడ చూసి చూడ నట్టుగా ఉన్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు మార్వాడీలు అలాగే మరి కొందరు రాజస్థాన్కు చెందినవారు తో పాటు ఇక్కడ మరి కొందరు వైశ్యులు కలిపి ఇక్కడ అక్రమంగా ప్లాస్టిక్ ను దిగుమతి చేసుకొని ఆ మ్మకాలు చేస్తున్నారు. వారానికి రాత్రి సమయంలో లారీల్లో భారీ ఎత్తున ఇక్కడకు అక్రమ ప్లాస్టిక్ ను దిగుమతి చేసుకుని ఇక్కడ నుంచి అమ్మకాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయం తెలిసిందే. అసలు ప్లాస్టిక్ భూతం చాప కింద నీరుల పర్యావరణాన్ని కబలిస్తోంది. మన అవసరాలు తీరుస్తూ మన ఆరోగ్యాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేందుకు విస్తరిస్తోంది. విషవలయంలో ఇప్పటికే చాలావరకు మనకు మనం చిక్కుకున్నాం. ఇప్పటికైనా తేరుకోకపోతే మన భవిష్యత్తును మనమే విషం కక్కుతున్న ప్లాస్టిక్ భూతం పై ప్రత్యేక కథనం. ప్రజల దైనందిక జీవనంలో భాగమైన ప్లాస్టిక్ పర్యావరణాన్ని నాశనం చేస్తూ ప్రజలను విష వలయంలోకి నడుతోంది. నింగి, నేల, గాలి, నీరులను కలుషితం చేస్తూ భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా కేంద్రాల్లో రోజురోజుకు ప్లాస్టిక్ వాడకం అంతకంతకు పెరిగిపోతుంది.ఆయా ప్రాంతాల్లో వినియోగించిన ప్లాస్టిక్ వ్యర్థాలను మున్సిపాలిటీ కేంద్రాలకు సంబంధించిన చెరువులు, కుంటల్లో వేయడంతో నీటి కాలుష్యం పెరిగిపోతుంది. అదేవిధంగా డంపింగ్ యార్డులలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలకు నిప్పు అంటించడంతో గాలి కాలుష్యం తీవ్రంగా పెరిగిపోయి మానవ మనుగడకు ప్రశ్నార్థకంగా మారిపోతుంది. తొలి నుంచి ప్రమాద స్థాయిని గుర్తించిన అధికారులు కొద్ది సంవత్సరాల క్రితం ప్లాస్టిక్ వినియోగంపై వచ్చిన ఆంక్షలు కొద్దిరోజులపాటు అమలు చేశారు. అయితే ఆ చర్యలు పూర్తిగా మూన్నాళ్ల ముచ్చటగానే మారాయి. ఇప్పటి కైన అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో అక్రం ప్లాస్టిక్ అమ్మకాలు ను అరికట్టాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# శ్రీశైలం దేవస్థానంలోని సిద్ధవటంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ విశేష పూజల ప్రారంభం

- సిద్ధవట ఆలయంలో ప్రారంభమైన నూతన ధ్వజప్రతిష్ఠా కార్యక్రమాలు
- ఆగస్టు 31వ తేదీ ఉదయం గం. 10.51 నిలకు నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠలి
- ఆలయంలో వేదనాదం, ఆగమశాస్త్రోక్త కార్యక్రమాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 29( ప్రజావాణిన్యూస్ )** శ్రీశైల దేవస్థాన దత్తత దేవాలయమైన సిద్ధవటక్షేత్రంలోని శ్రీకామాక్షీసమేత సిద్ధవటేశ్వరస్వామి వారి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమ విశేషపూజలు ప్రారంభమయ్యాయి.కాగా ఈ ఉదయం కార్యక్రమము ప్రారంభంలో వేదపారాయణ జరిగింది. ఈ పారాయణలో వేదపండితులు పలు సూక్తాలను పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతిపూజ జరిపించబడింది. తరువాత ఋత్విగ్వరణం కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతిష్ఠాకార్యక్రమములో ఆయా వైదిక కార్యాలను నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు. అనంతరం జరిగిన కంకణధారణలో ఋత్వికులు కంకణాలను ధరించారు. ఆ తరువాత వృద్ధి, అభ్యుదయం కోసం పుణ్యాహవచనం జరుపబడింది. అనంతరం ఆయా సంభారాలతో యాగశాల ప్రవేశం చేశారు. తరువాత యాగశాలలో నిర్మించబడిన వేదికపై కలశప్రతిష్ఠ, ఉపవేదికలపై ఆయా మండపారాధనలు నిర్వహించబడ్డాయి.కాగా ఈ సాయంకాలం సంప్రదాయబద్ధంగా అంకురార్పణ కార్యక్రమం నిర్వహించబడుతుంది అనంతరం అగ్నిప్రతిష్ఠాపన జరిపి ధ్వజాంగహోమములు జరిపించబడుతాయి. అనంతరం ప్రధానవేదికపై నెలకొల్పిన కలశాలకు విశేషపూజాదికాలు నిర్వహించబడుతాయి. నీరాజన మంత్రపుష్పాలతో ఈ కార్యక్రమం ముగుస్తుంది.కాగా రేపు రెండవరోజైన 30వ తేది ఉదయం గం.8.00ల నుంచి వేదపారాయణలు, నవగ్రహజపాలు, శివపంచాక్షరీజపం, ధ్వజమంత్ర పునశ్చరణ తదితర కార్యక్రమాలు ఉంటాయి. అదేవిధంగా రేపు సాయంత్రం గం. 4.30ల నుంచి ప్రతిష్ఠా సంబంధిహోమాలు, వేదపారాయణలు నిర్వహించడం జరుగుతుంది.చివరిరోజైన 31వ తేదీన ఉదయం గం. 8.00ల నుంచి ప్రతిష్ఠా సంబంధి పారాయణలు, జపాలు నిర్వహించబడుతాయి. ఆ తరువాత గం. 10.51 ని.లకు నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠించబడుతుంది. అనంతరం పూర్ణాహుతి, అవభృథం కార్యక్రమాలు జరిపించబడుతాయి. మహదాశీర్వచన కార్యక్రమముతో ఈ ధ్వజప్రతిష్ఠామహోత్సవం పూర్తవుతుంది.ఈ కార్యక్రమాలలో మొత్తం 10 మంది ఋత్వికులు పాల్గొంటున్నారన్నారు. జుఃఅదేవిధంగా కార్యక్రమ నిర్వహణకై పలువురు దేవస్థానం అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించడం జరిగింది

# మధుసూదన్‌కు పుంగనూరు పార్టీ పగ్గాలు

- చంద్రబాబుతో భేటీ.. పార్టీ బలోపేతంపై కీలక చర్చలు



**మన ప్రజావాణి పుంగనూరు:** పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్న వై. మధుసూదన్ నాయుడుకు కీలక బాధ్యతలు అప్పగించరు. పార్టీ అధిష్ఠానం దృష్టి నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మధుసూదన్ నాయుడు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడిని కలిసి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం.పుంగనూరు నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న మధుసూదన్ నాయుడుకు బాధ్యతలు అప్పగిస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.ఇటీవల పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి మార్పు అంశం పార్టీలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మధుసూదన్ నాయుడు పేరు తెరపైకి రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీ అధిష్ఠానం నిర్ణయం కోసం నియోజకవర్గ టీడీపీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయం లో పార్టీ అధిష్టానం నుంచి మధుసూదన్ నాయుడుకి లెటర్ అందింది.లపార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న మధుసూదన్ నాయుడుకు కీలక బాధ్యతలు అప్పగిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఇంట్లో చీమలు ఎక్కువగా ఉంటే.. ఈ సహజసిద్ధమైన చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి..



ఇంట్లోకి చీమలు రావడం చాలామందికి ఎదురయ్యే సాధారణ సమస్య. ముఖ్యంగా వంటగదిలో ఆహారం, తీపి పదార్థాలు, కిందపడిన ఆహార పదార్థాల వాసనకు చీమలు త్వరగా ఆకర్షితమవుతాయి. అయితే ఆహారం మాత్రమే కాదు.. తేమ కూడా చీమలను ఇంట్లోకి రప్పిస్తుంది. అందుకే వంటగది సింక్‌లు, బాత్‌రూమ్‌లు, అల్మారాలు, వార్డ్‌రోబ్‌లలోని దుస్తుల దగ్గర కూడా చీమలు కనిపిస్తుంటాయి. కొన్నిసార్లు చీమలను కదిలించినప్పుడు అవి కుట్టే అవకాశం కూడా ఉంటుంది. చీమలు విడుదల చేసే ఫార్మిక్ యాసిడ్ కారణంగా చర్మంపై స్వల్ప మంట, చికాకు, ఎర్రటి మచ్చలు కనిపిస్తాయి. ఇంట్లో ఒక్కసారిగా చీమలు ఎక్కువగా కనిపిస్తే, వాటిని దూరంగా ఉంచేందుకు వంటగదిలో సాధారణంగా లభించే కొన్ని పదార్థాలను ఉపయోగించవచ్చు.తడి నేల ఉంటే..చీమలు ఇంట్లోకి రావడానికి ప్రధాన కారణాల్లో పరిశుభ్రత లేకపోవడం ఒకటి. నేలపై పడిన ఆహారపు ముక్కలు, చిందిన పదార్థాలు, ఇతర ఆహార అవశేషాలను సరిగా శుభ్రం చేయకపోతే చీమలు వాటికి ఆకర్షితమవుతాయి. ముఖ్యంగా వంటగదిలో ఆహారాన్ని మూత లేకుండా ఉంచడం, తీపి పదార్థాలను బయట ఉంచడం వల్ల చీమలు సులభంగా అక్కడికి చేరుతాయి. నీటి కోసం కూడా చీమలు ఇంట్లోకి వస్తుంటాయి. తడిగా ఉండే ప్రదేశాలు, వంటగది సింక్‌లు, బాత్‌రూమ్‌లు, లీక్ అవుతున్న నల్లాల దగ్గర ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. అలాగే తీవ్రమైన ఎండ, భారీ వర్షాలు లేదా చలి సమయంలో బయట వాతావరణం నుంచి రక్షణ కోసం చీమలు ఇంట్లోకి చేరి గూడు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది.వెనిగర్ మిశ్రమం..చీమలు ఆహారం లేదా నీటి మార్గాన్ని గుర్తించేందుకు ఫెరోమోన్ అనే రసాయన సంకేతాల ఆధారంగా ఏర్పడే వాసన మార్గాలను ఉపయోగిస్తాయి. ఘాటైన వాసన కలిగిన కొన్ని పదార్థాలు ఈ మార్గాలను అంతరాయం కలిగిస్తాయి. దీంతో చీమలకు ఆహారం లేదా నీటి దారి గుర్తించడం కష్టమవుతుంది. ఇంట్లో చీమలు కనిపించే ప్రదేశాల్లో వెనిగర్‌ను ఉపయోగించవచ్చు. సమాన పరిమాణంలో వైట్ వెనిగర్, నీటిని కలిపి స్ప్రే బాటిల్‌లో పోసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వంటగది కౌంటర్‌లు, కిటికీలు, తలుపుల ఫ్రేమ్‌లు, చీమలు లోపలికి వచ్చే మార్గాల్లో స్ప్రే చేయవచ్చు. నేలను తుడిచే నీటిలో కొద్దిగా వెనిగర్ కలపడం వల్ల కూడా చీమలను దూరంగా ఉంచవచ్చు. బిర్యానీ ఆకులు లేదా బే లీవ్స్‌ను కూడా చీమలను దూరంగా ఉంచేందుకు ఉపయోగించవచ్చు. వీటి ఘాటైన వాసన చీమలకు నచ్చదు. కొన్ని బే లీవ్స్‌ను స్వల్పంగా నలిపి చీమలు కనిపించే ప్రాంతాల్లో, తలుపులు లేదా కిటికీల దగ్గర అలాగే చక్కెర డబ్బాలు, తీపి పదార్థాలు ఉంచే ప్రదేశాల దగ్గర పెట్టాలి. ఇలా చేయడం వల్ల చీమలు ఆహార పదార్థాలకు దూరంగా ఉంటాయి.పసుపు..పసుపు కూడా ఇంట్లో చీమలను నివారించేందుకు ఉపయోగించే మరో సాధారణ వంటింటి పదార్థం. పసుపు వాసన చీమలను నిరుత్సాహపరుస్తుంది. చీమలు ఇంట్లోకి ప్రవేశించే తలుపులు, కిటికీలు లేదా ఇతర ప్రదేశాల దగ్గర పసుపు పొడితో పలుచని గీతలా చల్లాలి. ఎర్ర మిరపకాయ, ఉప్పుతో తయారు చేసిన స్ప్రేను కూడా మనం ఉపయోగించవచ్చు. ఇందుకోసం ఒకటి నుంచి రెండు గ్లాసుల నీటిలో ఒక చెంచా ఉప్పు, ఒకటి నుంచి రెండు చెంచాల ఎర్ర మిరప పొడి వేసి మరిగించాలి. ఆ మిశ్రమం కొద్దిగా చిక్కగా అయ్యాక పూర్తిగా చల్లారనివ్వాలి. అనంతరం వడకట్టి స్ప్రే బాటిల్‌లో పోసుకుని చీమలు కనిపించే మూలలు, కిటికీల దగ్గర, గోడల అంచుల్లో స్ప్రే చేయాలి. నిమ్మరసం..నిమ్మరసం కూడా చీమల వాసన మార్గాలకు అంతరాయం కలిగిస్తుంది. ఇంట్లోకి చీమలు ప్రవేశించే ప్రదేశాలు, కిటికీలు, వంటగది ఉపరితలాల చుట్టూ తాజా నిమ్మరసాన్ని స్ప్రే చేయాలి. ఉపయోగించిన నిమ్మ తొక్కలను తలుపుల దగ్గర లేదా కిటికీల అంచుల వద్ద ఉంచడం ద్వారా కూడా చీమలు ఇంట్లోకి రాకుండా ఉంటాయి. చీమలను నివారించేందుకు ఈ వంటింటి చిట్కాలు ఉపయోగపడతాయి. అయితే వీటితోపాటు ఇంటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా, పొడిగా ఉంచడం చాలా ముఖ్యం. ఆహార పదార్థాలకు మూతపెట్టి ఉంచడం, కింద పడిన లేదా చిందిన ఆహారాన్ని వెంటనే శుభ్రం చేయడం, నీరు లీక్ అయ్యే ప్రదేశాలను సరిచేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇంట్లోకి చీమలు వచ్చే అవకాశాలను తగ్గించవచ్చు.

## శాకాహారులకు ప్రోటీన్లను అందించే అత్యుత్తమ ఆహారం ఇది.. రోజూ తీసుకుంటే ఎంతో మేలు..



శాకాహారులు, వీగన్లు రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్ పొందేందుకు ఎన్నో మొక్కల ఆధారిత ఆహారాలను ఎంచుకుంటారు. అయితే ప్రోటీన్‌తోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు వంటి పలు పోషకాలను ఒకేసారి అందించే చిన్న విత్తనం ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టిని ఆకర్షిస్తోంది. అదే హెంప్ హార్ట్స్. పొట్టు తొలగించిన హెంప్ విత్తనాలు తినడానికి సులభంగా ఉండటంతోపాటు, తక్కువ పరిమాణంలోనే పలు ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. హెంప్ హార్ట్స్‌లో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. సుమారు రెండు టేబుల్ స్పూన్ల హెంప్ హార్ట్స్‌లో 8.4 గ్రాముల వరకు మొక్కల ఆధారిత ప్రోటీన్ లభిస్తుంది. అలాగే శరీరానికి అవసరమైన మొత్తం తొమ్మిది ఎసెన్షియల్ అమైనో యాసిడ్లు ఇందులో ఉంటాయి. అందువల్ల వీటిని కంప్లీట్ ప్రోటీన్ అందించే ఆహార వనరుగా తీసుకోవచ్చు. ముఖ్యంగా శాకాహారులు, వీగన్లకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.అమైనో యాసిడ్లు అధికం..హెంప్ హార్ట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ కూడా సహజంగా సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి సహాయపడుతుంది. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలు సడలించడంలో, రక్తప్రసరణ సక్రమంగా ఉండటంలో, సాధారణ రక్తపోటు నియంత్రణకు తోడ్పడటంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.వీటిలో ప్రోటీన్ మాత్రమే కాకుండా మెగ్నీషియం, ఒమెగా-3 వంటి పోషకాలు కూడా లభిస్తాయి. సుమారు 25 గ్రాములు లేదా రెండు టేబుల్ స్పూన్ల హెంప్ హార్ట్స్‌లో దాదాపు 175 మిల్లీగ్రాముల మెగ్నీషియం, 2.5 గ్రాముల ఏఎల్‌ఏ ఒమెగా-3 లభిస్తుంది. ఇందులో ఏఎల్‌ఏ, ఎల్‌ఏ, జీఎల్‌ఏ వంటి కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. హెంప్ హార్ట్స్‌లో ఒమెగా-6 నుంచి ఒమెగా-3 నిష్పత్తి సుమారు 2.5:1 నుంచి 3:1 వరకు ఉంటాయి. హెంప్ హార్ట్స్‌లోని పోషకాల కలయిక వాటిని చిన్న పరిమాణంలోనే ఎక్కువ పోషకాలను అందించే ఆహారంగా మారుస్తుంది. ప్రోటీన్, మెగ్నీషియం, ఏఎల్‌ఏ, జీఎల్‌ఏ, అర్జినైన్ వంటి పోషకాలు ఇందులో ఉండటం వల్ల రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవచ్చు.శరీరంలోని వాపులు తగ్గేందుకు..హెంప్ హార్ట్స్‌లోని కొవ్వు ఆమ్లాలు శరీరంలోని వాపు సంబంధిత ప్రక్రియలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా జీఎల్‌ఏ వాపును నియంత్రించే మార్గాల్లో భాగస్వామ్యం అవుతుందని, వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మం, గుండె ఆరోగ్యానికి కూడా తోడ్పడతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. హెంప్ విత్తనాలకు భారతీయ సంస్కృతి, పురాణాలతో కూడా ఒక ఆసక్తికరమైన సంబంధం ఉంది. సముద్ర మథనం సమయంలో ఉద్భవించిన హాలాహల విషాన్ని లోకరక్షణ కోసం పరమశివుడు స్వీకరించి తన కంఠంలో నిలుపుకున్న కథ తెలిసిందే. ఈ కారణంగానే శివుడిని నీలకంఠుడిగా పిలుస్తారు. హెంప్ మొక్కకు సంబంధించిన విత్తనాలపై కూడా ఈ పురాణగాథతో ముడిపడిన సాంస్కృతిక ప్రస్తావనలు ఉన్నాయి. పెద్ద మొత్తంలో అవసరం లేదు..రోజువారీ ఆహారంలో హెంప్ హార్ట్స్‌ను పెద్ద మొత్తంలో తీసుకోవాల్సిన అవసరం లేదు. మొదట ఒక టేబుల్ స్పూన్ అంటే సుమారు 12 నుంచి 13 గ్రాములతో ప్రారంభించాలి. వీటిని పెరుగు, ఓట్స్, స్మూతీలు, సలాడ్లు వంటి ఆహారాల్లో కలుపుకోవచ్చు. అలాగే పప్పు, చిల్లా పిండిలో లేదా గోధుమ పిండిలో కూడా హెంప్ హార్ట్స్‌ను కలిపి తీసుకోవచ్చు. ఇలా సాధారణంగా తీసుకునే ఆహారాల్లోనే వీటిని చేర్చుకోవడం ద్వారా అదనంగా మొక్కల ఆధారిత ప్రోటీన్‌తో పాటు మెగ్నీషియం, ఒమెగా-3 తదితర పోషకాలను ఆహారంలో చేర్చుకోవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని రోజువారీ డైట్‌లో చేర్చుకునే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులు, ఆహార అలవాట్లను పరిగణనలోకి తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# ధోనీకి చెన్నై సూపర్ కింగ్స్ బంపరాఫర్!



వాటాల విషయంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో మహేంద్ర సింగ్ ధోనీ విభేదాలు తలెత్తాయని ప్రచారం జరిగింది. సీఎస్‌కేలోని 25 శాతం షేర్లను తనకు అమ్మాలని ధోనీ కోరగా.. ఆ టీమ్ యజమాన్యం నిరాకరించిందని వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకు ఈ వార్తలపై ధోనీ గానీ, సీఎస్‌కే మేనేజ్‌మెంట్ కానీ స్పందించలేదు. దాంతో సీఎస్‌కేకు ధోనీ దూరంగా ఉంటాడనే అభిప్రాయం వ్యక్తమైంది. కానీ ధోనీకి చెన్నై సూపర్ కింగ్స్ బంపరాఫర్ ఇచ్చినట్లు తాజాగా ఓ నివేదిక బయటకు వచ్చింది. సీఎస్‌కే హెడ్ కోచ్‌గా లేదా కన్సల్టెంట్‌గా బాధ్యతలు చేపట్టాలని ధోనీకి ఆఫర్ ఇచ్చినట్లు సదరు రిపోర్ట్ పేర్కొంది. అయితే ఆఫర్‌పై ధోనీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని, దాంతో సీఎస్‌కే మేనేజ్‌మెంట్ వేచి చూస్తుందని తెలుస్తోంది. ధోనీ నుంచి నిర్ణయం వెలువడిన తర్వాత వచ్చే సీజన్‌కు సంబంధించిన ప్రణాళికలను, వేలంలో అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేయాలని సీఎస్‌కే నిర్ణయించినట్లు సమాచారం. ఐపీఎల్ 2026 సీజన్‌లోచెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే సాధించి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. గాయం కారణంగా ధోనీ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఐపీఎల్ చరిత్రలోనే ధోనీ ఒక సీజన్ మొత్తం ఆడకపోవడం ఇదే తొలిసారి.అంతేకాకుండా హెడ్ కోచ్‌గా 19 ఏళ్లు సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా జట్టును వీడాడు. 2008లో ఆటగాడిగా జట్టులోకి వచ్చిన ఫ్లెమింగ్.. 2009లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణలో సీఎస్‌కే ఐదు టైటిళ్లు గెలిచింది. అతను తప్పుకోవడంతో సీఎస్‌కే కొత్త కోచ్‌ను ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీఎస్‌కే ఆఫర్‌పై ధోనీ తేల్చిన తర్వాతే కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను మొదలు పెట్టాలనుకుంటుంది. ధోనీ ఏ విషయం చెప్పకపోవడం వల్ల సీఎస్‌కే కార్యకలాపాలన్నీ ఆగిపోయినట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ 2027 సీజన్‌లో ధోనీ ఆటగాడిగా కొనసాగడనే విషయం స్పష్టంగా అర్థమ వుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ధోనీని సీఎస్‌కే అనామక ప్లేయర్‌గా రూ.4 కోట్లకు తీసుకుంది. 2024 నుంచి 2026 వరకు సీఎస్‌కే వరుసగా ప్లే ఆఫ్స్ చేరలేదు. ఈ క్రమంలోనే ధోనీ పర్యవేక్షణలో జట్టును పునర్నిర్మించాలని సీఎస్‌కే యోచిస్తోంది.

# ఒలింపిక్స్‌తోపాటు తర్వాతి టీ20 వరల్డ్ కప్ వరకు కెప్టెన్‌గా ఉంటా...

## ● స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్



భారత టీ20 జట్టుకు 2026 వరల్డ్ కప్ ట్రోఫీని అందించిన స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అనూహ్యంగా జట్టుకే దూరం కావడంపై తొలిసారి మనసులో మాట బయట పెట్టాడు. అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉన్నప్పటికీ అతడి స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను సెలెక్టర్లు టీ20 కెప్టెన్‌గా నియమించడం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల నుంచి సూర్యను పూర్తిగా తప్పించారు. ఈ నిర్ణయం తీసుకున్న కొన్ని నెలల తర్వాత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో జరిగిన ఇంటర్వ్యూలో సూర్యకుమార్ తన మనసులోని భావాలను పంచుకున్నాడు. జట్టు జాబితాలో తన పేరు లేకపోవడం చూసినప్పుడు తాను కేవలం నవ్వుకున్నానని చెప్పాడు. రాబోయే ఒలింపిక్స్ తో పాటు తర్వాతి టీ20 వరల్డ్ కప్ వరకు తనే కెప్టెన్‌గా ఉంటానని అనుకున్నట్లు సూర్య వ్యాఖ్యానించాడు. "జట్టు ప్రకటనలో నా పేరు కనిపించనప్పుడు ఒక్కసారిగా నవ్వాను. కెరీర్‌లో ఒత్తిడి వచ్చినప్పుడల్లా నేను రిలాక్స్‌గా ఉంటూ నవ్వుతూనే ముందుకు సాగాను. 2026 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత మరో రెండేళ్ల పాటు జట్టును ముందుకు తీసుకెళ్లగలనని, ఒలింపిక్స్ లో సారథ్యం వహిస్తానని భావించాను. అయితే సెలెక్టర్ల ఆలోచనలు వేరేలా ఉన్నాయి. భవిష్యత్తు కోసం వేరొకరు కెప్టెన్‌గా ఉంటే మంచిదని వారు భావిస్తే ఆ నిర్ణయాన్ని నేను గౌరవిస్తాను. మరొకరి నాయకత్వంలో జట్టు బాగా ఆడితే నాకు ఎలాంటి సమస్యా లేదు" అని సూర్యకుమార్ తెలిపాడు. తన తర్వాత కెప్టెన్ అయిన శ్రేయస్ అయ్యర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని, అతడు గొప్ప లీడర్ అని సూర్య కొనియాడాడు. అయితే సెలెక్టర్ల నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపరిచిందని తెలిపాడు. "రెండేళ్ల కాలంలో మేం ఒక్క ద్వైపాక్షిక సిరీస్ కూడా ఓడిపోలేదు. ఆసియా కప్, టీ20 వరల్డ్ కప్ టైటిళ్లు గెలిచాం. అంతా సవ్యంగా సాగుతున్న సమయంలో ఇలాంటి ఆకస్మిక మార్పు ఎందుకు జరిగిందో నాకు అర్థం కాలేదు. గెలవగానే ఇది ఎలా సాధ్యం అనే ప్రశ్న నా మనసులో మెదిలింది. దాదాపు నెలన్నర పాటు ఇంట్లోనే కూర్చుండిపోయాను. బంధువులు, స్నేహితులు వచ్చి ఓదార్చినా వారు వెళ్లిన తర్వాత ఒంటరిగా ఉన్నప్పుడు ఆ బాధ తెలిసేది" అని పేర్కొన్నాడు. జట్టు ఎంపిక ప్రకటనకు రెండు మూడు రోజుల ముందే సెలెక్టర్లు తనకు ఫోన్ చేసి 'ఇక వేరే మార్గంలో ముందుకెళ్లే సమయం వచ్చింది' అని చెప్పినట్లు సూర్యకుమార్ తెలిపాడు. "వారు అలా చెప్పినప్పుడు నేను ఏమాత్రం కోపగించుకోలేదు. జట్టు మంచి కోసం వారు ఒక నిర్ణయం తీసుకున్నారు. దాన్ని హుందాగా స్వీకరించాను. దేశం కోసం ఆడటానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. మీరు ఎప్పుడు పిలిచినా బరిలోకి దిగేందుకు నా బ్యాట్ సిద్ధంగా ఉంటుంది" అని సూర్యకుమార్ తెలిపాడు.

# బాబర్ ఆజామ్ చెత్త రికార్డ్..

పాకిస్థాన్ టెస్ట్ కెప్టెన్ బాబర్ ఆజామ్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ కాలం పాటు సెంచరీ చేయని బ్యాటర్‌గా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. పాకిస్థాన్ బ్యాటింగ్ కింగ్‌గా గుర్తింపు పొందిన బాబర్ ఆజామ్.. సెంచరీల నిరీక్షణలో బౌలర్లతో పోటీపడుతున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో బాబర్ ఆజామ్ దారుణంగా విఫలమైన సంగతి తెలిసిందే. 10 బంతుల్లో 8 పరుగులే చేసి జోష్ టంగ్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 110 పరుగులకే కుప్పకూలింది. బాబర్ ఆజామ్ 2023 నుంచి ఒక్క సెంచరీ చేయలేదు. ఈ మధ్య కాలంలో అతను 36 ఇన్నింగ్స్‌లు ఆడాడు. దాంతో 2023 నుంచి టెస్ట్‌ల్లో సెంచరీ చేయకుండా అత్యధిక ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో బాబర్ ఆజామ్ బౌలర్లతో పోటీపడుతున్నాడు. ఈ జాబితాలో మిచెల్ స్టార్క్(50), పాట్ కమిన్స్(47), మహమ్మద్ సిరాజ్(44), నాథన్ లయన్(41) వంటి ప్రముఖ బౌలర్లు బాబర్ ఆజామ్ కంటే ముందున్నారు. ప్రభాత్ జయసూర్య, తైజూల్ ఇస్లామ్‌తో కలిసి బాబర్ ఆజామ్ ఈ జాబితాలో ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. స్పెషలిస్ట్ బ్యాటర్ అయిన బాబర్ ఆజామ్.. బౌలర్లతో పోటీపడటంపై అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. పాకిస్థాన్ బ్యాటింగ్ కింగ్ బౌలర్లతో పోటీపడుతున్నాడని ఎగతాళి చేస్తున్నారు. పాకిస్థాన్ ఇన్నింగ్స్ అజాన్ అవైస్(102 బంతుల్లో 7 ఫోర్లతో 46), సౌద్ షకీల్(16) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(4/11) నాలుగు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్(2/27) రెండు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులకు ఆలౌటైంది. జోర్డాన్ కాక్స్(55), జేమీ స్మిత్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. గస్ అట్కిన్సన్(45), జోష్ టంగ్(30 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో మహమ్మద్ అబ్బాస్(4/73) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ అలీ(3/86) మూడు వికెట్లు పడగొట్టాడు. ఖుర్రమ్ షెహ్‌జాద్, అలీ ఉస్మాన్ తలో వికెట్ తీసారు. 180 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 81 పరుగులు చేసింది. ప్రస్తుతం ఇంగ్లండ్ 261 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్‌లోనూ పాకిస్థాన్‌కు ఘోర పరాజయం తప్పేలా లేదు.







# సౌతాఫ్రికాపై నమీబియా సంచలన విజయం!

ఓడలు బళ్ళు అవుతాయి, బళ్ళు ఓడలవుతాయి" అంటే ఇదేనేమో. వరల్డ్ బెస్ట్ క్రికెట్ టీమ్‌లో ఒకటైన సౌతాఫ్రికాకు బిగ్ షాక్ తగిలింది. పసికూన నమీబియా చేతిలో ఘోర పరాభావం ఎదురైంది. జింబాబ్వే, నమీబియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న ముక్కోణపు టీ20 సిరీస్‌లో సఫారీ టీమ్ శుభారంభం చేయలేకపోయింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించి నమీబియా 18 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. ఈ విజయంతో నమీబియా సరికొత్త చరిత్రను లిఖించింది. అంతర్జాతీయ టీ20ల్లో సౌతాఫ్రికాపై నమీబియాకు ఇది రెండో విజయం. గతేడాది జరిగిన ట్రై సిరీస్‌లోనూ నమీబియా 4 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. దాంతో సౌతాఫ్రికాను రెండు సార్లు ఓడించిన తొలి అసోసియేట్ టీమ్‌గా నమీబియా చరిత్రకెక్కింది. టీ20ల్లో సౌతాఫ్రికాను నెదర్లాండ్స్ ఒకసారి ఓడించింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2022లో ఆ జట్టు ఈ విజయం సాధించింది. మరే అసోసియేట్ టీమ్ సౌతాఫ్రికాను ఓడించలేదు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నమీబియా 20 ఓవర్లలో 9 వికెట్లకు 163 పరుగులు చేసింది. జాన్ ఫ్రైలింక్(38 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60) హాఫ్ సెంచరీతో రాణించగా.. లౌరెన్ స్టీన్‌కాంప్(29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41) దూకుడుగా ఆడాడు. సౌతాఫ్రికా బౌలర్లలో ప్రేనెలన్ సుబ్రాయెన్ మూడు వికెట్లు తీయగా.. డాన్ జాన్సెన్, బ్యోర్న్ ఫోర్టుయిన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. న్కోబాని మోకోయెనా, డెవాల్డ్ బ్రెవిస్ తలో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్లకు 145 పరుగులే చేసి ఓటమిపాలైంది. డెవాల్డ్ బ్రెవిస్(50 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 75) రాణించినా ఫలితం లేకపోయింది. చివరి ముగ్గురు బ్యాటర్లు డకౌట్‌గా వెనుదిరగడం సౌతాఫ్రికా కొంపముంచింది. అయితే ఈ ముక్కోణపు సిరీస్‌కు సౌతాఫ్రికా ప్రధాన ఆటగాళ్లంతా దూరంగా ఉన్నారు. ద్వితీయ శ్రేణి టీమ్‌తో సౌతాఫ్రికా ఈ సిరీస్ ఆడుతోంది. ఏది ఏమైనా.. సౌతాఫ్రికాపై నమీబియా విజయం హాట్‌టాపిక్‌గా మారింది.

# జర్మనీని చిత్తు చేసిన టీమిండియా

బెల్జియం, నెదర్లాండ్స్ సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 2026 ఎఫ్ఐహెచ్ మహిళల హాకీ వరల్డ్ కప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత మహిళల హాకీ జట్టుకు హాకీ ఇండియా 50 లక్షల రూపాయల భారీ నగదు పురస్కారాన్ని అనౌన్స్ చేసింది. ఆమ్‌స్టెల్‌వీన్ వేదికగా జరిగిన 5/6 క్లాసిఫికేషన్ మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 5 జట్టు జర్మనీని 3-1 తేడాతో ఓడించి భారత జట్టు ఐదో స్థానంలో నిలిచింది. 1974 లో జరిగిన ప్రారంభ ఎడిషన్‌లో నాల్గో స్థానం సాధించిన తర్వాత, గత 52 ఏళ్ల వరల్డ్ కప్ చరిత్రలో భారత మహిళల జట్టు నమోదు చేసిన అత్యుత్తమ ఫలితం ఇదే. టోర్నీ ఆద్యంతం కేవలం నెదర్లాండ్స్ చేతిలో మాత్రమే ఓడిన భారత్, బలమైన చైనా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లను డ్రాలతో నిలువరించి, సౌతాఫ్రికాను 6-1 తో చిత్తు చేసింది. ఈ ఘనతపై హాకీ ఇండియా ప్రెసిడెంట్ పద్మశ్రీ దిలీప్ టిర్కీ స్పందిస్తూ జట్టును కొనియాడాడు. "భారత మహిళల హాకీ చరిత్రలో ఇది నిజంగా ఒక అద్భుతమైన ఫలితం. 52 ఏళ్ల తర్వాత ప్రపంచకప్‌లో ఐదో స్థానాన్ని దక్కించుకోవడం జట్టు కఠిన శ్రమ, పోరాట పటిమకు నిదర్శనం. మా ప్రశంసలకు గుర్తుగా జట్టుకు 50 లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రకటిస్తున్నాను. ఇది రాబోయే టోర్నీల్లో మరింత ఉన్నత స్థాయికి చేరేందుకు ప్లేయర్లకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను" అని తెలిపాడు. హాకీ ఇండియా సెక్రటరీ జనరల్ భోలా నాథ్ సింగ్ కూడా మాట్లాడుతూ కెప్టెన్ సలీమా టెటే బృందం దేశం గర్వించేలా చేసిందని, ఆసియన్ గేమ్స్ కు ముందు




ఇది గొప్ప ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని పేర్కొన్నాడు. తొలి రెండు క్వార్టర్లలో ఇరు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా గోల్స్ నమోదు కాకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. భారత గోల్ కీపర్ బిచ్చు దేవి, డిఫెన్స్ విభాగం జర్మనీ పెనాల్టీ కార్నర్లను సమర్థవంతంగా అడ్డుకున్నాయి. అయితే హాఫ్ టైమ్ తర్వాత భారత జట్టు దూకుడు పెంచి, ఫలితాన్ని సాధించింది. 43వ నిమిషంలో ఇషికా చౌదరి రివర్స్ లిఫ్ట్ షాట్‌తో తొలి గోల్ సాధించి భారత్‌కు 1-0 ఆధిక్యం అందించింది. ఆ తర్వాత నిమిషంలోనే దక్కిన పెనాల్టీ కార్నర్‌ను నవ్‌నీత్ కౌర్ గోల్‌గా మార్చడంతో స్కోరు 2-0 తో డబులైంది. 47వ నిమిషంలో నవ్‌నీత్ కౌర్ మరోసారి అద్భుత ఫీల్డ్ గోల్ చేసి ఆధిక్యాన్ని 3-0 కి పెంచింది. 59వ నిమిషంలో జర్మనీ తరఫున లిన్ క్రింగ్స్ ఒక గోల్ సాధించి లోటును తగ్గించినప్పటికీ, భారత జట్టు పట్టు సడలించలేదు. వెటరన్ గోల్ కీపర్ సవితా పూనియా ఆఖరి క్వార్టర్‌లో కీలకమైన పెనాల్టీ కార్నర్‌ను నిలువరించి భారత్ విజయాన్ని ఖాయం చేసింది. చీఫ్ కోచ్ జోర్డ్ మారిజ్నే మార్గదర్శకత్వంలో భారత్ 3-1 తో మ్యాచ్‌ను ముగించి ప్రపంచ వేదికపై సరికొత్త చరిత్ర సృష్టించింది.

# ఆసియా క్రీడలకు నీరజ్ చోప్రా దూరం

**హైదరాబాద్ :** గాయం కారణంగా 2026 సీజన్‌లో మిగతా పోటీలకు భారత జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా దూరమయ్యాడు. శిక్షణ సమయంలో తన చీలమండకు గాయమైందని, దీంతో రాబోయే ఆసియా క్రీడలకూ దూరమవుతున్నానని శనివారం నీరజ్ ప్రకటించాడు. పూర్తిగా కోలుకుని, మరింత బలంగా తిరిగి రావడంపైనే తన దృష్టి ఉందని పేర్కొన్నాడు.






# ప్యారడైజ్ నుంచి యెష నాగుల కట్టమీద పాట విడుదల

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను అందించారు. ఈ చిత్రం నుంచి రెండో సింగిల్‌గా మోస్ట్ పాపులర్ ఫోక్ సాంగ్ అయిన 'యెష నాగుల కట్ట మీద' పాటను డిజిటల్ వేదికగా విడుదల చేశారు. తెలంగాణ నేటివిటీని ప్రతిబింబించేలా సాగే ఈ జానపద గీతాన్ని సినిమాలో మరింత మాస్ వైబ్‌తో రీమిక్స్ వెర్షన్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ, ప్రజల నోళ్లలోనూ నానుతున్న ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన రాకింగ్ మాస్ బీట్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. 'దసరా' బ్లాక్‌బస్టర్ తర్వాత నానితో పాటు తెరపై ఈ పాటకు రాబోయే మాస్ స్టెప్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చుతున్నాయి. ఈ క్యాచీ సాంగ్‌కు కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, జంగి రెడ్డి మరియు సింగర్ ప్రభ తమ శక్తివంతమైన గాత్రంతో ప్రాణం పోశారు. ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.





# నాగార్జున వందో సినిమా

## కింగ్ 100 గ్లింప్స్ విడుదల

అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్టాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. 'కింగ్ 100'గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని 'కింగ్ 100' అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు. గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్థమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్-టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'నితమ్ ఒరు వానమ్' చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు.

# ఇరుముడి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమ్‌కు రెడీ




మాస్ మహారాజా రవితేజ హీరోగా, ప్రతిభావంతుడైన దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన హార్ట్ టచింగ్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి' . ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి రోజు నుంచే అద్భుతమైన పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. రవితేజ కెరీర్‌లోనే ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిన 'ఇరుముడి', భావోద్వేగాలతో కూడిన కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తూ ఘన విజయంతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. పాన్-ఇండియా స్థాయిలో విడుదలైన యశ్ 'టాక్సిక్' వంటి భారీ బ్జడెట్ చిత్రం బరిలోకి దిగినప్పటికీ, 'ఇరుముడి' క్రేజ్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. ఆ పోటీని సైతం తట్టుకుని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ హౌస్‌ఫుల్ బోర్డులతో స్టాం÷-రగ్ కలెక్షన్లను రాబడుతోంది. రవితేజ మార్క్ ఎనర్జీతో పాటు త్రినాథ్ పాత్రలో ఆయన పండించిన ఎమోషన్స్, శివ నిర్వాణ టేకింగ్, జీవీ ప్రకాశ్ సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. థియేటర్లలో ఇంకా కలెక్షన్ల సునామీ కొనసాగుతున్న తరుణంలోనే, ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారం బయటకు వచ్చింది. ÷ూజా సమాచారం ప్రకారం, ప్రముఖ దిగ్గజ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ 'నెట్‌ప్లిక్స్' ఈ చిత్ర డిజిటల్ రైట్స్‌ను భారీ ఫ్యాన్సీ ధరకు దక్కించుకుంది. థియేట్రికల్ రన్ ముగిసే సమయానికి, అంటే సెప్టెంబర్ 18 నుంచి 'ఇరుముడి' చిత్రాన్ని నెట్‌ప్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన నాలుగు వారాల విండో తర్వాత తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది.

---------------

# మహేంద్రగిరి వారాహి ట్రైలర్ విడుదల




టాలీవుడ్ నటుడు సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం చిత్రబృందం విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన గ్రామదేవత 'వారాహి మాత' నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందిన వారు గత 150 ఏళ్లుగా అనుమానాస్పద స్థితిలో వరుసగా మరణిస్తుండటం, ఇదంతా అమ్మవారి శాపం వల్లే జరుగుతోందనే నమ్మకం చుట్టూ ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఆ రహస్యాన్ని ఛేదించేందుకు హీరో సాహసించే తీరు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వారాహి మాతగా నటి ఐశ్వర్య రాజేష్ అలరించనుండగా, 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డ ఒక కీలక పాత్రలో ట్రైలర్‌లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇచ్చి అంచనాలను అమాంతం పెంచేశారు. వీరితో పాటు మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వారాహికి ఎదురెళ్లి ఈ శాపాన్ని తప్పిస్తాను' అంటున్నారు సుమంత్. మహేంద్రగిరి రాజ వంశస్థులకు వారాహి అమ్మవారి శాపం ఎలా తగిలింది? అందుకు కారణం ఏంటి? మరి అన్నట్లుగానే ఆ శాపం ఏంటో కథానాయకుడు కనుగొన్నాడా? శాప విమోచనకు ఏం చేశాడు? అన్నది తెలియాలంటే 'మహేంద్రగిరి వారాహి' చూడాల్సిందే. సుమంత్ హీరోగా దర్శకుడు సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మాళవికా నాయర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ సెప్టెంబరు 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ట్రైలర్ విడుదలైంది. ఆద్యంతం థ్రిల్ పంచేలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.

# బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్



ప్రస్తుతం సమంత తల్లికాబోతున్న ఆనందంలో ఉన్నారు. ఒకవైపు బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్.. మరోవైపు వ్యాయామం చేస్తూ అభిమానులతో ఫొటోలు పంచుకుంటున్నారు. తాజాగా ఇన్‌స్టా వేదికగా ఫ్యాన్స్‌తో ముచ్చటించారు. కొందరు తల్లులు ఆమెకు సలహాలు ఇవ్వగా.. మరికొందరు ఆమెతో వారి అనుభవాలు పంచుకున్నారు. బేబీ కోసం కావాల్సిన వస్తువులన్నీ కొన్నాను. వాటిని చూస్తుంటే కాస్త కంగారుగా ఉంది. అందుకే ప్రస్తుతానికి వాటిని ప్యాక్ చేసి ఆ బ్యాగ్‌ను ఒక లాప్‌టాప్ స్టాండ్‌గా వాడుతున్నానన్నారు. ప్రెగ్నెన్సీతో ఉన్నప్పటి నుంచి నాకు కలలు వస్తున్నాయి. మీకు కూడా వస్తున్నాయా అంటూ ప్రశ్నలు వేస్తున్నారు. నిజంగానే.. ఈ విచిత్రమైన కలల గోల ఏంటో అర్థం కావట్లేదు.

మరోవైపు11 కేజీలు పెరిగాననన్నారు. కొత్తగా తల్లి అయిన తర్వాత చాలా మార్పులు వస్తాయట.

నేను ఆ క్షణాల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. పుట్టినవారికి పాలు పట్టడం, జోలపాడి నిద్రపోయేలా చేయడం.. ఈ పనులు ఫుల్ టైమ్ జాబ్‌లా మారిపోతాయి. అది చాలా అందమైన, గొప్ప అనుభూతి. జీవితాన్ని మార్చే అనుభవం. మాతృత్వం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. మాతృత్వం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఇప్పటి వరకు తెలియదు. నేను ఊహించలేదు కూడా. మంచి విషయాన్ని తెలిపారు. ధన్యవాదాలు అంటున్నారు. పుట్టబోయే బిడ్డకు ఏం పేరు పెడతారంటే ..ఓ పేరును ఎంచుకోవడం చాలా కష్టం.. దీనికి మీ అందరి సహాయం కావాలి. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చేదాక చాలా టెన్షన్‌గా ఉంటుంది. అయితే ఈ కొత్త దశను పూర్తిగా ఆస్వాదిస్తున్నానని సమంత ఆనందంగా చెప్పారు.



# టాక్సిక్ భారీ షాక్!

**'ధురంధర్ 2', 'పుష్ప 2' కంటే వెనుకబడిన 'టాక్సిక్'**



యశ్ నటించిన భారీ బడ్జెట్ గ్యాంగ్‌స్టర్ చిత్రం 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద రెండో రోజు భారీగా వెనకడుగు వేసింది. తొలి రోజు రూ.100 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకెళ్లిన ఈ సినిమా.. రెండో రోజు మాత్రం గణనీయంగా తగ్గింది. 'ధురంధర్ 2', 'పుష్ప 2', 'కేజీఎఫ్ 2' వంటి భారీ చిత్రాల రెండో రోజు వసూళ్ల స్థాయిని అందుకోలేకపోయింది.

ఆగస్టు 26న విడుదలైన 'టాక్సిక్' తొలి రోజు దేశీయంగా రూ.101.10 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. రెండో రోజు రూ.36.40 కోట్లకే పరిమితమైంది. తొలి రెండు రోజుల్లో దేశీయంగా రూ.137.50 కోట్ల నెట్, రూ.164.50 కోట్ల గ్రాస్ వసూలు చేసింది.విదేశాల్లో రెండో రోజు రూ.10 కోట్లు రాబట్టింది. దీంతో ఓవర్సీస్ గ్రాస్ రూ.26.25 కోట్లకు చేరింది. రెండు రోజుల ప్రపంచవ్యాప్త గ్రాస్ వసూళ్లు రూ.190.75 కోట్లుగా నమోదయ్యాయి.రెండో రోజు వసూళ్లలో హిందీ వెర్షన్ రూ.23 కోట్లు రాబట్టి ముందంజలో నిలిచింది. కన్నడ వెర్షన్ రూ.8.50 కోట్లు, తెలుగు వెర్షన్ రూ.3 కోట్లు వసూలు చేశాయి. తమిళంలో రూ.1.50 కోట్లు, మలయాళంలో రూ.40 లక్షలు వచ్చాయి.అయితే 'ధురంధర్ 2' రెండో రోజు రూ.80.72 కోట్లు, 'పుష్ప 2' రూ.93.80 కోట్లు, 'కేజీఎఫ్ 2' రూ.90.50 కోట్లు వసూలు చేశాయి. 'ఆర్ఆర్ఆర్' రెండో రోజు రూ.86.70 కోట్ల నెట్ సాధించింది. ఈ చిత్రాలతో పోలిస్తే 'టాక్సిక్' రెండో రోజు జోరు బాగా తగ్గింది.

# 'ప్రళయ్' గురించి లీకులిస్తున్న లోకబ్యూటీ



దక్షిణాది చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ కల్యాణి ప్రియదర్శన్ బాలీవుడ్ అరంగేట్రానికి సిద్ధమయ్యారు. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ -ప్రళయ్- చిత్రంతో హిందీ పరిశ్రమలో అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా కల్యాణి సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ.. ఈ మూవీ స్క్రిప్ట్ మొదటి పేజీ ఫోటోను షేర్ చేయడంతో ఈ లీకులు ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్‌గా మారాయి.ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్రొడక్షన్ పనులు సాగుతున్నాయి. ముంబైలో షెడ్యూల్ చేస్తున్నారని సమాచారం. ఈ ఏడాది తన కుటుంబంతో కలిసి ఓనం పండుగను జరుపుకోలేకపోయానని కల్యాణి తెలిపారు. సాంప్రదాయ ఓనం -సద్య-తో పాటు పండుగ వేడుకలను మిస్ అవుతున్నా.. -ప్రళయ్- ప్రాజెక్ట్ కోసం పూర్తిగా దృష్టి సారించినట్లు కళ్యాణి పేర్కొన్నారు. పండుగ సంబరాలకు దూరమైనా.. కొత్త ప్రయాణం విషయంలో ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు కళ్యాణి అభిమానులతో షేర్ చేసారు. ఈ సినిమా కథాంశం ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని సమాచారం. ఒక -డిస్టోపియన్- నేపధ్యంలో -జాంబీ అపోకలిప్స్- ఎలిమెంట్స్‌తో కూడిన ఎమోషనల్ సర్వైవల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రానుంది. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఒక వ్యక్తి చేసే పోరాటాన్ని, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ముంబైలో వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా దర్శకత్వం వహిస్తున్నారు. ఆయనకు ఇది దర్శకుడిగా తొలి సినిమా కావడం విశేషం

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com